సమరీతి వర్షించు జల ♦ ధర శ్రేణి ను, త్తమ యాగ హోమ ధూ ♦ మముల చేత
నంశంబు లొసఁగు న ♦ మర్త్యామర పుంగవులు ది, క్పాలన సాహాయ్య ♦ పటిమ చేత
వృద్ధి నొందంగ నతిసౌఖ్య ♦ వృత్తి గనఁగ, ఘనత గాంచంగ నుత్సాహ ♦ కలనఁ దనలఁ
జేసె నజ్జగతీ నాథ ♦ శేఖరుండు, చర్చ సేయఁ గృతజ్ఞతా ♦ శాలి గాఁడె.

చ. అతని యరాతి భీతి నథ ♦ యార్థిగ నన్యులఁ గావఁ దేమి య
ద్భుతకర మాన తద్వ్రత ♦ భూపతి గోపన రక్షరీతి నా
యత మగు చక్రవాళ గిరి ♦ యందలి గద్దతి యంధకారమున్
శిత నిజకీర్తి చంద్రికల ♦ చేత నతం డలరించు చుండఁగన్.

చ. భువన జయాభిరామ గతిఁ ♦ బొల్పగు నాతని [1] దోఃప్రతాప మై
భవమను పావకంబుఁ గని ♦ పావకుఁ డెంతయు వ్రీడఁ జెందిత
ద్భువన జయంబు గాంచుటకుఁ ♦ బోయి తపం బొనరించు చుండెఁ దా
నవిరతమున్ సముద్ర జఠ ♦ రాంతర సీమను బాడబాకృతిన్.

ఉ. ఆమహనీయ కీర్తి ఖని ♦ యైన జనాగ్రణి భక్త లోక చిం
తామణి నాదిదేవుఁ గరు ♦ ణా పరిపూర్ణు నుమా మనోహరున్
గోమల చంద్ర మౌళిఁ దన ♦ కుం గల దేవత గాఁగ నాత్మలో
నేమఱుపాటు లేక భజి ♦ యించు నచంచల భక్తి సంగతిన్.

సీ. తన చిత్త మెప్పుడు చి ♦ త్తజ గర్వ హర మనో, హర పదాంభోరుహాం ♦ తరమునందు
తన జిహ్వ యెప్పుడు చం ♦ ద్ర కళా కిరీట పా, వన నామ మంత్రకీ ♦ ర్తనమునందు
తన చెయ్యి యెప్పుడు భూ ♦ ధర రాజ కన్యకా, రమణోపచా రార్చ ♦ నములయందు
తన వీను లెప్పుడు వే ♦ దండ దైత్యారి నా, నా చరిత్రాకర్ణ ♦ నముల యందు
కాని వేఱొక చో నియు ♦ క్తంబు గాఁగ, నీక యమ్మేదినీ జనా ♦ నీక కీర్తి
నియత చారిత్ర శాలి యా ♦ నృపతి మౌళి, సౌఖ్యసంగతి సమయంబు ♦ జరుపు చుండె.

మ. భవు సేవించు భవానిఁ గొల్చు హరునిం ♦ భాషించు శీతాద్రి సం
భవుఁ గీర్తించుఁ దలంచుఁ బంచవదనున్ ♦ భావించు దాక్షాయణీశ

---

1 చశ (మూలము.)

భువనం బంతయుఁ దత్స్వరూప మనుచున్ ♦ బుద్ధి న్విచారించు న
య్యువనీ నాథ శిఖావతంసము తదే ♦ కాయత్త చిత్తంబునన్.

చ. అతఁ డతను ప్రతాప తప ♦ నాతప ధూత పరాంధకార సం
హతి యగుచున్ బతంగ కిర ♦ ణావళి సోఁకను నేలయెల్ల న
ప్రతిహత ధర్మ శీలఁ బరి ♦ పాలన సేయుచుఁ బార్వతీ మనః
పతి యతి నిశ్చలంబగు కృ ♦ పా విభవంబునఁ గొన్ని నాళ్లకున్.

గీ. సుతులనతుల ప్రతాప వి ♦ శ్రుతుల నాత్మ, సములఁ గీర్తిరమానివా ♦ సములఁ గాంచి,
కన్య కాపత్యమునకు నా ♦ కాంక్షఁ గన్న, మనసుతోఁ గొంత సమయంబు ♦ చనినయంత.

మ. వనరుహ వాసినిన్ గలశ ♦ వారిధి గాంచిన రీతి లోక పా
వన చరితన్ భవాని హిమ ♦ వంతుఁడు గన్న తెఱంగునన్ మహీ
జన హృదయాను రంజన వి ♦ శారద ధర్మ గుణాఢ్యుఁడైన యా
ఘనుఁ డొక కన్యఁ గాంచె గుణ ♦ గౌరవ ధన్య ననూన వైఖరిన్.

క. తనయా జననము విని యం, త నయానయ శాలి సమ్మ ♦ ద పయోరాశిన్
మున దేలి శాస్త్ర పద్ధతి, దనరన్ గృప వాహినీ కృ ♦ త స్నానుండై.

క. హేమంబులు బహు ధాన్య, గ్రామంబులు పశుతతుల ని ♦ కాయ సమగ్రా
రామంబులు సుందర తర, ధామంబులు విప్రతతికి ♦ దానముఁ జేసెన్.

ఉ. అనయము భోగ గర్వ పతి ♦ వాసర మహా విభవాప్తి నొక్క చో
నొనరిన యాశశేఖరత ♦ నొండొక చోఁ గని యబ్బుఁ డయ్యె న
య్యనుపమ దాత యిద్దరను ♦ మహా ద్విజరాజుల కింతె గాక త
ద్ఘన కనకోత్కరం బపుడు ♦ గాంచని సద్ద్విజుఁ డొండుఁ గల్గెనన్.

చ. తడయ కతండు నిండు ప్రమ ♦ దంబున బంధుల నెల్లవారలన్
విడిచియుఁ గీర్తిచేఁ బరిధ ♦ వించి ప్రతాపమునన్ జయించి యే
ర్పడఁ బరివేషపాశముల ♦ బద్ధులఁ జేసిన రాజహంసలన్
విడువఁగ నేరఁ డయ్యె నది ♦ విస్మయ మయ్యెడి యెంచిచూచినన్.

ఉ. అంతట సంతసం బమర ♦ నానరనాయక చక్రవర్తి కా
ర్తాంతిక రాజిఁ బిల్చి తన ♦ యా జన నావసరంబు నందు న,
త్యంత శుభాశుభగ్రహ స ♦ మాజములం బరికించి తద్బలం
బంతయు నేర్పరింపుఁ డన ♦ నందొక భూమి సుపర్వుఁ డిట్లనున్.

సీ. తుహినాచలాధీశు♦దుహిత చందమున నీ, తొయ్యాలి గాంచునై♦సుదతినందనా
పద్మాక్షతాతుని♦భామినికీర్తిని, బద్మాక్షుగను మహా♦భాగ్య మహిమ
చతురాస్య వదన నం♦గన లీల నీబాల, భాసిల్లు మృదుల వా♦క్పాటవమున
సర్వమాన్యయ నృపా♦చార్య సీకరణి ని, వ్వలంది చెలువొందు సా♦ధ్వీ గుణముల
సరిలి నైభరి సీమరి♦జాయతాక్షి, పొందు నందనలాభ సా♦నంద లీల
బాల వాగ్విస్తరంబేల♦చర్చ సేయ, సకల గుణధన్య నీకన్య♦జనవరేణ్య.

ఉ. పడిసె ల్వర్షము లీలలోదరి నిజ♦ప్రాణేశుతోఁ గూడి స
మ్మదలీలం సుఖయించుఁ గాంచు సుతులం♦మత్తారి గర్వోదయ
చ్ఛిదురో దార భుజా విలాస యుతులన్♦సేవించు నస్త్రాంతమున్
మదనాకారి సుమా సమేతముగ న♦వ్యగ్ర భక్తి మార్గంబునన్.

క. అను నవ్విప్రుని వాక్యము, లను మోద పయోధి దేలి♦యాలింపుచు న
జ్జనకేశ పారితోషక, ధన మతని కిచ్చి నత్యు♦దారత వెలయున్.

చ. ఇరువది నంత భూమిసురుఁ♦డొక్క రుఁ♦డేమొగమోట లేక ని
ష్ఠుర మని తన్నభాషలు♦శ్రోత్ర పుటంబులు మూయుచుండ నో
సరవర నీతనూజ పదు♦సాల్గన యేఁటను భర్తృహీనయై
నిరుపమ దుఃఖ మందునని♦నిక్కముగా వచియించె నయ్యెడన్.

ఉ. అరుదుగ నద్ధరామరుఁ డ♦దగ్రి కళాధరుఁ డాడినట్టి యు
ష్పరుసని మాట కర్ణములు♦పద్ధతి సోఁగి మనోరవిందమున్
జారగని నొంపఁ జెంపరియు♦సోమకళాధరు చిత్తవృత్తి రే
కరణి మెలంగు నట్టిదయ♦గాఁగలదంచు నచంచలాత్ముఁడై.

గీ. తన తనూజాత కంత న♦ద్ధరణిశేత, జాతకర్మంబు గావించె♦జాత హృదయ
సర్వ సకల ధరిత్రీ సు♦పర్వ జాత, రచిత పుణ్యాహ ఘోష పూ♦ర్వకము గాఁగ.

క. సామంత లోక నుతుఁ డా, శ్రీమంతుఁడు పదునొకండు♦దినములు చన నా
సీమంతినీ లలామకు, సీమంతిని యను సమాఖ్యఁ♦జేసెం బ్రీతిన్.

గీ. చాలు వలరుఁ బద్మరాగంపు♦మొలకలీలఁ, గాంతి వెలునొందు రాకేందు♦కళవిధమున
నవ్యతర చూత లతికరీతి♦నర వరేణ్య, కన్య సాసాఁటి కభివృద్ధి♦గాంచుచుండె.

చ. నిద్దపు టందమంద ధర♦లిం జరణంబులు మోపు నప్పుడున్
ముద్దుల మాట లాడుదును♦మోము విలాసము చూపు నప్పుడున్

ప్రోద్బోధ మింతగాఁ జెలుల ♦ పొందులకున్ దిలకించు నప్పుడున్
ముద్దియ తల్లిదండ్రులఁ బ్రి ♦ మోద భరంబునఁ జేర్చె నెంతయున్.

ఉ. బొమ్మల పెండ్లి సేయుదును ♦ 1 బోధ యొనర్చుచు ముద్దు జిల్కలన్
గొమ్మల తోడఁగూడి ప్రభ ♦ గొమ్మల యిమ్ముల డోలికా విహా
రమ్ములఁ గేలి శైల నిక ♦ రమ్ములఁ బద్మ సరోవరంబులన్
సమ్మద లీలచే జరపె ♦ శైశవ మానృప కన్య యంతటన్.

చ. సరస రసాల వల్లికవ ♦ సంత సమాగమ మైనలీల భా
స్వర సరసీ సరోజనికి ♦ శారద సంగతి గల్గు వైఖరిన్
నిరుపమ చంచలా లతకు ♦ నీరద వేళ లభించినట్లు నా
హరిణ విలోచనా మణికి ♦ యౌవన మించుక యంకురించినన్.

గీ. చూపులకునంత నొకవింత ♦ చూపు లమరెఁ, జెక్కులకు నంత నొకవింత ♦ జిగి దనర్చె
మొగమునకు నంత నొకవింత ♦ మురువు దోఁచెఁ, దబ్బులకునంత నొకవింత ♦ దారిగల్గె

ఉ. పతి పతి యన్న మాట విని ♦ ఝల్లున నుల్లము నందుఁ జిత్రదం
పతుల విచిత్ర కేళి పలు ♦ మారుఁ గనుంగొను నేకతంబునన్
రతికథ లెవ్వరే నుడువ ♦ రాగమున న్వినుమానసాంతర
స్థితి గల కాముఁ డేమి యొను ♦ నేళ నొనర్చునో నీలవేణికిన్.

గీ. కతలఁ గన్యా నిశాయముల్ ♦ గాంతు కాధి, కతల ఖాన రహస్యముల్ ♦ కనిన యట్టి
మారు మాటలు పలుకంగ ♦ మనసు గరఁగె, మారు మాటలు పలుకదా ♦ మంజువాణి.

చ. ప్రతి దివసంబునం దిమిర ♦ భార మణంగఁగఁ జంద్రికోత్కరం
బతిశయమంద నందమగు ♦ నాదిమ పక్షము తోటి సాటియై
ప్రతి దివసంబు శైశవము ♦ భారము దూరము గాఁగ నవ్వనం
బతిశయ మంద మంద గమ ♦ నాంగ విలాసము మీఱె నెంతయున్.

సీ. మగతుమ్మెదల యంద ♦ మగు కుంతలము లంత, నలిక భాగముగొంత ♦ యాక్రమించె
మృగ శాబకుల తీరు ♦ మీఱు వాల్జూపులు, కర్ణాంతికము గొంత ♦ గదియఁ జేరెఁ
పమ్మి మొగ్గల కగ్గఁ ♦ దలఁచు తేజము దోఁచె, యురమున నొకవింత ♦ మురువు దెల్పెఁ
దరుణ మైకతపు సౌం ♦ దర్య మందు చిరుందు, గౌరవంబునఁ గొంత ♦ గాన నయ్యె
పిఱుదు కొంత మదిలోన ♦ విస్తరిల్లె, మదనుఁ డొకకొంత తనగుట్టు ♦ మతము దెల్పె
శైశవము గొంత పడలియా ♦ చంద్రముఖకి, యౌవనము గొంత సముదితం ♦ బైనయంత

---

1 బోలిదు (మూలము)

చ. అల వలరాజు రాజతతి ♦ తానన మానన సీమఁ జెందఁగా
నళి గణమంతఁ గుంతల న ♦ యాశ్రయ మందెను జిల్కు-రొదుకు-డున్
నెలకొని ముద్దు బల్కు-లను ♦ నిల్చెను మీనపు డాలు కన్నులన్
జెలియ నికేతు చేరఁద ♦ దీయలు నిల్చుట యుక్తమే కదా.

చ. విగనిగ లీను మానవతి ♦ నీలకచం బను కైతవంబుచే
జిగిఁ దగు నీలరత్నములు ♦ జేకొని లోక నికాయ మోహకం
దగు మదనుండు దా యువ న ♦ మాజపు జెందపు కమ్మ యంచులన్
దిగువ నుపక్రమించె నన ♦ దీక్షము లయ్యెను నాఁడు నాఁటికిన్.

ఉ. శ్రీగల నీలజాతము న ♦ జేతపమాఖ్య వహించి యైన నా
భోగము నాసుభోన్నతియుఁ ♦ బొందఁగ లేక యనేక భూమిభృ
ద్భాగము నందు నేగిఁ ద ♦ పం బొనరించెనొ యెంచి చూడ నా
భోగము నాఘనోన్నతియుఁ ♦ బొందెను దత్కబరీ భరాకృతిన్.

సీ. ఉవిద కబరీ భరంబు ప♦యోధరంబు, దంబు నిరసించుటకుఁ గాతు♦కం బొనర్చఁ
జాను సీమంతి[1]నిముఖ సిం♦దూర రేఖ, మించుతోఁ గలహించఁగాఁ ♦ మించుటరు.

ఉ. శంబర దాన వాగ్గలము ♦ సర్పితి నింకఁ బ్రసూన కాండ దౌ
గంబును జంచరీక గుణ ♦ గర్వముఁ గన్న జగద్విమోహక
త్వంబు లభించు నంచు జల ♦ దం[2] బట నంబుజ నేత్రి కేశపా
శంబున నిల్పి కాంచె నని ♦ శంబును ధాదృశ లక్షణంబులన్.

ఉ. చందన గంధి ఫాల మది ♦ చందురు చందము కన్నఁ గన్న హై
న్యంబుదు కందు లేమి యని ♦ యాశశి నందు మృగంబు కస్తురిన్
బొందఁగఁ గాంచి యాసెలఁత ♦ బొట్టు ధరింపఁగఁ జేసి సామ్యపుం
జందము కూర్చు రాజ వయ ♦ శంబు సహింతురె యెందు సూత్రులు.

?. రతికడకున్ మనోభవుఁడు ♦ రాగము మీఱఁగ వ్రాసినట్టి య
ప్రతిమపు లేఖ కాంచనపుఁ ♦ బట్టము ఫాలము రెండు వంకలన్
విరతము లైన శిరోజ చలి ♦ వీనులు వక్రత లేటి కంటకా
షతుల మనంబు లిట్టివను ♦ పన్నగు లైన ప్రకార మయ్యెడిన్.

?. నీలపు జాలచేత రతి ♦ నేత శరాళ యుగం బొనర్పఁగాఁ
జాలఁడు చాలినన్ వికచ ♦ సారస పత్రి యుగంబు నిద్దపుం

---

1 నీమూర్ధ (మూలము) 2 దంబుజనేత్రి (మూలము)

గోలలం దాని నడ్డముగఁ గూర్చి జగంబుల గెల్వ నేగఁ జో
పోలిక గల్గు కాంత కను బొమ్మలకున్ దెలిగన్న దోయికన్.

గీ. తెలుపు నలుపుల కెల మేర పాలను లనుచు, నలువ నలుపొప్పఁ గూర్చిన నాతి కన్ను
గవను బేర్చి యుపమాన కల్పనంబు, కవివరుల కెల్ల నధిక దుష్కరము గాదె.

చ. నలిన దళాక్షి చెల్వ మగు నాసను బోల్పఁగ నాస మాని నేఁ
డలఁతఁ దదీయ తారకల తాల్యముఁ గాంచితి మంచుఁ గ్రొవ్వునం
దెలియ రటంచుఁ జంపకము తేఁటులపై వగ పూనెఁ గాక యే
కలనను నూహ చేసినను గైరవు హేతువు వేఱె యున్నదే.

గీ. కాంత వదనారవిందంబు కాంతి రాజ, బింబమంత యాననధరీకృతంబుగాఁగ
బింబము చ్ఛోటన ధరీకృతంబటన్న, నింత పై వితర్క్యమయ్యెడి యెంచి చూడ.

ఉ. కెంపు సృజించె ధాత మునుఁ గెంపు జనింపఁగ దానిచేఁ బ్రవా
ళింపఁగఁ గెంపు మార్దవము లేరఁగ బింబముఁ జేసె దాన సం
ధింపక కెంపు మార్దవము తీరు సుధారసమున్ జనింపఁగా
నింపగు కాంత మోవి సృజియించి ధరించె నతిప్రమోదమున్.

చ. జగముల గెల్చు నమ్మదను శాసన వర్ణ సువర్ణ పత్రికా
యుగళమొ బాల చెక్కులని యూహ యొనర్చెదఁ గాక యున్న నా
మృగమద పత్రకైతవ సమేత వరేణ్య విలాస ముద్రితం
బుగ ధరియించి తద్వరుడు ముద్రిక కెంటికిఁ గందు గల్గెడిన్.

చ. ఒక తెరి యందుఁ గృష్ణ గుణ యోగమునం దగు నల్ల మల్లికా
ముకుళ కులంబు ముత్తెముల మొత్తములన్ విషదోదయంబులౌ
సుకవి నికాయ మెన్న నతి శుభ్రము లై సమరీతి నున్న యా
సకియ మనోజ్ఞ దంతముల సాటికి నేమి ఘటిల్లఁ జాలెడిన్.

గీ. పద్మజత్వంబు మొదలగా సంగ్రహించి, కావి కెలువొప్పు నైకప్య గాంచి యతివి
కాసము ధరించి మీఱెడు కాంతి రదము, లరయ ముక్తాభిరామంబు లౌట యరుదె

ఉ. అంబుజ నేత్ర నవ్వులకు నందు మృదుత్వము పూనఁ గోరి కీ
రంబు తదీయ మైన యధరం బది బింబము గాఁగ నెంచి య
త్యంబుగఁ దత్సమాగమ కృతంబగు మేలని నిశ్చయించె నో
ష్ఠంబను పేరు గన్నఁ గదుఁ జేరిక ఘటించు నిజాననంబునన్.

గీ. మొనసి నానాసుఖంబుల ♦ మొరసి ధైర్యమున, దరము కలకంఠి కంత సౌం ♦ దర్యమును నకు
గాక నుడిగొని సకల లో ♦ కంబు లెఱుఁగ, నవిరతంబు వసాశ్రయం ♦ బయ్యెఁ గాదె

ఉ. చందురుఁడు వైరియై మిన్నుల ♦ జాలి రయునర్పఁగఁ జిక్కి జక్కికల్
చందని విశల్ర ధీల నగఁ ♦ జాలిన మేలి నవీన కాంతియున్
జందని సమాగమంబు తరి ♦ సార విలాసము గల్గఁగోరి యా
చంద్రముఖీ శుభాకృతిని ♦ జన్మము నొందిన పెంచి చూచినన్.

గీ. కల్ప లతలా తలోదరి ♦ ఘన విలాస, కల్పకా నల్ప మదన సం ♦ కల్ప లతలా
యనుచుసందేహమందుదు ♦ రనుదినంబు, కన్నె మృదుబాహువల్లరుల్ ♦ గన్న జనులు;

ఉ. ఆకలవాణి పాణి లలి ♦ తాకృతి దా యుఱ ధైర్య చర్యఁ జే
కా కొనరింపఁగా నెఱఁగి ♦ కాయజుఁ డిట్టిది గల్గ లోకముల్
జైకొని గెల్వవచ్చు నని ♦ పల్లవ మల్లుగఁ బూనెఁ గానిచో
నాకులచేఁ గటారుల ని ♦ రాకులతం ధరించుటకే దొరల్.

ఉ. శ్రీరమణీకుమారుఁడు ప్రి ♦ సిద్ధపు బాణము లైదు గాక నే
స్నారఁగ ఘామ కోమలత ♦ యున్న విసీల భుజంగ బాణమున్
జేరె సృజించి యున్నటిగ ♦ ణించు తరిం దరి నున్న దానితో
నారని పల్కఁగాఁ గలిగె ♦ నారను నామము దాని కప్పటున్.

ఉ. అనలినాయతేక్షణ కు ♦ చాచలదుర్గము లాక్రమింపఁగాఁ
బూని ప్రినూన బాణుఁ డను ♦ భూపతి రాఁగలఁ డంచుఁ గాకల
శ్రీ నెరయంగ యావనపు ♦ శిల్పి రచించిన కాంచనంపు సో
పానములో యనన్ వళులు ♦ భామినికిం గన నయ్యె నయ్యెడన్.

చ. కరివర కుంభ జృంభణముఁ ♦ గాదను చన్గవ భారమయ్యు నె
వ్వరుఁ గనలేని కల్మి కని ♦ వాతిత నూచక మయ్యె నొంప నే
పెరవును లేక కాను సుఖ ♦ వృత్తియె కాంచ వివేకరీతిచే
పరయఁ బరాపకారములు ♦ కార్యానువర్తుల నంట నేర్చునే.

చ. సరసిజ నాభి శైల గుహఁ ♦ జక్కనిరీతి సృజించి చూచి సుం
దరి యని యంత నవ్వనిత ♦ నాభిబిలంబు సృజించి దీనితోఁ
దరమని పల్కనం దరము ♦ దానికి సంధిలఁ బూర్వ వర్ణముం
దతలఁగఁ జేసి చేసె నట ♦ తథ్యముగా దరి యన్న నామమున్.

ఉ. తరల విలోచనా గురుని ♦ బింబ మిషంబున నొక్క చక్రమున్
మరుఁ డమరించి రెండవ ద ♦ మానపు చక్రము ముజ్జగంబునం
దరసిన లేమి మంచి రథ ♦ మందక చందన శైల మారుతం
బరదము గాఁగఁ గొందలము ♦ మాత్ములఁ గెల్వఁగ నేరఁ డే యయో.

ఆ.వె. రమణి యూరు యుగమె ♦ రంభా విలాసంబు, నపహసింప మొదట ♦ నన్యదేహ
సౌష్టవంబు చేత ♦ సకలాప్సరో గర్వ, హారి యగుట కేమి ♦ యబ్బురంబు.

గీ. కాంత జంఘలు మరు నిషం ♦ గంబు లౌనో, కావో యను సంశయప్రకరం ♦ బుదేల
యంఘ్రితల కైతవమున దృ ♦ శ్యంబులైన, కమలబాణంబులవి సూచ ♦ కములుగావె.

చ. సలలిత హేమకాంతియును ♦ బాల మృదుత్వముఁ బూని నట్టి యా
దళదరవింద నేత్ర ప్రప ♦ దంబులతో సరియౌనె యొప్పునన్
మలినపు ఛాయ డాయఁ గఠి ♦ నత్వము గల్గిన బర్బరాంగముల్
గలిగి వనాంతరంబులనె ♦ కన్పడు కూర్మము లెంచి చూచినన్.

చ. అనుపమరాగమున్ జివురు ♦ లంద యమంద మృదుత్వ వైభవం
బనయము మెట్టదామరల ♦ యంద సృజించితి రెండు నొక్కచోఁ
దనరిన లెస్స యాననుఁడుఁ ♦ దామరసోద్భవుఁ డూహ చేసి య
వ్వనరుహ పత్రి నేత్ర పద ♦ వారిజముల్ సృజియించెఁ జక్కగన్.

గీ. అవ్వనిత యివ్విధంబున ♦ జవ్వనంబు, నివ్వటిలఁ బువ్వువిలుకాని ♦ నిశిత శరము
ఛాయఁ జెలువొందుచుండె న ♦ ప్రతిమ రీతిఁ, దల్లిదండ్రుల కానంద ♦ దాత్రి యగుచు.

చ. జలరుహనేత్రి యంతఁ దన ♦ జన్మపు వేళ ప్రసంగ మంతయున్
చెలులు రహస్య రీతిని వ ♦ చింపఁ గరంగి మనంబు లోపలన్
గలఁక వహించి యెవ్వరికిఁ ♦ గన్పడకుండని దారుణాంతర
జ్వలననిభా సమేత నవ ♦ జాత శమీ తరుశాఖ వైఖరిన్.

గీ. కలికి భవితవ్య చింతచేఁ ♦ గలఁక నుండి, యైనఁ బ్రాచీన వాస నా ♦ ధీనయగుచు
సత్యధర్మదయాధిక ♦ సద్గుణములఁ, బరఁగి యొకకొంత సమయంబు ♦ జరపు నంత.


శా. బాణారాతి నిశాంతభాసి దళిత ♦ ప్రవ్యక్త దోర్గర్వ గీ
ర్వాణారి త్రిపుర ప్రకాండ సకల ♦ ప్రాచీన వాచా శిర
శ్శ్రేణీమృగ్య నిజస్వరూప పదతా ♦ జీవ ద్వయీ సంశ్రిత
త్రాణానూన దయాధురీణ ఘనసం ♦ ధ్యా నాట్య లీలాదరా.

1 రోడుశా (మూలము)

క. నానాచేతన సముదయ, మానస మూలాభివాస ♦ మానిస్తుత ని
త్యానందరూప గజముఖ, సేనానీ ముఖ కుమార ♦ సేవిత చరణా.

మాలినీ. మకుట నిహిత గంగా ♦ మౌని చేతోబ్జ భృంగా
త్రికట వృష తురంగా ♦ పాణి చంచత్కురంగా
సకల శుభ మయాంగా ♦ చంద్ర ఖండోత్తమాంగా
సకరుణ సదపాంగా ♦ శైలజా నిత్యసంగా.

గద్య — ఇతి శ్రీశైల నివాస భ్రమరాంబా సమేత మల్లేశ్వరస్వామి కృపాపాత్ర
భారద్వాజ గోత్ర పవిత్ర పెనుమళ్ల సోమమంత్రి పౌత్ర పెద
సీల ప్రధానపుత్ర సకల సుకవి స్తుత్య సోమనామాత్య
ప్రణీతంబైన సీమంతినీకల్యాణం బనుమహా
ప్రబంధంబునందు ప్రథమాశ్వాసము.
పరత్సర్వం శ్రీసదాశివబ్రహ్మార్పణమస్తు.



శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీసదాశివాయనమః.

సీమంతినీకల్యాణము.

ద్వితీయాశ్వాసము.

శ్రీశాదిదేవ నిరూప, దాశాస్య విహార సుంద ♦ రాకార యుత
శ్రీశైల నిలయ, భ్రమరాం, బా శాశ్వత యోగ ముదిత ♦ భవ మల్లేశా.

వ. అవధరింపుము.

సీ. పలితంపు జిగి గొంత ♦ గల కుంతలపు గాంతి, గాంగ యామున పవా ♦ గమును దెల్ప
భసిత పుండ్రము(తోడి)మినిమి ♦ కుంకుమ రేఖ, సెలకునకై పంజ ♦ దెలుపు గూర్ప
రుచిమీఱు కుచపాళి ♦ రుద్రాక్ష మాలికల్, సుమ గుచ్ఛ గతమిళిం ♦ దములఁ దెగడ
పలుఁద దంటుర కావి ♦ వలువతో నెమ్మను, చిగురు 1 పయిండితోఁ ♦ జెలిమి సేయ
మహిత పంచాక్షరీమంత్ర ♦ మధుర సూక్తి, విని వినీతతఁ గోయిలల్ ♦ వెనుకొనంగ
వచ్చె నొక నాఁడు భాగ్యశీ ♦ రతియు వోలె, యోగ్య వల్కాని పతియుమ్మ ♦ గాఁ గఁగనఁగ.

గీ. మానివరకాంత సంత స ♦ మాత్మ నపేంద్ర, తనయ తనయాత్మలోఁ బ్రమో ♦ దంబు దవుల
దవులనే కాంచి పులకాంచి ♦ తంబులైన, గల్లముల మంద హాసితంబు ♦ పల్లవింప.

గీ. యొదురు దనితత్పదంబులు ♦ మదురసోఁక, బ్రమొక్కనకొంజనయ నవ ♦ మ్మోదమమర
వనజభవ పాణి రచిత దు ♦ ర్వర్ణ పంక్తిఁ, దుడువఁగడు వాంఛఁగనురీతి ♦ దోఁపనపుడు

చ. పదనఖ చంద్రి రాజియొడ ♦ బాల నవేందుఁను పొందు 2 సేయుఁగా
వదన సుధాకరుండు పద ♦ వారిరుహాంబులతోఁ జెనంగఁ బో!
యిదియను సంశయంబు జని ♦ యించెను జూపఱ కెల్ల మాని రా
జ్మదగజయాన కాన్పతి ♦ నందన వందన మాదరింపఁగన్.

---

1 పండిపి (మూలము) 2 (జీర్ణమూలము)

క. అంతట నయ్యాశ్రమోపల సంతాల ముని కాంతఁ దో♦డ్కొని చని యొయ్యఁ శ్రీ
సంతాన కాంతి ఖచిత గ, కాంతర యైనట్టి నిజగృ♦హాంతరమునకున్.

గీ. అర్ఘ్య మర్పించి సంచితా♦ర్ఘ్యాసనతిఁ, బాద్యమిడి యొసఁగు భవ్యాసనపా♦ద్య పానముల
నా దరోపమ కంతి యఁ♦గ్యాదరంబు, దారి నెలయంగ నా జడ♦దారి నిలిచె.

ఉ. ఆరయ మున్ను నీరజ శు♦భాకృతిఁ గన్న తదంఘ్రి యుగ్మమున్
నీరజ మాటకుం గడిగె ♦ నేరుపు మీఱ మృగాక్షి యాత్మ హృ
న్నీరజ మవ్విధంబునను ♦ నీరజ మాటకు వోలె నేమొ యుం
భోరుహ లోచనల్ మిత్రుల ♦ ముగ్ధలుగా! పరికించి చూచినన్.

గీ. చంద్రముఖ యాచమించెఁ ద♦చ్చరణ కంజ, వారి దుర్వార దురితని♦వారి ...
నతిరొ మదియందు నిఁదుచూ♦డాఁఘ్రిభక్తి, తల్లియెడ నాలవాలంపు♦వారి ...

ఉ. అంతట యాజ్ఞవల్క్య ముని ♦ యంగనకుం గనకాసనంబు ది
క్కాంతములందు దంతరుచి ♦ పంక్తి నటింపఁగఁ దెచ్చియిచ్చి హృ
చ్చింతనితాంతముం దొలఁగఁ ♦ జేసి యొసంగ తదాజ్ఞచేత నా
కాంత వసించెఁ గాంత శశి ♦ కాంత శిలా రచితాసనంబునన్.

గీ. అంత నయ్యింతి ముకుళితా♦హస్త యగుచు, వినయ మెసఁగంగ వాలోప♦స్వినికిన నిరుమ
వద్వదన చంద్ర బింబంబు♦దారసిల్లి, చారు నేత్ర చకోరముల్ ♦ సంతసిలఁగ

గీ. భాగ్యదేవత వచ్చె మా♦భవనమునకు, నిందిర ప్రవేశ మయ్యె మా♦మందిరంబు
నెల్ల కళ్యాణ వితతి మా♦యిల్లుఁ జేరెఁ, బద్మలోచన నీ స్వరూ♦పంబు చూచి.

క. ఊరక పతివ్రతా మణు, లారయ నెవ్వారి యిండ్ల ♦ కరుగుదురు త
ద్భూరితర పుణ్య లీలా, గౌరవ పరిపాక సూచ♦కం బది కాదే.

గీ. అనినఁ జిరునవ్వు వదన చం♦ద్రాంతరాళ, చంద్రికల తోడఁ బెనఁగొన♦ జ్జలజగంధి
రాజ కన్యక తోఁ గృపా♦ర్ద్ర తరంగి, తాంతరంగంబు వెలయ ని♦ట్లనుచుఁ బలికె.

గీ. రామ నీకెల్ల యెడల ని♦రామయంబె, తల్లిదండ్రులు సౌఖ్య సం♦తాన యోగ...
యాత్మ సఖులకుఁ గల్యాణ♦మతిశయంబె, బాంధవుల కెల్ల భద్రంబె♦పద్మగంధి.

చ. కలికి నిజాన్వయంబు వెలుఁ♦గఁ జనియించిన యట్టి రత్నపుం
గలికవు తల్లిదండ్రులకుఁ ♦ గాంతుఁ డొసంగెడు కల్పవృక్షపు
మొల్లకవు తావకీన గుణ♦ముల్ విని నిన్నుఁ గనుంగొనంగ ను
త్కలిక వహించి వచ్చితి న♦కారణ మైత్రి విలోల లోచనా.

1 (జీర్ణమూలము)

గీ. ప్రాణి తోడనె కూడ నుద్భవము లేదు, గాని సద్గుణ మొకచోట గల్గి రాదు
పుష్పవ జనియించు వేళనే ♦ పుట్టుఁ గాని, పట్టియొకచోటఁ దెచ్చిరే ♦ పరిమళంబు.

గీ. అంబుజదళాక్షి నీకు బా ♦ ల్యంబు గాని, నీగుణోన్నతి పెద్దయా ♦ నిర్ణయింప
నమృతకర రేఖ కధిక బా ♦ ల్యంబు గాని, తద్విలాసంబునకుఁ బెద్ద ♦ తనము గాదె.

క. గుణధన్య కన్యచేతం, గుణధన్య కుమారు చేతఁ ♦ గులము వెలుంగున్
గుణహీన కన్యచేతం, గుణహీన కుమారు చేతఁ ♦ గులము నశించున్.

ఉ. ఎందఱు గల్గిరేమి సుతు ♦ లెవ్వరి యందు గుణంబు గల్గు నా
నందనుచేత నన్వయము ♦ నంత సమృద్ధి వహింపఁ గల్గెడున్
జందురుఁ గాంచి సంద్రమతి ♦ సాంద్ర సమృద్ధి వహించెఁ గాక పూ
ర్ణేందు నిభాస్య యుందు జని ♦ యింపవె కర్కట కూర్మ మీనముల్.

చ. అనవుడు రాజకన్యక ద ♦ యామతి యో మహనీయ సాధ్వి దు
ర్జన చరితంబు సజ్జనుల ♦ చందము ధర్మపు రీతి ధర్మ వ
ర్తనము నుదుష్కృతంబు సుకృ ♦ తంబన నెట్టిది విస్తరంబుచే
వినఁగఁ గుతూహలంబు ప్రభ ♦ వించె మదిం దయ సేయఁగాఁ దగున్.

గీ. అనినముని నాథు కాంతయ ♦ య్యవనికాంత, తనయ వినయంబునకుఁ బ్రమో ♦ దము వహించి
యమృత పూరంబు రీతిఁగ ♦ ర్ణములఁ దనుపు, ననుపమానమృదూ ♦ క్తిని ట్లనుచుఁ బలికె.

చ. పలుమరు జేయుఁ మేలు మదిఁ ♦ బట్టఁ డొకించుక తుచ్ఛకైననున్
గలహ మొనర్చుఁ జేర్చు నధి ♦ కంబుగ నొక్కొక వేళ గెల్చినం
జెలఁగుదు నవ్వు నోటమికి ♦ సిగ్గు వహింపఁడ యిట్టి దుర్జనుం
దలఁచిన నవ్వుఁ బాతకము ♦ తామరస ప్రతిమాన లోచనా.

ఉ. కోపము వాని సొమ్ము ఘనుఁ ♦ గొంచెము సేయుట వాని విద్య చూ
పోపమి వాని వృత్తి పరు ♦ షోక్తియె వాని గుణంబు సాధు సం
తాపము వాని సంతసము ♦ దంభము వానికి గన్నతల్లి యా
పాపపు దుర్జనుం దలఁచు ♦ పాపము వాఁడు నుపాయ మున్నదే.

గీ. పరధనము కన్న రుచిరమైన ♦ భక్ష్య మేది, సూచకుని కన్న ననువైన ♦ చుట్ట మేఁడి
సాధు జనబాధ కన్న న ♦ త్సాహ మేది, దుష్ట జనునకు నెన్నంగఁ ♦ దోయజాక్షి.

గీ. చకిత సారంగ నయన దు ♦ ర్జనుల లోనఁ, గృత మెఱుంగని హీనుఁ డ ♦ గ్రేసరుండు
వానితోఁ బొందుకన్న [1]శు ♦ భమ్ము సువ్వె, సారమేయంబుతోఁ బొందు ♦ జగతియందు.

---

1 సుసవము (మూలము)

సీ. తన కార్యమునకు న♦ర్థం బొసఁగిన వాని, కలధనంబు హరింపఁ♦గాఁ దలంచుఁ
దన శత్రుతోడ శా♦త్రివ మొనర్చిన వాని, శత్రుతో నతిమైత్రి♦ సంఘటించుఁ
దను సర్వదికలఁ గీ♦ర్తన మొనర్చిన వాని, చరిత మెల్లెడల దూ♦షణము సేయుఁ
దన ప్రాణభయ నివ♦ర్తన మొనర్చినవానిఁ, దవిలి హింసింపఁగాఁ♦ దలఁచుచుండు
దన సమృద్ధికి మిత్రుల సం♦తసము నందు, వాని యభివృద్ధిఁ గనియాత్మ♦ వనట నొందు
తనజ నయన కృతఘ్నుఁడు♦ వానితోడ, సీడయిన యట్టి దుర్జనుం♦ డెంతుఁ గలఁడు.

ఆ.వె. పరుని సద్గుణంబు♦ పరమాణువుగఁ జూచు, దొడ్డకొండ సేయు♦ దుర్గుణంబు
నాత్మ వినుతియందు♦ నత్యంత రసికుండు, దుర్జనుండు వికచ♦ లోచనాక్షి.

గీ. తనకు మేలొనరించు బాం♦ధవున కైనఁ, గీడనే కీడు చింతించు♦ దుర్జనుండు
దనకుఁ గీడొనరించు శా♦త్రవున కైనఁ, జాల మేలు విచారించు♦ సజ్జనుండు.

ఉ. కారణ మేమిలేక యప♦ కారము సేయు దురాత్మ పోలికన్
గారణ మేమిలేక యుప♦ కారము సేయు మహాత్ముఁ డెంతయున్
గారణ మేమిగల్గె శిఖి♦ కాననమంతయు నీరు సేయఁగాఁ
గారణ మేమిగల్గె శశి♦ కైరవముల్ వికసింపఁ జేయఁగన్.

గీ. దుర్జనుని కల్మి దురితపు♦ దోవ యగును, సజ్జనుని కల్మి పుణ్యంపు♦ సరణి యగును
పాము బలసిన గరళంబు♦ ప్రబల మగును, గోవు బలసిన దుగ్ధంబుఁ♦ గుఱియుచుండు.

ఉ. కైకొని దుర్జనుండు కడు♦ బాంధవమందు దురాత్మ తోడనే
కైకొని సజ్జనుండు చెలి♦ కార మొనర్చు మహాత్ముతోడనే
ఘూకము లంధకారమునఁ♦ గూడి చెలంగవొ చక్రవాకముల్
లోక విలోచనంబు దమ♦ లో విమలోన్నతి మైత్రి పూనవా.

ఉ. శూరుఁడు సభ్యుఁడంచు గుణ♦ కోటులు గల్గిన వాని నీర్ష్యచే
వైరము సేయుఁ గాక శుభ♦ వర్తన మేగతిఁ బూను నట్లయౌఁ
గీరము ముద్దు బల్కులకుఁ♦ గినకఁ సహింపుదు నుండుఁ గాని మా
ర్జారము చిత్త మెంతయును♦ సమ్మద వృత్తి సహింప నేర్చునే.

చ. ఘనుఁ డగు వానితోడఁ జెలి♦ కారము సేయుచు నున్నఁ గాని దు
ర్జనుఁ డనయంబు నుండిన ని♦ సర్గము మానునె యాల మందలోఁ
శునకము ధేనువత్సముల♦ చోటనె మాటికి సంచరించినన్
దన సహజ ప్రకార మను♦ దానికిఁ బూనక యుండునచ్చునే.

చ. ఒరునకు నెద్దియేని ప్రియ ♦ మున్న విశాలము సేయు హీను డా
నరుఁడని గప్పు సజ్జనుఁడు ♦ నాయమునన్ బరికింప నీఁగతో
పలియగు వాఁడు వాఁడు బలు ♦ సర్వము మీఱినయరావధంబులోఁ
దలఁపగ వాఁ డితండు నను ♦ ధా తలసాధ్య దుర్యాతికా మణీ.

గీ. కలుగ దుండిన నీఁజాలు ♦ ఘనుఁ డొకండు, కలిగి యుండియు నీలేని ♦ ఖలుఁ డొకండు
నుత్త మాధమ గణన దు ♦ ద్యుక్తుఁ డైన, యతని యాయాన మణఁగించు ♦ నట్టివారు.

క. దుర్జన సహవాసంబును, దుర్జన సంభాషణంబు ♦ దుర్జను తలఁపున్
వర్జింప వలయు నెప్పుడు, నార్జిత పుణ్యులకు నెల్ల ♦ నుత్పల నయనా.

సీ. హరునందు శ్రీమనో ♦ హరునందు నవిభేద, భక్తియోగంబునఁ ♦ బరఁగు వాఁడు
నిగమాదితంబైన ♦ నిత్యకర్మంబు వి, శ్వాసపూర్వకముగా ♦ జరుపు వాఁడు
కార్యభూదేవతా ♦ కార్య మాతాపితృ, సేవ లత్యంతంబుఁ ♦ జేయు వాఁడు
సస్యభాషణమును ♦ నన్యదూషణ యును, నెన్నఁడు నాలుక సోఁక ♦ నీని వాఁడు
మాయయును నూయగర్వంబు ♦ మత్సరంబు, నన్యధనవంచనంబును ♦ నాదిగాఁగ
నవగుణములెల్లఁ జొరనీని ♦ యట్టి వాఁడు, సజ్జనుండనం బరఁగు ని ♦ జంగతి యందు.

గీ. పరుని యర్థంబు లోష్టంబు ♦ పగిది గాఁగఁ, బరకళత్రంబు జననియ ♦ ట్లరుది గాఁగఁ
బరునికల్యాణ మాత్మశు ♦ భంబు గాఁగ, సమ్మతి వహించు సుజనుఁడు ♦ చంచలాక్షి.

ఉ. చిత్తము చాలనిర్మలము ♦ చెయ్వులు ధర్మనివాసవాసనా
యత్తము లుత్తమంబు లివి ♦ యంబు నయంబనయంబుమూలపుం
జిత్తము నిత్యముం నిగమ ♦ చిత్తము లెన్నఁగ నిష్టదేవతల్
మత్తగజేంద్రయాన విను ♦ మా భువి సజ్జనుఁ డైనవానికిన్.

ఉ. ఉత్తముఁ డైనవాఁడు విభ ♦ వోన్నతిగల్గిన నంతకంతక
న్యుత్తమవృత్తిచే వెలయు ♦ చుండెడుఁ గాని యఖర్వగర్వసం
ప్రాప్తికి నెలవచ్చు తఱి ♦ నీసునకున్ గరివెలుగైన లో
కోత్తరకీర్తిచే నమృత ♦ మూరక జేతోకవాదిగల్గునే.

చ. వినయము నేర్పు పాలకపు ♦ వృత్తికిఁ జిత్తము మాత్ర నీతు పా
వనత ఘటింపఁ దుష్టించుబల ♦ వంతపుచింత పురాణధర్మవ
ర్తనము తెలంగఁ జూచుఁగని వి ♦ ధాన ముదంబుగూర్చు స
జ్జనునిసమాగమంబునకుఁ ♦ జంద్రముఖీ సమకూడె మేదినిన్.

సీ. తనచరిత్రము శేష♦ధర్మసందేహ(ల), తాళతాయుతలవి♦తొల్గించు గాఁగ
తనదర్శనంబు పా♦తకజాతకపటోగ్ర, దనుజమర్దనసుద♦ర్శనము గాఁగ
తనసంగమము దురం♦తపిపాదఘనభుజం, గమవిష్ణురథవిహం♦గమము గాఁగ
తనదుసల్లాపము♦త్తమపుణ్యాబర్హిణ, ప్రావృడంబుదకలా♦పంబు గాఁగ
తనకటాక్షంబు దీనసం♦తానవిత్త, సకలఫలదానకల్పవృ♦క్షంబు గాఁగ
జనుల నలరించు నొకపుణ్య♦జనుఁడు గల్గ, జగతినిల్చుటయే పూర్వ♦దంద్రివచస.

సీ. కామంబు కామారి♦కారుణ్యరూపచిం. తారత్నలాభయ♦త్నంబు నొంద
క్రోధంబు క్రోధావ♦రోధకదాక్షసం, తానశీలాసము♦ద్యమము నంద
లోభంబు సురలోక♦వైభవప్రియకారి, ఘనపుణ్యవిత్తసం♦గ్రహము నంద
మోహంబు యోగిసం♦దోహమోహనముక్తి, కాంతానితాంతసం♦గమము నంద
మదము చిదమేయహృదయస♦మ్మదమునంద, ప్రకటమాత్సర్యము గ్రహా♦తకము లంద
కానివేఁడొక్క చోటఁజా♦గంగనీని, యతఁడు సజ్జనుఁడొకఁడు ప♦ద్మాయతాక్షి

క. ఏతాదృశసజ్జనసం, ఘాతముచే భూతలంబు ♦ గదలక యుండన్
వాతాశనకమఠేంద్రుల, చేతంబలె నిష్కళంక ♦ శీతాంశుముఖీ.

గీ. జగతి దుర్జనరీతి స♦జ్జనువిధంబు, నబలయొకకొంత వివరింప ♦ నయ్యె నీకు
ధర్మము నధర్మమును రెండు ♦ తత్త్వరీతి, నింకవివరింతు వినుము పూ♦ర్ణేందువదన

క. జగదీశనిర్మితంబగు, జగతీస్థలిఁ గలుగు మనుజ ♦ జాతమునందున్
నిగమోదితమగుధర్మము, దగు నాలుగుజాతులందుఁ ♦ దామరసాక్షీ.

గీ. అవనిసురులకు యజనంబు ♦ యాజనంబు, నంచితాధ్యయనంబు న♦ధ్యాపనంబు
దానము ప్రతిగ్రహంబన♦దనరనైన, యారు కర్మంబులగుదుఁ జె♦న్నారు చుండు

గీ. అట్టి యుర్వీసురవ్ర♦కాశ్రమంబు, లర్హములు నాల్గు బ్రహ్మచ♦ర్యము గృహస్థ
తయును వనవాసమును యతి♦త్వమునన౯గ, వినుము తత్ప్రకారముల్ ♦ వనజగంధి

గీ. జాతకర్మాదివిహితసం♦స్కారనియమ, సంగతి మునుఁగాంచి యుచితవా♦చార్యువలన
నర్హరీతిని నుపనీతుఁ♦డైన యతని, కంబుజదళాక్షి బ్రహ్మచ♦ర్యాశ్రమంబు.

ఉ. మానవతీమతల్లి వినుమా ♦ శిఖమౌంజియు బ్రహ్మసూత్రకౌ
పీనపలాశదండములు ♦ పేశలకృష్ణమృగాజినంబునున్
బూని యథోక్తవైఖరిని ♦ భూసురగేహములందు భైక్ష్యచ
ర్యానియమంబుచేతను మి♦తాశనసత్కృతితాంతరంగుఁడై.

ఉ. శమదమశాలియై తెలియ ♦ సద్గురునద్వ్యుని చెంతఁ జేరి యా
త్మమననాదికాలం గలసి ♦ తత్పరిచర్య యొనర్చు చోఁ బ్రమా
దములవమాత్రమున్ గనక ♦ తత్పరతన్ సకలాంగయుక్తవే
దములు పఠింపఁ గావలయుఁ ♦ దానర సేకుణ బ్రహ్మచారికిన్.

క. పరవర్ణినైనవానికి, పరవర్ణిని చేసిమాడ ♦ వలదు త్రిపురసం
హారు నంటిటినాఁ డైనను, మఱుగెల్వఁగఁ జాలు మాట ♦ మఱువుము తన్వీ.

క. పరిహాసభాషణంబులు, పరనిందాభాషణములు ♦ బహుభాషణముల్
పరమార్థ మూహసేసిన, సరసిజముఖి వలదు బ్రహ్మ ♦ చారికి నెప్పుడున్.

చ. వశమను మాటి భూమిబల ♦ వంతములై తముఁ దామె యెల్లెడన్
దిశలకుఁ బాఱు నింద్రియపు ♦ త్రిమ్మరివాజుల భీమ శేముషీ
కశఁ గొని పట్టి కట్టి బలు ♦ గట్టివిరాగపు సోగవాగెచే
ధృశగతినిల్వఁ బట్టుటగు ♦ విట్టదలింపుచు బ్రహ్మచారికిన్.

గీ. ఎప్పుడేని ప్రమాదమో ♦ యొలుఁగరాని, మనసు గెల్చితి ననుచు న ♦ మ్మంగరాదు
కాన గానంబు శృంగార ♦ కథలు వినుట, వటువరున కావటము గాదు ♦ వారిజాక్షి.

గీ. కరసుఁదనుగని యశ్వంబు ♦ కరటిఁ గడచి, యంకుశము మీఱినట్టి ని ♦ శ్శంకగజము
మంత్రమునతిక్రమించిన ♦ మత్తఫణియు, నేదియన్నను హృదయంబు ♦ కాదె తెలియ

క. సాధనమొకకోటి గల్గఁగ, సాధింపఁగవచ్చునెట్టి ♦ సాధ్యముఁ దానే
సాధనసాధ్యము తొటను, సాధింపఁగరాదు మనము ♦ సన్మునికైనన్.

క. అటుగాపునఁ గుటిలాలక, చటులదతిపటు ధైర్యనౌక ♦ వదలక ఘనసం
కటమైన బ్రహ్మచర్య, స్ఫుటవారిధి దాఁటవలయుఁ ♦ బ్రాజ్ఞులు మెచ్చన్.

ఉ. అంతట సాంగ వేదనిధ ♦ యాధ్యయనప్రియపూర్వమైన చోఁ
జింతయొకింత లేక గురు ♦ చేతననుజ్ఞవహించి యంచిత
స్వాంతము తోడ రూపగుణ ♦ జన్మముల న్సరిఁగన్న కన్య న
త్యంతశుభక్రియన్ బరిణ ♦ యంబగుటగ్గము విప్రజాతికిన్.

గీ. అర్థదారపరిగ్రహం ♦ బాదిగాఁగ, నయిన మహనీయతరగృహ ♦ స్థాశ్రమమున
నశ్రమమున మహీసురుం ♦ డందవచ్చు, సబల ధర్మార్థకామంబు ♦ లవిరతంబు.

సీ. అధ్వగాయాసము ♦ వాతపోజ్జృంభణం, బపహరించుటకు వ ♦ స్త్రాగమంబు
సకలేంద్రియవాంఛిత ♦ సౌఖ్యసుధారసా, స్వాదనంబునకు మం ♦ దరనగంబు

పితృదేవదేవతా వితతివాంఛార్థముల్, ఫలియించుటకుఁ గల్ప పాదపంబు
స్వర్గాధిరోహణా సద్గళమార్గక, ల్పనకు సనల్పసో పానపంక్తి
ధర్మమున కాశ్రమంబు సం తానమునకుఁ, బదము శాశ్వతకీర్తికిఁ బట్టుగొమ్మ
చిత్తసంతోషజనకంబు చిగురుబోణి, యార్యజను లెన్నఁదగుగృహ స్థాశ్రమంబు

చ. అనుదినవేదపాఠము హు తాశనుఁదన్పుటయున్ గృహాగతా
ర్చన పితృదేవతర్పణము సల్పుటయున్ బలికల్పనంబు నాఁ
దనరెడు పంచయజ్ఞము లు దారలఁ దానొనరింపఁగాఁదగున్
వనజదళాక్షి భూమిసుర వర్యుఁడు రెండవ యాశ్రమంబునన్.

గీ. యాజ్ఞవల్క్యాది మునివరు లఖిలలోక, హితులు సెప్పిన ధర్మసం హితలయందు
సముదితంబైన యాచార సరణిరెల్ల, నాచరింపంగఁదగు గృహ స్థాశ్రమమున.

సీ. నిర్హేతుకంబుగా నిఖిలాంగసహితవే, దాధ్యయనంబు సే యంగవలయు
నర్థధర్మాగతం బగు వరాటికలైన, నాత్మలోనఁ బ్రమోద మందవలయు
బుతుకాలమాత్రసం గతిచేత నిజధర్మ, సతియందు సుతులఁ గాం చఁగవలయుఁ
దల్లిదండ్రుల నిష్ట దైవతంబులకన్నఁ, బరభక్తిచే నిరీ క్షింపవలయు
విబుధవరులను గురుల సే వింపవలయుఁ, బార్వతీసంయుతుండైన పరమశివుని
విమలతరచిత్తుఁడగుచు భా వింపవలయు, (నవని బ్రాహ్మణుఁడె ప్రభుఁడు) గాగృ
[స్థాశ్రమమున.

గీ. అఖిలభోగానుభవముచే నాత్మఁదనిసి, కవ్యములచేతఁ బితరుల కాంక్షదీర్చి
యాగముల దేవతాతృప్తి యాచరించి, యాశ్రయింపంగఁ దగు వన స్థాశ్రమంబు

ఉ. అంబుజనేత్ర భూమిసురుఁ డంత సతీయుతుఁడై యరణ్యవా
సంబునకేఁగి మౌనిజన సంగతిఁ జీరజటాదికంబు చి
హ్నంబుగఁ బూనినిశ్చలత బోధితుఁడై వనకందమూలము
ఖ్యంబులు భోజనంబులుగఁ గాలముపుచ్చుట యర్హమెంతయున్.

గీ. అంతఁ(దన)యంతరంగ మత్యంతవిమల, మైన సురనరలోకసౌ ఖ్యములు రోసి
మదియహంకారమంతయుఁ గుదిలపఱచి, సకలకర్మంబులందు ని స్సంగుఁడగుచు.

క. విశ్రుతఫలమైన తురీ, యాశ్రమమంగీకరించి యంతట వేదాం
తశ్రవణ మాచరింపుదు, నశ్రమమున ముక్తిఁగాంచు టర్హము తన్వీ.

ఉ. సాహసయుక్తదేవరిపు[1] సంఘములం ఘనచక్రధార నొ

---

1 పుర (మూలము)

త్రాసహసమేతుఁడై తనుము ♦ నకిరి యవక్రపరాక్రమోల్లస
ద్బాహువులం జనించిన నృ ♦ పాలునకుం బరికించి చూడినన్
బాహుబలైకజీవనము ♦ పావనమౌ వనజాతలోచనా.

ఆ.వె. ఖడ్గజీవనంబ ♦ కానిమహీజాని, కన్యమైనవృత్తి ♦ యర్హమగునె
మత్తకుంభికుంభ ♦ మాంసాశనము గాక, సింహమునకు నన్య ♦ జీవనంబె.

సీ. శరముమర్యాదచేఁ ♦ గరము ధరాప్రజ సాధ, ఱించి యాఱవపాల్గి ♦ పొందవలయుఁ
గపటంబులేని సం ♦ గ్రామంబుచే రిపు, స్తోమంబు [1] నణయంబుఁ ♦ ద్రుంచవలయు
విత్తలోభంబుచే ♦ వినువక యపరాధి, కర్హదండంబు సే ♦ యంగవలయుఁ
జారనేత్రములఁ ధరా ♦ జనులవృత్తాంతంబు, హస్తామలకరీతి ♦ నరయవలయు
నశ్వమేధాదియాగంబు ♦ లాదరింప వలయుఁ, గువలయనేత్ర వి ♦ గ్వలయుసీమ,
కేవలయశోవిలాసల ♦ క్ష్మీసమగ్ర, పాల నొనరింపవలయు రా ♦ జేంద్రుఁ డెపుడు.

సీ. కాంచనాచలమైనఁ ♦ గాదమాత్రింబుగా, నెంచఁగాఁదగు నర్థి ♦ కిచ్చువేళఁ
గణమాత్రమైనను ♦ గిరికోటిమరాశిగా, నెంచఁగాఁదగు సంగ్రహించువేళ
క్షీరకల్పాకల్ప ♦ హృదయుండు గాఁదగు, నియతపాతకుల దం ♦ డించువేళఁ
బరమకారుణ్యవ్రతి ♦ భావుండు గాఁదగు, శరణాగతశ్రేణి ♦ నరయువేళఁ
బూర్ణచందురునిరీతి వి ♦ స్ఫురితకీర్తి, కరఁచు గాఁదగు దీనులఁ ♦ గాచువేళఁ
గీలవైఖరి ఘనవిభా ♦ శాలి గాఁగఁ, దగు నరాతినికాయంబుఁ ♦ దఱుముువేళ.

క. అపరాధులఁ జెప్పఁగని, నృపుఁడు పరీక్షింపవలయు ♦ నిపుణులు దానన్
జపలవిలోచన యవిచా, రపుదండం బైన నషుప ♦ రంపరవచ్చున్.

గీ. రాజవశ్యులలో ప్రముఖ ♦ రాజుమున్న, నిఖిలధర్మంబు లరయంగ ♦ వేయుఁగలుగు
నెన్నఁగలయన్నిటికి ముఖ్య ♦ మేదియన్నఁ, బలికెదగు బ్రాహ్మణప్రతి ♦ పాలనంబు.

సీ. రాజన్యవిజయేందిరా ♦ రాజన్మభవనంబు, ధారుణీసురకృపా ♦ వారిరాశి
నృపతివియద్ధ్వాంత ♦ నిశ్శేషకరణంబు, బాడబానుగ్రహ ♦ భానుదీప్తి
పార్థివోత్తమపుణ్య ♦ పాదపోదయకారి, యగ్రజాశీర్వచం ♦ బాగమంబు
ధరణీశపాతక ♦ ధరణీధరవిదారి, వసుధామరకటాక్ష ♦ వజ్రధార
జనవరోత్తమ సకలవాం ♦ ఛాఫలప్ర, దంబు విప్రానుమోదనం ♦ బౌనశాఖి
లలనయటుగాన విప్రపూ ♦ జలు నిరంతరంబు నొనరించు నృపమణి ♦ కధికపూజ్యుఁ డగుఁగలఁడె.

---

1 నామనంబు ♦ ద్యం (మూలము)

గీ. బ్రాహ్మణునితోడ వలుగంగఁ బాడిగాదు, తన్ను జేసిన [illegible]
నిష్ఠురోక్తులు పలుకుట నీతిగాదు, ధర్మసంగ్రహ [illegible]

క. ఊరువునం బ్రభవించిన, వారికిఁ గృషి [illegible]
త్యాగరూషమగు వాణిజ్యము, [illegible] ధర్మంబులు [illegible]

క. నాలుగవజాతివారికి, వాలాయము [illegible]
వాలకుఁ ణనిర్మలధ, ర్మాలంబన [illegible]

క. చాతుర్వర్ణంబునఁ గం, జాతవిలోచనల [illegible]
జాతిప్రత్యసమాఖ్యము, పాతకము [illegible]

సీ. కులహీనుఁడైన సత్కులసంభవుండైనఁ, బతి [illegible]
జడుఁడైన సకలశాస్త్రజ్ఞాననిధియైన, [illegible]
సమరభీరుండైన సాహసాధికుఁడైన, ధనుఁడు [illegible]
నత్యకించనుఁడైన నమితకాంచనుఁడైనఁ, [illegible]
గామినీనింద్యకుత్సితాకారుఁడైనఁ, [illegible]
ననలసాక్షిగఁ దనహస్త మందినట్టి, [illegible]

గీ. విహితధర్మంబు సేయక విడుచుటయును, [illegible]
ననఁగ రెండు నధర్మంబులరసిచూడ, [illegible]

గీ. బ్రాహ్మణులహింస [illegible]
తత్సమాగమమును బ్రిశ [illegible] సంబులైన, [illegible]

ఉ. ద్యూతము కైతవంబు పర దూషణమున్ [illegible]
శ్వేతుపరాపకారమును సీర్ష్యయసూయయు [illegible]
భూతదయావిహీనతయుఁ బుణ్యముఁ గాదను నాస్తికత్వము [illegible]
జాతకమూలముల్ వికచ పంకజపత్రవిశాలలోచనా.

క. పరవనితాజనితాశయుఁ, బరకాంచనవంచనంబు [illegible]
బరమోత్తరపాతకములు, పరిపూర్ణశశాంకనిభవి భాసురవదనా.

సీ. తలిదండ్రు లధికవా ర్ధకవికారములనొ, చ్చిన ననాదరమును [illegible]
నాచార్యునొద్ద వి ద్యాభ్యాసమొనరించి, మించియాయన [illegible]
దనునేలినట్టిభూ ధవుని మంత్రముఁ వీఁ, డించివంచనముఁ [illegible]
నతిమిత్తముగ నుత్త మాచారవతియైన, సతిఁబరిత్యాగంబు సలుపుటయును

తగవులందునఁ బక్షపా ◆ తంబు గొనుము, కనుము పేదల నిడుమల ◆ గాంచి సుతుఁడ
కూటసాక్షిత్వమున నైన ◆ గ్రామవృత్తి, చెరచుకొనిన యధికపా ◆ తకము లగ్రమ.

గీ. అతిథి నాఁకటనలసి మ ◆ ధ్యాహ్నవేళ, [illegible] ◆ వచ్చినపుడు
యోటఁ దరింపక పరుషంబు ◆ లాడినట్టి, [illegible] ◆ గ్రిపగఁ గాదు.

గీ. విప్రనిందయుఁ గురునింద ◆ చేసినిందు, యజ్ఞసాన్నిధ్య నింద యుం ◆ [illegible]
గలవు కలవాఁడి మనుజులఁ ◆ గాంచు [illegible] ◆ [illegible].

క. పుణ్యంబులు కర్తవ్యము, పుణ్యంబులు [illegible] ◆ [illegible]
పుణ్యంబున [illegible] ◆ [illegible].

సీ. అత్యంత [illegible] ◆ [illegible], [illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible] ◆ [illegible]
మనుప్రజ్ఞాసత్వము ◆ [illegible] ◆ [illegible]
బలిమిచేఁ గలిమి [illegible] ◆ [illegible] ◆ [illegible]
తస్కరాధులచేతవి ◆ ధ్వస్తమైన, దీనుని ధనంబు [illegible] ◆ [illegible]
యిచ్చినది [illegible] ◆ [illegible], సుకృతములు [illegible] ◆ సుందరాంగి.

క. సత్యంబగు [illegible], సత్యంబగు [illegible] ◆ [illegible]
సత్యంబు [illegible] ◆ [illegible].

ఆ.వె. సాధుసత్కారంబు ◆ [illegible] ◆ [illegible]
వితరణంబునసఁగ ◆ వివిధపుణ్యంబుల, సత్కీర్తి [illegible] ◆ [illegible].

ఉ. పుణ్యము లెన్ని యేనియును ◆ భూమితలంబునఁ గల్గఁగాని [illegible]
పుణ్యప్రవృత్తి [illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]
[illegible] ! [illegible] ◆ [illegible].

సీ. [illegible] ◆ [illegible], [illegible] ◆ వదిరెడు బాలు
[1] సంసారవాహిని ◆ సంతాపభంగితో, వ్యక్తులఁ బాఱఁగింప ◆ వదిరెడు బాలు
పితృదేవతామణి ◆ [illegible], [illegible] ◆ వదిరెడు బాలు
విరహాతురాప్సరో ◆ [illegible], [illegible] ◆ వదిరెడు బాలుఁ
గాక [illegible] ◆ [illegible], [illegible] ◆ [illegible]
యిట్టి [illegible] ◆ [illegible], [illegible] ◆ [illegible].

1 సంసారవాహిని సంతాపభంగితో వ్యక్తుల. (పాఠాంతరము)

చ. బ్రహ్మలోకభూసురాగ్రణికి ♦ బహుకృప నన్నము పెట్టి జాతరా
గ్నిని జడలంగఁ జేయునది ♦ కేవలముం బగఁబూనెనేమొ [1] చ
య్యన జనిజన్మకోటిని చ ♦ యాంబులనుండియుఁ గూర్చుకొన్న త
ద్ఘనదురితౌఘముల్ నిరులు ♦ గా నొనరించు విశాలలోచనా.

క. కమలాక్షి సప్తసంతా, నములన ఫలవనములంద ♦ నంతఫలనిదా
నము లైనసుకృతములుగల, వమరగ వినిపింతువాని ♦ నాలింపఁదగున్.

సీ. శిఖిసాక్షిగాఁ బ్రాణ ♦ సఖుఁ డైనయట్టి కులకాంత, యందు నౌరసపుత్రుఁ ♦ గాంచుటయును
మధుపరికేసము ♦ న్మథవైరికైన మం, దిరము సుందరముగా ♦ నిలుపుటయును
శ్రోత్రియుద్విజవర్య ♦ పుత్రుఁ బావనగుణాం, చితచరిత్రునిఁ బెండ్లి ♦ సేయుటయును
పూర్వమహారాజ ♦ పుణ్యకథావళుల్, వెలయఁ గావ్యంబు ని ♦ ర్మించుటయును
ధనము పాఁతుట పుణ్యసా ♦ ధనముగాఁగ, వనము నిల్పుట పుణ్యజీ ♦ వనముగాఁగఁ
జెఱువుఁ ద్రవ్వుట యనఁగన ♦ చ్చెరువు మీఱు,[2] (సప్తసంతానములు) జగ ♦ త్సంతతులను.

వ. మఱియు నగ్నిష్టోమాదియాగంబులు తులాపురుషాదిమహాదానంబులు కృచ్ఛ్రచాంద్రాయణాదివ్రతంబులు మహాభారతాదిపురాణశ్రవణంబులు గంగాదిపుణ్యనదీస్నానంబులు సౌరగాణపత్యాదిమహామంత్రజపంబులు వేదవిద్యోపదేశంబులు మొదలైన యనేకపుణ్యవిశేషంబులు గలవింక నొకరహస్యంబుఁ జెప్పెద నాకర్ణింపుము.

చ. ధరణిపతిత్వమున్ సమద ♦ దంతితురంగమరత్నకాంచనో
త్కరవరపూర్ణలక్ష్మిప్రమ ♦ దానము దాయము లింద్రచంద్రికా
పరికమలాసనాదిపద ♦ సౌఖ్యము లియ్యఁగఁజాలుఁ గాని ము
క్తరమ యొసంగఁజాలవు స ♦ తీమణి యాసుకృతంబులన్నియున్.

సీ. వలయాద్రిమధ్యభూ ♦ వలయసామ్రాజ్యల, క్ష్మీనిధానము సదా ♦ శివునిభక్తి
యాజవంజవసాగ ♦ రాలింగ్యమానవో, ద్ధరణంబు పార్వతీ ♦ శ్వరునిభక్తి
జన్మపరంపరా ♦ చరితోగ్రదురితసం, హరణంబు నీలకం ♦ ధరునిభక్తి
సురవధూకుచకుంభ ♦ పరిరంభమానని, ర్ఛిద్రంబు కైలాస ♦ నిలయుభక్తి
ముక్తిరమణీమణీనవా ♦ మోదకర[illegible]తువిన్యాసజన్యాన ♦ ద్యూతునిభక్తి
విభ్రమాదభ్రసౌఖ్యని ♦ ర్విఘ్నఘటన, పటుతరోద్యుక్తి యమ్మహా ♦ నటునిభక్తి.

సీ. మనుజలోకానేక ♦ మధురాధరాపరో, ధరరసంబులయందు ♦ నరుచిపూన్చు
శమనవాహనగళ ♦ చలద్ఘంటికా, ఘననినాదంబుల ♦ వినికిమాన్పు

1 గ్రిధ్యున (మూలము) 2 మీఱు నీజగత్సంతతులను (మూలము)

ఘనగర్భగోశాంత ♦ తాళనహేలనం, జారంబులందు ఖం ♦ జళఘటించు
మాయానటీకృతా ♦ మేయప్రపంచేంద్ర, జాలంబు వీక్షించు ♦ నగణియసఁచు
నందనిభసుందరాస్యరమే ♦ మందులందుఁ, గరము పూనక శివభక్తి ♦ పరమయుక్తి
ముజ్జగంబుల భవరోగ ♦ ముజ్జగింప, వజ్రాతనమెట్లు చేసెనో ♦ విస్మయంబు.

కల్పద్రుమవాటింత ♦ కాంతచింతారత్న, మేదినీస్థలి విశ్ర ♦ మించువారు
బృందారకాచల ♦ కందరాంతరదివ్య, మందిరోన్నతసౌఖ్య ♦ మందువారు
గగనగంగాలోల ♦ కల్లోలమాలికా, కేళికాసుఖలీలఁ ♦ దేలువారు
గంధర్వకామినీ ♦ గాననానామాధు, రీధురీణత యాద ♦ రించువారు
జలధిరశనాయతాఖర్వ ♦ సర్వభూమి, భువనతలమేలు మేలువై ♦ భవమువారు
నంబుజదళాక్షి భక్తిచే ♦ శంబుశంబ, రాతితను హరియెడనిల్పు ♦ నట్టివారు.

ఏకాతపత్రిభూ ♦ లోకమహారాజ్య, కమలాలయా వశీ ♦ కరణవిద్య
బ్రహ్మేంద్రముఖదేవ ♦ పదవిక్రియక్రియా, కాఠిన్యతకాలి ♦ ఘనవితర్ది
కరిత మేదురితసం ♦ సరణపారావార, పారదాయకమహో ♦ దారతరణి
లలితనలీలకై ♦ లాసశైలాసమ, ప్రాసాదమార్గసో ♦ పానపంక్తి
యభినవానందమయసుధా ♦ సంభవకరస, హేలలాలితముక్తిక ♦ న్యాలలామ
కుటనపటుతరసంచారి ♦ కావధూటి, చంద్రధరభక్తి కిఁకనే ♦ సాటిపోటి.

జననకలంబునన్ వరుఁడు ♦ సారవివేకపువారిఁ బ్రోదిచే
సనుకృతంపువల్లి కవి ♦ శేషఫలోదయమెట్టిదన్నచో
నికము శితశైలతన ♦ యాతనురోగసుఖానుభూతిఁ జెం
గ తరుణేందుశేఖరుని ♦ నిశ్చలభక్తియె కాదె నెచ్చెలీ.

హారరుద్రాక్షములు మేనఁ ♦ బూనుటయును, మహితపంచాక్షరీమహా ♦ మంత్రజపము
హరనిరవరనామకీర్తన ♦ ధ్యానపూజ, నములు భక్తునకావశ్య ♦ కములు సాధ్వి.

ఆశితశైకఫాలప ♦ ట్టాంతరమున, భసిత మిసుమంతధరియించ ♦ దంచజనుఁడు
గాంచు నచ్చోటఁ బ్రత్యూష ♦ కంబుమంజు, లాంబరుని గెల్వఁజాలిన ♦ యంబరంబు.

అనవద్యశసుందరాంగి విన ♦ వచ్చు కృశానునిమున్ను గన్నచో
భసితముకల్మి యాభవన ♦ పంక్తులయందు నిజంబు గాని మున్
భసితముఁగన్న యాపిదపఁ ♦ బావకసంగతిగాననయ్యెడిన్
ప్రసవశరారిభక్తజన ♦ ఫాలతలంబున నేమిచిత్రమో.

శ్రీ [illegible] వ్యాఖ్యానము.

[illegible] ♦ [illegible] భూజాతే, భూతజాతనికేత ♦ హేతి భూతి
[illegible] ♦ [illegible], హేతా కరాళాగ్ని ♦ హేతి భూతి
[illegible] ♦ [illegible], (ఘన)పర[illegible]యా ♦ ఖ్యాతి భూతి
[illegible] ♦ [illegible], భూతి[illegible] ♦ ద్యూతి భూతి
[illegible] ♦ [illegible], [illegible] ♦ ధారసమయ
[illegible] ♦ [illegible], [illegible] ♦ కీర్తి భూతి.

[illegible] ♦ [illegible], శిక్షించుచున్నట్టి సం ♦ కేత మేమొ
[illegible] ♦ [illegible]యముతోటి, సాటియానిది యన్న ♦ నన్న యేమొ
[illegible]జలములోని ♦ తని భావతత్వంబు, వందించు నిదియన్న ♦ నానయేమొ
త్రినయనాకృతి మొ [illegible] ♦ దేహంబుగా [illegible], దయసేయు నిదియన్న ♦ దారి యేమొ
కాని యల[illegible] ♦ [illegible], మానిసిన [illegible]కేని ♦ బూని కొలుదు
[illegible] ♦ [illegible], [illegible] ♦ పద్మగంధి.

[illegible] ♦ [illegible], పూతమానవ్రతుదాల్చు ♦ భూతి రేఖ
[illegible] ♦ శేషమూర్తి, గరిమ [illegible] ♦ ల్పురముగా వె.

భూతపతి [illegible] ♦ భూతిరజము, మేన నేమానవుండలందు ♦ మానసయాన
[illegible] ♦ [illegible], [illegible] ♦ తండలందు.

[illegible] ♦ [illegible], [illegible] ♦ తారణంబు
[illegible] ♦ [illegible], [illegible] ♦ దారణంబు
[illegible] ♦ [illegible], క్రూరరూపవికార ♦ వారణంబు
బహుతరాయాస ♦ సంపాద్యమానానేక, ఘనపుణ్యపరిపాక ♦ కారణంబు
[illegible] ♦ ఘాతశ్వేత, జాతవిద్యోతమానజీ ♦ మూతపటల
[illegible] ♦ [illegible], [illegible]రణంబగు రుద్రాక్ష ♦ ధారణంబు.

గీ. ధారణంబేల వేదాస్త్ర ♦ [illegible], ధారణంబేల విషమశా ♦ స్త్ర[illegible]
ధారణంబేల [illegible] ♦ ధారణంబె, చాలు నరులకు మోక్షంబు ♦ సం[illegible]

గీ. [illegible] రెండును ♦ మూడు నాల్గు, నైదు నాఱునుగల్గు రు ♦ ద్రా
నేకముఖమందులోన న ♦ నేకముఖము, [illegible]ఫలవిధాయకంబగు ,

సీ. ఏకరూపజ్ఞాన ♦ [illegible], ఖరి నెఱిగింప నే ♦ కముఖ
[illegible]లోకద్వయీ ♦ సౌఖ్యదానోద్యు[illegible], [illegible] రెండు మో ♦ [illegible]

భూనాథ ప్రియారాజ్ఞి ♦ ఘోర విశాఖ నాక్షిణి, ద్విజముఖరాజనక ముఖ ♦ త్రయము దాల్చె
ఘనచర్మ స్వచ్ఛ నా ♦ ఘనసహటనయుక్తి, జెలువంగ నాట్యము ♦ ముల జేలంగ
తంగిణ్యంసాకకష్ట క్షే ♦ పరిహరించు, శక్తి ప్రకటించుటకును బం ♦ చముఖమయ్యె
వస్తుతైర్విధ్యమహిమ యా ♦ జాలు గనని, యాఋషోముఖులు బాసెను ♦ ప్రాక్తనములు

క. యదాక్షరసాము పూని మ, యదాత్మకు సత్కీర్తనీయ ♦ రూపవిరాజ
ద్వ్యక్షరముగల నరుడతిశుం, భద్రముడౌ నందు నిందు ♦ బర్వెందుముఖీ.

క. పంచాననినిభమధ్యా, పంచశర్వుబన్న రోగ ♦ బాధయణంచుం
బంచముఖుడు నిర్మించెను, బంచాక్షరి యనగ బరగు ♦ పరమా పదమున్.

సీ. మలితంప్రమూకితెంకు ♦ మరిసించు, నలిహేతువను సేతు ♦ వదియకాదె
బలువంతెగలవింత ♦ బవసంతమసమంత, హరియించు జంద్రి ♦ కదియకాదె
చినయంచుమదిమించు ♦ పెనుమంచు విదళించు, నుదయదర్క మరీచి ♦ యదియకాదె
పురవైరి గిధారి ♦ గిరిదారి సిరిమీతి, యరుగుచో జేయూత ♦ యదియకాదె
నిత్యపరతత్వనిధిని స ♦ న్నిధిగనంగ, నట్టిరంబైన యంజనం ♦ బదియకాదె
మహితపంచాక్షరీమహా ♦ మంత్రవరము, ప్రణుతి సేయంగదరమానె ♦ బ్రహ్మకైన.

సీ. పంచాక్షరీమంత్ర ♦ పంచాననము గాక, తరుము నే పాపదం ♦ తావళముల
పంచాక్షరీమంత్రి ♦ బడబానలము గాక, హరియించునే పాత ♦ కంబునిధుల
పంచాక్షరీమంత్ర ♦ పరమౌషధము గాక, యణచునే ఘనదుష్కృ ♦ తామయముల
పంచాక్షరీమంత్రి ♦ పవనవేగము గాక, కలచునే వృజినోగ్ర ♦ జలధరముల
మగువ పంచాక్షరీమహా ♦ మంత్రరాజ, గారుడక్రియ సాద ♦ గౌరవంబు
గాక చీకాకుసేయునే ♦ లోకభీక, రాతికల్మషభూతవా ♦ తాళనముల.

సీ. నిపుణమాయాశిల్పి ♦ నీకల్పనీయప్రి, పంచముర్వంచనా ♦ భ్రాంతి యుడుపి
ఆజవంజవసాగ ♦ రాపనోపప్లవ, నాధిగతిపట్ల ♦ వము నణచి
యతిదయాగహితాంత ♦ 1 రాహితప్రకృతాప, కారవికారంబు ♦ కడకునొత్తి
విషయోదయవినోద ♦ వివశపంచేంద్రియా, పాదితోన్మాదంబు ♦ పరిహరించి
చిద్విశేషంబుమది బ్రికా ♦ శింపజేసి, రాజతాచలరాజవి ♦ రాజమాన
శిఖరసుఖరామణీయక ♦ శ్రీవిలాస, మొసగు బంచాక్షరీమంత్ర ♦ మోమృగాక్షి

క. హరివిరించిసురాధినా ♦ థాదులైన, వేల్పులలోన నధికుండు ♦ విశ్వభర్త
యట్ల కోటిమహామంత్ర ♦ సముదయంబు, నందు బంచాక్షరీమంత్ర ♦ మధిక మబ్బు

---

1 ♦ రహితవారకకృతాప (మూలము)

గీ. అతినిపుణశిల్పి వర్ణంబు ♦ లైదుగూర్చి, చిత్రము ఘటించు వైఖరి ♦ చిత్రుఁడు దాని
సంచితముతైన వర్ణంబు ♦ లైదుగూర్చి, సలిపెఁ జిత్రంబు త్రైలోక్య ♦ సదనసీమ.

ఉ. అక్షరపంక్తిమాత్రపఠ ♦ నాధికగర్వులు భూసురవ్రజే
పక్షమునన్ గతాగతిఁ ♦ బాల్పడిపోయిన నట్లుపోవనీ
యక్షరమోక్షలక్ష్మిఁ గను ♦ నాఁగఁ జెలంగెడు వారికెల్లఁ బం
చాక్షరికన్న వేఱొకయు ♦ పాయము గల్గదు పంకజేక్షణా.

క. మానవరాజికి వలదన, మానసమొకింతయును మనోజ ♦ మదనుని మూర్తి
ధ్యానము భవనాశాంతే, ధ్యానము చింతామణివి ♦ తానము తన్వీ.

సీ. అతులసౌదామినీ ♦ లతల కెంజిగిమించు జా, లతల విరాజిల్లు జటా ♦ వితతివాని
సకలంకహరిణాంక ♦ శకలకోటీరంబు, దండమిన్నేటిపూ ♦ దండవాని
వనజాప్తచంద్రశిఖా ♦ వరనివాసైకమౌ, త్రిసములైన విషమనే ♦ త్రములవాని
లలితకుండలితకుం ♦ డలిఫణామణిరాజి, జిగిధరించిన గళ ♦ యుగమువాని
నసదృశానందమయసుధా ♦ రసము మిసిమి, వసవ్రలసు నద్దమించిన ♦ పసిమిగా
కన్నెజితనవ్వువెన్నెల ♦ కలిమి గలుగు, చూపు ముఖచంద్రబింబంబు సొగసువా

సీ. సత్రాసభువనత్రి ♦ యత్రాణశీలసన్నా, కరముప్ప మెడకప్పు ♦ గలుగువాని
నతిచారుమూరుతా ♦ హారహారవిశేష, రమణీయబాహాంత ♦ రంబువాని
ఖడ్గత్రిశూలభ ♦ కాడ్గతారమ్యగాది, సపిత్రప్రశస్తహ ♦ స్తములవాని
దర్పవిరాజిమే ♦ దండదానవదర్ప, కల్పితానల్పాంక ♦ కంబువాని
నిగమమయమంజుమంజీర ♦ యుగమువాని, నగజితాసురవరకిరీ ♦ టాగ్రమణిని
ర్యాయకషణచరణశర ♦ ణాయమాన, విపులచరణాబ్జనఖరాజి ♦ వెలయువాని.

ఉ. పంకజపత్రనేత్రి హిమ ♦ పర్వతరాజసుతాలలామ నా
మాంకమలంకరింపఁ జెలు ♦ వందెడువాని విశంద్రచంద్రికా
హంకరణాంబుజాంకు జిగి ♦ యందమునందగు వాని సేవ్యునిన్
శంకరునాదిదేవు నని ♦ శంబుమదిన్నెలకొల్పఁగాఁదగున్.

చ. నిరుపమయోగకర్మముల ♦ నేచువ్రతేల యనేకతీర్థసం
చరణముతేల దానములు ♦ సల్పఁగనేల వినిశ్చలవ్రతా
శరణముతేల భక్తజన ♦ సౌఖ్యకరున్ గిరిజామనోహరున్
హరుని నిరంతరంబు హృద ♦ యంబున నిల్పు వివేకశాలికిన్.

క. దానంబుల బహుయాగవి, ధానంబుల నందరాని ♦ తత్త్వకైవల్య
స్థానంబు పార్వతీశ, ధ్యానంబున నందవచ్చుఁ ♦ దామరసాక్షీ.

గీ. సర్వగురుఁడైన శివునిపా ♦ షాణదారు, మృత్తికాదివిశేషని ♦ ర్మితములైన
లింగములయందు భావించి ♦ సంగతాత్మ, భక్తిఁ బూజింపవలయు నో ♦ పద్మగంధి.

గీ. శివభవహరాదు లైనట్టి ♦ శీతశైల, నేతజామాతనామముల్ ♦ నియతభక్తి
నుచ్చరింపంగవలయు నీ ♦ లోత్పలాక్షి, పాపనిర్మూలనోపాయ ♦ పరులకెల్ల.

గీ. కమలముఖి శివయన్నవ ♦ ర్ణములరెండు, మనుజజిహ్వాలతాగ్రసీ ♦ మనువసించు
రెండులోకంబులందు న ♦ ఖండసౌఖ్య, సంగతి యొసఁగుటకు నేమి ♦ సంశయంబు.

సీ. జన్మపారంపరీ ♦ సంపాదితానేక, కలుషకర్మనికాయ ♦ కర్తనంబు
కామాదికౌశిక ♦ గ్రామగర్వకరదు, ర్వారరూపతమోని ♦ వర్తనంబు
సకలపుణ్యావాప్తి ♦ జలజాతవికసన, క్రమపరీభూతవి ♦ కర్తనంబు
బృందారకాంగనా ♦ బృందవన్మందార, వాటీకృతానంద ♦ వర్తనంబు
పరమయోగీంద్రదుర్లభ ♦ భ్రాజమాన, మానసానందసౌఖ్యసం ♦ ధాననిపుణ
నవ్యముక్తివధూటికా ♦ నర్తనంబు, కేవలంబౌనె శివనామ ♦ కీర్తనంబు.

క. పరమేశ్వరుభక్తులకున్, బరమామోదానుభవము ♦ పాటిలఁజేయన్
బరలోకతరువులోయన, సరసిజముఖి కొన్నిగలవు ♦ శైవవ్రతముల్.

శివునకధికప్రియంబులు, శివరాత్రి శనిత్రయోద ♦ శీయోగంబుల్
ధవళాంశువాసరము మొద, లవువివిధవ్రతము లమరు ♦ నళులేందుముఖీ.

మ. కపటోద్యోగమొకింతయున్ గనక గం ♦ గాస్నానశుద్ధాంగుఁడై
యుపవాసంబొనరించి భక్తి మదిలో ♦ సుప్పొంగఁ బంచాక్షరీ
జపయోగంబున నిర్మలాత్ముఁడగుచున్ ♦ సర్వేశు గౌరీపతిన్
త్రిపురారాతి నుదారరీతి శివరా ♦ త్రిం బూజసేయందగున్.

ఉ. భోగివరేణ్యకంకణునిఁ ♦ బూజయొనర్చుచు శైవయామినిన్
జాగరమాచరింప నగు ♦ సంతతి యాత్మలఁగోరి కూరిమిన్
జాగరమాచరింతు రట ♦ సౌరపురీకరిగామినీమణుల్
సాగరకన్యకానుతని ♦ శాతశరాతతఘాతవేదనన్.

క. శివరాత్రి నిశీథంబున, శివునితలన్ బిల్వదళముఁ ♦ జేర్చిన నరుఁడా
శివపురమున నిత్యంబును, శివసామీప్యంబు నొందు ♦ శీతాంశుముఖీ.

గీ. మగుత శివరాత్రియందు నే ♦ మనుజుఁడైన, విమలతరమైన దీపంబు ♦ వెలుఁగఁజేయ
నతని మదియందు నిందుశే ♦ ఖావతంసుఁ, డలఘుసుజ్ఞానదీపంబు ♦ వెలుఁగఁజేయు.

గీ. యెన్నఁగల శైవరాత్రమో ♦ సన్నుతాంగి, కన్నుమూయని వ్రతముచే ♦ గొన్నవారి
కన్నుమూయనివారల ♦ కన్నఁగన్న, నున్నతస్థానమున వేడ్క ♦ నున్నవారు.

ఉ. అద్భుతయాగకర్మనిచ ♦ యంబులనైనను మెచ్చఁడేమియున్
నిచ్చలపుం దపోజపవి ♦ నిద్రతనైనను మెచ్చఁడేమియున్
బచ్చనివింటిదంట తను ♦ భావము మాన్పినవేల్పు మాటికిన్
మెచ్చు శనిత్రయోదశిని ♦ నిశ్చలభక్తి వసించువారలన్.

ఉ. కోటిమహావ్రతంబులును ♦ గోటిశతంబు విశిష్టదానముల్
కోటిసహస్రయాగములు ♦ కోటిశతాయుతతీర్థసేవలున్
పాటలగంధి పంకరుహ ♦ బాంధవసూను దినత్రయోదశిన్
హాటకశైలచాపధరు ♦ నర్చనసేయుటతోటి సాటిరే.

చ. నరుఁడినసూను వాసరము ♦ నాఁటి త్రయోదశి సాంధ్యవేళఁ ద్రి
పురదనుజారిఁ జారుమతిఁ ♦ బూజయొనర్పఁగఁ జాలెనేనియున్
సురలఁట వానిబాంధవులు ♦ సోముని మేనఁట వాని బోనము
ప్సరలఁట వాని నెచ్చెలులు ♦ సారసపత్రవిశాలలోచనా.

చ. మఘవముఖాభివంద్యుఁ బుర ♦ మర్దను నమ్మినభక్తు లెన్నఁగా
నఘటితకార్యసంఘటకు ♦ లౌట నిజంబది యెట్టులన్నచో
లఘిమవిదూరభక్తిభర ♦ లాంఛితమైన ప్రదోషపూజచే
నఘనమతిం బ్రదోషములఁ ♦ జెందరు జన్మశతాయుతంబులన్.

ఉ. చెప్పఁగ నేల వేయు సర ♦ సీరుహనేత్ర శనిత్రయోదశిన్
దప్పక యుప్పురారి మదిఁ ♦ దాల్చు ఘనుం గనుఁగొంత వేలుపుల్
ముప్పదిమూఁడుకోటులును ♦ మొప్పదియందురు నైజలక్ష్మికై
చొప్పడ వానికేపరము ♦ చొప్పడునో యను సంశయంబునన్.

గీ. మందవారంబుఁ దెలియక ♦ మానెఁగాక, మందవారత్రయోదశి ♦ నిందుధరుని
పూజ భోజనరాజి నం ♦ భోజనయన, భాజనము భుక్తిముక్తిసౌ ♦ భాగ్యములకు.

చ. అతిశయభుక్తిముక్తిఫల ♦ దామితశక్తిఁ జెలంగు శాంభవ
వ్రతములు గొన్ని యాగతిఁ బ్రి ♦ వర్తిలుచుండెడుఁగాని వానిలో

నతిశయ మిందువాసరము ♦ నావ్రతరాజము సర్వదేవసం
తతులకుఁ జంద్రమౌళి యొన ♦ ర్చంపము [illegible].

గీ. తరువరములందుఁ బారిజా ♦ తంబువోలె, గిరులయందు [illegible] భా ♦ సి, [illegible]
నమ్మహోత్కట [illegible] ప్రతిపదా ♦ ర్థములలోన, సోమవారవ్రతంబు వి ♦ ప్రాముఖ్యము సాధ్వి.

సీ. సోమవారవ్రత ♦ మస్తోకభాగ్యవిధంబు, పుణ్యాంకురాబీజపమము ♦ దోషభంజకంబు
సోమవారవ్రత ♦ భీమజీమూతంబు, పాపదావానల ♦ భంజనంబు
సోమవారవ్రత ♦ సురభూజరాజంబు, కామితఫలదాన ♦ కారణంబు
సోమవారవ్రతా ♦ సుగమమోక్షవేదనంబు, దారిద్ర్యజలధి ♦ దారకంబు
సోమవారమహావ్రత ♦ కామధేనువు, సకలదయాంబు [illegible] ♦ గ్రమము దాప
[illegible] ♦ [illegible] ♦ జీవనగ్రహ.

ఉ. [illegible] ముక్తిఫల ♦ సాధన [illegible]
వ్రతములరంగ మర్త్యలతి ♦ రంబగు [illegible],
పతి సురవాహినీ [illegible] ♦ సన్నిధి సన్నిధి [illegible]
ల్పతరతటాక [illegible] ♦ లంబుల దానము [illegible].

ఉ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
గ్రిందని [illegible] ♦ [illegible].

సీ. జలరాశి [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
విలసితాలంకార ♦ [illegible], [illegible] ♦ [illegible]
రంభాదిసురవధూ ♦ [illegible], [illegible] ♦ [illegible]
కైలాసగిరిదరీ ♦ [illegible], [illegible] ♦ వింత [illegible]
నిమ[1] [illegible] ♦ [illegible], రాజబింబాస్య సోమవా ♦ రవ్రతంబుఁ
బూనిచేయుచరించు పగము [illegible] ♦ పుణ్యాపుణ్య, ఘనులం గొందఱుధరయందుఁ ♦ గలుగరన్న

గీ. జలజనయన యయం [illegible] ♦ సహితుఁడైన, మదనవైరికి సోమవా ♦ రంబు [illegible]
నతని పేరను విశ్రుతం ♦ బైనయట్టి, సోమవారంబు కామిత ♦ [illegible].

సీ. [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
రాజనందనుఁ [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]

---

1 [illegible] (పాఠాంతరము)

నూరుసంవత్సరములని ♦ తోయరుమేరుసమాన, చాయకాంచనరాశి ♦ సంగ్రహించు
శూద్రుండు సద్విజో ♦ న్నతదశిసేవారూప, భద్రపదరమ్యమై ♦ భవముఁ గాంచు
సతులు పతివల్లభత్వంబు ♦ సంగ్రహింతు, రతివ యతివాంఛితార్థంబు ♦ లందుచుందు
జనములకునెల్ల సౌఖ్యశోభా ♦ జనములగుదు, రధ్యముగ సోమవారవ్ర ♦ తంబుచేత.

సీ. ఏకాతపత్రభూ ♦ లోకసామ్రాజ్యలా, భౌన్నత్యమున కాస ♦ గన్నవారు
మణివిమానాధిరో ♦ హణమునుచేఁ ద్రైలోక్య, సంచారమునకు వాం ♦ ఛించువారు
రాజతాచలనూత్న ♦ రత్నసౌధాంచలా, చంచలక్రీడఁ గా ♦ క్షించువారు
ప్రమథేశుకొల్వుకూ ♦ టమునందు మిత్రులఁ బై, ద్రసికంబుఁ గననాత్మఁ ♦ దలఁచువారు
పరమయోగీశ్వరులకును ♦ బ్రాపితమైన, ముక్తిని సాయుజ్యమునకుఁ గా ♦ మించువారు
రాజబింబాస్య సోమవా ♦ రవ్రతక్రి, యానిరతి గాక చరితార్థు ♦ లౌదురెట్లు.

సీ. చిరదరిద్రాణతా ♦ పరికీర్ణితులు ల, క్ష్మీకటాక్షాలోక ♦ సిద్ధియిచ్చు
ననపత్యతానిస్త్ర ♦ జనితార్తిఁ గనువారి, కనురూపసంతాన ♦ మలరఁ జేయుఁ
బతివియోగాతిపీ ♦ డితలైనసతులకుఁ, బతియోగసంతోష ♦ భరమొసంగుఁ
బ్రతిపక్షులఁ బరా ♦ జితులైనవారికి, నధికజయోత్సాహ ♦ మబ్బఁజేయు
జనులకభిరామశేముషీ ♦ సరణి యిచ్చు, సేమిఘటియింపఁజాలదో ♦ యిందువదన.
సోమవారవ్రతంబు ని ♦ స్సీమనియమ, పరులైనట్టి శివభక్త ♦ జనులకెల్ల.

గీ. అమృతకరు వాసరమునందు ♦ నవనతాంగి, యమృతకరశేఖరుని పూజ ♦ యచ్చనేని
యమృతకర హాటకేసరశ ♦ యంబువలన, దమృతభోజను లాశ్చర్య ♦ మనినుతింప.

గీ. అనుచునయ్యాజ్ఞవల్క్యుఁడా ♦ వనిత సోమ, వాసరవ్రతమహిమంబు ♦ వరుసఁదెలుపఁ
జిత్రవర్మకుమారి యై ♦ చిత్రిపెలయఁ, బులకితనిజాంగలతికయై ♦ పలికె నిట్లు.

ఉ. పావనినీవు నాపయిఁ గృ ♦ పారసపూరసమృద్ధిఁ గాంచి యెం
తే విశదంబుగాఁ దెలుప ♦ శివవ్రతచర్య తెఱుంగఁజేయుచోఁ
దావకవాక్సుధారసముఁ ♦ దావిఁగవీనులం జల్లనయ్యె నా
జీవనమెల్లఁ బావనతఁ ♦ జెందెఁ దలంగె నశేషదోషమున్.

గీ. శివునియానతి నన్ను ర ♦ క్షించుకొఱకుఁ, గానవయ్యెడి పార్వతీ ♦ కాంత వేమొ
యొప్పఁగల భాగ్యదేవత ♦ వేమొకాక, మానవకాంతవే నీవు ♦ మంజువాణి.

వ. అనుచుఁ బునఃపునరభివాదనంబుఁ జేసి నిటలతటంబున నంజలిపుటంబు ఘటించి యా
కుటిలకుంతల మౌనికాంత కిట్లనియె.

సీ. వినవమ్మ మున్ను నే ♦ నొనరించినట్టి యా, సమయంబునను విప్ర♦జనులఁ బిలచి
మాతండ్రి యుడుగంగ ♦ మహిదేవతావరుం, డొక్కరుం డీవిక ♦ చోత్పలాక్షి
చిరకాలపరియోగ ♦ వరపుణ్యవతియును, బహుపుత్రవతియునై ♦ పరిఢవిల్లు
నని పలుకంతలో ♦ నన్యభూసురమౌళి, పదునాలుగవ యేఁటఁ ♦ బంకజాక్షి
యమితవైధవ్యదుఃఖంబు ♦ లందుననియె, నఁట మహాసటు నాజ్ఞయో ♦ బ్లైనో యనుచు
దుస్తరవిషాదవారాశి ♦ నిస్తరింప, యుక్తి యేమియుఁ దెలియక ♦ యున్నదాన.

ఉ. ఓనలినాక్షి యాతనిమ ♦ హోగ్రపుఁ బల్కు సఖీముఖంబుచే
వీనులు సోఁకుటాదిగ న ♦ వీనముగాఁగఁ బెంజిచ్చి జనించె నె
మ్మేను గృశత్వమొందఁ గను ♦ మోజి యెట్టి దురంతరూపనిం
తానలకీల యార్పఁగద ♦ వమ్మ దయారసపక్షసంగతిన్.

గీ. అట్లుకానున్నదో యీశ్వ ♦ రాజ్ఞ చేతఁ, గాక వేఱొక్కచందమ ♦ కార్యమౌనొ
యింటు బింబాస్య యీరెండు ♦ నేర్పరించి, చల్లగాఁ జేయు మామక ♦ స్వాంతవీథి.

గీ. అనిన దరహాసచంద్రిక ♦ లాననేందు, విపులతరచంద్రికలతోడ ♦ వియ్యమందఁ
గందళితకరుణావలో ♦ కములఁ గముల, వదన నీక్షించి యాసింద్రి ♦ వనిత పలికె.

మ. భవితవ్యం బెటులయ్యె నేని చెలియా ♦ ప్రత్యగ్రమత్యుగ్రజ
న్మవచోభీతి యశేషమును విడచి నా ♦ నావీనసంరక్షణ
ప్రవణోదారకృపారతిం బశుపతిన్ ♦ భావింపు సత్యోన్నత
ప్లవమాఁ దచ్చితకారవిందయుగ మా ♦ పద్ఘోరవారాశికిన్.

సీ. ఆశ్రితశ్రేణికి ♦ నభయ మిచ్చుటకునై, శివుఁడు సంకల్పంబుఁ ♦ జేసినాఁడు
దీనులఁ గరుణార్ద్రదృష్టిచే ♦ నరయంగఁ, జంద్రమౌళి ప్రతిజ్ఞ ♦ సల్పినాఁడు
భక్తకోటులకు నా ♦ పన్నివారణ సేయఁ, బురశాసనుఁడు దీక్షఁ ♦ బూనినాఁడు
కాందిశీకశ్రేణిఁ ♦ గావంగ నగజా, నాధుండు శపథం బొ ♦ నర్చినాఁడు
గట్టిగా సాక్షిఁ దనునమ్మి ♦ నట్టి జనుల, కభిమతము లిచ్చుటకుఁ దక్ష ♦ కాహిరాజ
కంకణముఁ గేల(గట్టిగాఁ) ♦ గట్టినాఁడు, చింత నీకింత వలవదో ♦ చిగురుబోణి.

సీ. పాపోగ్రరూపస ♦ ర్పముల దర్పములెల్ల, హరుని నామము తార్క్ష్యుఁ ♦ డై యణంచు
గండదోషమదవే ♦ దండకాండంబుల, శివపూజ సింహమై ♦ చెండివైచు
తాపత్రయాఖిల ♦ తాపంబు నీశ్వర, ధ్యానంబు జలధరం ♦ బై హరించు
నమితాజ్ఞాన ♦ తిమిరంబు నభవమం, త్రావృత్తి దినదీప్తి ♦ యై తెరల్చు

ఘనతరవిషాదదుర్గ్రహ◆గ్రాహపరము, తాపదాంభోధిఁ బ్రసవసా◆యకవిరోధి
భక్తబాంధవకేలియై◆పరిహరించు, నమ్మ మదినమ్మనమ్మ స◆త్యమ్ముగాఁగ.

గీ. హరునిగిరికన్యకామనో◆హరుని బొంద, పల్లవను లాశ్రయింపు మా◆పల్లవములు
చేరవమ్మ భక్తిమార్గంబు◆ చేరవమ్మ, యింతమది వంతఁ జేసెదీ◆వింతవేల.

ఉ. చిత్తజునిల్పినట్టి వొర◆ చిత్తము గెల్వఁగఁజాలినమ్మ న
మ్మత్తగజేంద్రగామిని ను◆మారమణిం రమణీయభక్తిచే
హత్తిన చిత్తవృత్తి వెల◆యం గలకంఠి భజింపవమ్మ నీ
చిత్తమునందుఁ గొర్తిలగు◆ చింతలకంతము గానవయ్యెడిన్.

సీ. కీర్తింపు మాటికి◆గిరిరాజకన్యక, భాషింపు వేమారు◆ఫాలనయనుఁ
మదినిల్పు మదనాంగ◆మథను పట్టపురాణి, భావింపు పార్వతీ◆ప్రాణభర్తఁ
బూజింపు మనమునం◆భువనైకజనయిత్రి, సర్వు సేయుము బ్ర◆హ్మాండజనకు
నాశ్రయింపుము కదం◆బారామకృతకేళి, శరణమందుము రౌప్య◆శైలనిలయు
నమ్ము నెమ్మనమున మృడా◆ననుని తల్లి, విశ్వసింపు మదిలోన◆విశ్వభర్తఁ
జంద్రవదన యీయుమామహే◆శ్వరులకన్న, దీనజనులకు వేఱొక్క◆దిక్కుఁగలదె.

గీ. సర్వమంగళ యాహిమ◆శైలకన్య, పరమశివుఁడమ్మహాదేవి◆ప్రాణభర్త
వారిభజియింపువారికో◆ వారిజాక్షి, వివిధకల్యాణలాభ మే◆విస్మయంబు.

ఉ. నావుఁడు నుమామహేశులన◆నంతదయాభ్యుదయప్రకాశులం
సేవయొనర్చు వేళయు వి◆శేషవిధానము నేర్పరింపు మో
పావనమూర్తి యన్న నర◆పాలతనూభవఁ గాంచి పల్కె భూ
దేవతధూర్జటి మాటికినిఁ◆ దేనియలొనుమృదూక్తిచాతురిన్.

గీ. సరసిజదళాక్షి సోమవా◆సరమునందు, హరునిఁ బూజింప గౌరీస◆మన్వితముగఁ
దద్వ్రతము నీవుఁ గల్పపా◆దపమురీతి, సకలవాంఛాఫలంబులు◆సంఘటించు.

సీ. ఉడురాజదినము ప్ర◆త్యూషకాలమునందు, మహితపుణ్యవధూస◆మన్వితముగ
జహ్నుకన్యాజల◆స్నానంబుఁ గావించి, పూతధౌతాంబరం◆బులు ధరించి
చంద్రఖండకిరీటు◆సత్కథాశ్రవణను, దృఢతఁ గొంత సమయంబు◆జరిపి యంతఁ
రమణీయపంచవ◆ర్ణకరంగవల్లికా, సుమమాల్యదళతోర◆ణములచేత
విమలపట్టాంశుకవితాన◆వితతిచేత, శివుని పూజాగృహంబుఁ గై◆సేసి యంత
దోషవిరహితమతియై ప్ర◆దోషవేళ, శివునిఁ బూజింపవలయు నో◆చిగురుబోఁ

క. మరకతచంద్రశిలాదిక, విరచితలింగంబునందు ◆ విశ్వైకపతిం
గిరిజాసమేతముగ సు, స్థిరమతి భావించి పూజ ◆ సేయంగఁదగున్.

గీ. అంచితావాహనాసనా◆ర్ఘ్యాదులైన, షోడశమహోపచారముల్ ◆ సోమఖండ
ధరునకును భక్తి నర్పించు ◆ సుందరాంగి, తత్ప్రకారయుక్తమైన చి ◆ త్రంబుచేత.

గీ. వాహినీకృతహంస ◆ దా 1ద్యదవ, వాహనుని భక్తిపూర్వకా ◆ వాహనంబు
జేసి కినశేషవాంఛార్థ ◆ దోహనంబు, ముక్తవనితానితాంతస ◆ మ్మోహనంబు.

ఉ. ఆసనకాదిభావ్యపదుఁ ◆ డైన యుమాపతికిన్ వినూత్నర
త్నాసన మేకచిత్తమున ◆ నర్పణసేయు మహాత్ముఁ గాంచి య
గ్రాసనమిచ్చు నుత్తముప ◆ దాన్వితులై విలసింప్రమున్న ప
ద్మాసనపద్మలోచనము ◆ ఖామరవత్యలు హంసగామినీ.

గీ. భక్తివెలయంగ శైలజా ◆ ప్రాణపతికి, నర్ఘ్యపాద్యంబు లర్పించు ◆ నతనిఁ గాంచి
యర్ఘ్యపాద్యంబు లర్పింతు ◆ రా సుధాంశు, శకలకోటీరునాస్థాన ◆ సభ్యజనులు.

సీ. ప్రత్యగ్రరూపతా ◆ పత్రియాపావక, జ్వాల లార్పింపంగఁ ◆ జాలునదియు
విమలక్రియాపల్ల ◆ వితపుణ్యవల్లికా, జాలంబుఁ బోషింపఁ ◆ జాలునదియు
బహుళజన్మార్జిత ◆ పాతకపంకసం, క్షాళనం బొనరింపఁ ◆ జాలునదియుఁ
బ్రాప్తస్వర్గసంగత ◆ పితృదేవతాసిపా, సానివృత్తి యొనర్పఁ ◆ జాలునదియు
శోభ యాదిత్యధరణీధ ◆ రేంద్రచాపు, విలసితంబైన శీర్షాగ్ర ◆ తలమునందు
నర్పితంబయ్యె భక్తిస ◆ మన్వితముగ, నిర్మలంబైన యభిషేక ◆ నీరధార.

సీ. బహుశాస్త్రగణమహా ◆ గహనాంతరములందుఁ, దప్పుదారులఁ దారు ◆ దప్పియెల్ల
నమితహింసాయోగ ◆ యాగక్రియాగత, కలుషసంతతి నైన ◆ కలఁకయెల్లఁ
బలుమతవాదిభవసం ◆ భవితాంతరాయశం, కాకళంకాదిక ◆ గ్లానియెల్ల
సుమబాణవిక్రమ ◆ విక్రమసముగ్రజ్ఞాన, మేదురాంబుధి నీఁదు ◆ సేదయెల్లఁ
దీరు నే సారసాంద్ర ◆ మేరుశైల, చారుకార్ముకధరనిర్వి ◆ చారభక్తి,
సారరూపసుధారస ◆ ధారఁ దనియ, స్నానఁగొనలేని నరుని కెం ◆ దైనఁ గాని.

ఉ. అంబరకల్పితాంబరుని ◆ కంబరమర్పణసేయు సాత్త్వికో
త్తంబుజపత్రనేత్ర విను ◆ మంబరమధ్యవిహారిహారిణీ
లంబకచాగ్రచంచలద ◆ లాచలభావశుభావహోత్తరీ
యాంబరముల్ పొరింబకన ◆ కాంబరముఖ్యులు సత్కరింపఁగన్.

1 యథామూలము.

ఉ. గంధగజాసురారికిసు ♦ గంధసమర్పణ సేయువాఁడు పు
ష్పంధయనీలవేణి విను ♦ ధర్మసరోజవిరాజి దేవతా
సింధుతటీపరిస్ఫుటవి ♦ శేషవికస్వరపారిజాతసం
బంధి సుగంధియోగమున ♦ మాటికిఁ జెందు నతిప్రమోదమున్.

గీ. రక్షితామరలోకని ♦ ర్మలదయాక, టాక్షతాళాలియైనశి ♦ వాంఘ్రిపూజ
కక్షతము లెవ్వఁడర్పించు ♦ నంబుజాక్షి, యక్షయము లౌను వానిపు ♦ ణ్యంబు లెల్ల.

గీ. పుష్పవిలుకాని గెల్చిన ♦ ప్రౌఢ తలను, బువ్వుడినమానవుఁడు నిటఁ ♦ బుష్పకోటి
పుష్పలసదప్పులంగన్న ♦ పాలుపువరపు, పుష్పధరియించు నౌఁబలఁ ♦ బుష్పకోటి.

చ. భువనములందు ధూపములు ♦ భూమపయోధరకారణంబులై
భువనము లెప్పుడుం గురియు ♦ భూధరరాజకుమారికామనో
ధవునకు నర్పితంబగును ♦ దంచితధూపమునందు ధూమముల్
వివిధమనోరథార్థములు ♦ వేమరునుం గురియున్ దలోదరీ.

ఉ. ఇందుకళావతంసునకు ♦ నిచ్చిన దీపము మానసంబులోఁ
బొందమ మెల్లఁ బోనణఁచు ♦ బీరముచూపుట యేమిచిత్రమిం
పొందఁగఁ గామ్యభూధరము ♦ నొద్దకుఁ బోయెడి ప్రోడ పద్యప
త్రొందగు కోటిలక్షకర ♦ దీపికలై వెనువెంటనం దగున్.

గీ. షణ్ముఖునిఁగన్న ప్రోడకో ♦ చంచలాక్షి, షడ్రసాహారములుఁదృ ♦ ప్తి సలుపుజనుఁడు
షట్ప్రకారవికారవ ♦ ర్జంబుగాఁగ, షడ్గుణైశ్వర్యమందు ని ♦ స్సంశయముగ.

గీ. చంద్రమౌళికిఁ గర్పూర ♦ శకలకలిత, మైన తాంబూలమర్పింపఁ ♦ బయ్యోసేని
సరసముక్తివధూటికా ♦ పరిణయప్ర, ధానతాంబూల మదియొయాఁ ♦ దరళనేత్రి.

ఉ. రాజితశైలభర్తకు వి ♦ రాజితభక్తినిరూఢి మీఱి నీ
రాజనమిచ్చు వానిఁగని ♦ రాజమణీరమణీయ శేఖర
భ్రాజితనూత్నరత్నఘృణి ♦ పంక్తులచేత మృగాయతాక్షి నీ
రాజనమిత్తు రాదరభ ♦ రంబునఁ దత్పదపద్మసన్నిధిన్.

ఉ. కంజదళాయతాక్షి శివ ♦ కంతు నకుంఠితభక్తిఁ జేరి పు
ష్పాంజలి యెవ్వఁడేనొసఁగు ♦ నంచితరాగపరాగతాప్సరః
కంజవిలోచనల్ నవవి ♦ కాసమనోహరపారిజాతపు
ష్పాంజలులన్ మహామహుని ♦ యాదలఁ జల్లుదురుల్లసింపుచున్.

గీ. దక్షిణదిశ నియమప్రప ◆ దక్షిణాంబు, దక్షిణానాగ్ని చారుఁడో ◆ తరలనేత్రి
దక్షిణేశునిఁ గోప్రప ◆ దానదాంతు, వీక్షణంబుల నదలించి ◆ విశ్రమించు.

ఉ. మానవలోకనాయకులు ◆ మంతిక భక్తిభరంబు మీఱఁగా
నానతిసేయు నాలిఁగని ◆ యానతిసేయు సదాశివుండు స్వ
స్థాన మతిక్రమించి నను ◆ సంఘములెల్ల విచిత్రమందు స్వ
స్థానమునందు నుండుటకు ◆ సారసపత్రవిశాలలోచనా.

క. మహనీయంబగు శివపూజా, మహిమంబిట్టిదగు రాజ్య ◆ మాతిక యదియుం
దుహినాంశుని సాధనము, సహగుణఫలదాయకత్వ ◆ పతిమ స్వాలయున్.

సీ. సుగుణ యనుచుఁ గాన నియమంబు ◆ మహనీయగమ్య, విశ్వపతిపూజ భక్తిగా ◆ విందివిప్ర
దంపతులపూజ సేయుము ◆ తగ నతండు, దంపతులుగాఁగ భావించి ◆ తరళనేత్రి.

ఉ. బాలిక విప్రదర్గనును ◆ భావన భూమిసురత్వ మొందిన
జాలముగూడి భోజనము ◆ సల్పు ననంతరమిట్టి సతిప్రియా
పేరుఁ బ్రీతిఁ గుచాసనము ◆ సిద్ధగతిన్ వరిమాదరించు న
పాల నవశ్యమున్ భువన ◆ పాలుఁడు చాల దయాళుఁడయ్యెడున్.

మ. అను యన్నపమారి ◆ యాజ్ఞలు వినిన, గమనీ సోమవాన ◆ రవిత్రింబుఁ
దెలిపి మతి నుంచ భార్గవ ◆ తీర్థ భక్తిగా, స్వల్పవృత్తిఁ గాంత ◆ సమ్మతించి.

క. ఉభయోగ విస్మయము గౌరియుం, నభినవశోభనయయము ◆ ననిశము నీకుం
శుభములొసఁగెడి నని యో, యుభయోత్కృష్ట మహానిమంత్రి ◆ యుపదేశించెన్.

చ. అతుల చరిత్రభవ్య యగు ◆ నాన్యపకన్యకు శైవమార్గని
గతి మతియుంచి తద్విధిని ◆ క్రమగతిఁ దాలదగ్గ భూ
షితపదపద్మ యుండు ◆ దేఁ బలువిధసలిద్ధి సానిరా
ట్సతి చనియెన్ దశీయగుణ ◆ సంజనిత ప్రమదాంతరంగయై.

ఉ. ఆసరసాధ్యకన్యయది ◆ యోజిగ నీశ్వరపాదపంకజ
ధ్యానము సోమవాసరము ◆ వ్రతచర్యయు శైవభక్తిస
న్మానము విప్రదంపతిస ◆ మాజసపర్యయు భక్తిఁ జేయుమన్
మానుగఁ గాలయాపన ◆ సల్పుచునుండెఁ బ్రమోదయానయై.

ఉ. అంతటఁ జిత్రవర్ణమున ◆ జాగ్రతి యద్భుతగుణాభిరామ సీ
మంతిని యోగ్యనాయకున ◆ మాంగళయోగ్య నవీనయౌవనా

క్రాంతి నితాంతముం దనరఁ ♦ గాంచి నిజాప్తజనంబుతోడ నీ
కాంతనుమనంబు నిట్లనియె ♦ నందితనీతివివేకసంగతిన్.

క. సీమంతినీకుమారిక, భామాజనతామతల్లి ♦ పరిణయయోగ్య
శ్రీమహిమ వెలయుచున్నది, యీమగువకుఁ దగినవాఁడు ♦ చెప్పుండనినన్.

ఉ. ఒక్కగుణంబు గల్గ మఱి ♦ యొక్కటి తక్కువగాని యన్నిటిం
జక్కనవాని మహి ♦ దక్రమునం బరికించి చూడఁగ
నెక్కడ నున్నవాఁడొ హరి ♦ శేకుణకుం దగు రాజనందనుం
డక్కట పద్మసంభవుని ♦ యానతి యెట్టి ప్రకారమయ్యెనో.

సీ. ఘనపతీవ్రతత్వంబు ♦ గలవాని కిచ్చిన, జనియించు సవమాన ♦ శంక యాచట
లక్ష్మీకటాక్షలీ ♦ లాశాలి కిచ్చిన, జరగు సపత్నికా ♦ శంక యుదట
వసపతీయుసమరసా ♦ హసికి నర్పించిన, సంఘటించు వియోగ ♦ శంక యుదట
శుశ్రీపారగమనవి ♦ శుశ్రితునితోఁ గూర్చిన, సమకూరు వైరాగ్య ♦ శంక యుదట
కన్య కెటువంటిసద్గుణ ♦ గౌరవమునఁ, జెలఁగుమగనికి నిల్లాలిఁ ♦ జేసినను
జనకహృదయంబు ప్రమదతే ♦ శంబుఁ గనక, సంతతంబును సందియ ♦ మందుఁ జుమ్మి.

గీ. కమలతండ్రి కనేకధం ♦ గములు గల్గె, గిరిజతండ్రియుం బాపదా ♦ కీర్తిఁ గాంచె
గంగతండ్రియు నెదఁ గళం ♦ కము ధరించెఁ, గన్యఁ గన్నట్టి నరుఁడు సౌ ♦ ఖ్యంబుఁ గాంచె.

సీ. హిమవంతుఁ డంత యము ♦ త్తమనీతినిధికన్య, కను విషాదాచూర్ణ ♦ గాఁ దానొసఁగె
గలశవారిధి యంత ♦ ఘనుఁ డాత్మనందని, నని వాసవేళ గా ♦ వాదరించె
శైవతుఁ డంత ధా ♦ త్రీపతి కుమారి, హేమవాక్ప్రతినాక ♦ మునకు నిచ్చె
నల పులోమునియంత ♦ బలవిక్రమాఢ్యుండు, సుతశత మన్యసం ♦ గతికిఁ జేసె
నాఁడు బిడ్డఁ దగినచో ♦ టిచ్చి సిరికూర్ప, నేరరెటువంటివారును ♦ నిటులనయున
నాజ్ఞ యేరీతి వర్తించెన ♦ ట్లుగాక, కలదె యొండైన నన్యప్ర ♦ కారసరణి.

గీ. అయిన మీబుద్ధిబలముచే ♦ నరయవలయుఁ, నిఖిలగుణవతి సీమంతి ♦ నీకుమారి
కెనయనఁగఁ జాలినట్టి రా ♦ జేంద్రతనయుఁ, వలయగిరిమధ్యధారుణీ ♦ వలయమునను.

వ. అయిన సచివశేఖరు శేముషీవైశద్యవిద్యాప్రదీప్తులైన తదీయాప్తులందఱుం బలు తెఱంగుల
విచారించి యేకమత్యంబున నిట్లనిరి.

గీ. ఒకగుణము గల్గియుండ వే ♦ ఱొకటి వెలితి, గాక సకలగుణాధిక ♦ గౌరవమునఁ
గలిగి నీకన్యకెనయైన ♦ ఘనుఁడొకండు, దొరకెనతఁ డెంచ నించుని ♦ లునిసుతుండు.

ఉ. రంగదభంగకీర్తి నల ♦ రాజతనూభవుఁ డింద్రసేనుఁ డా
పంగరరంగసాహసవి ♦ శాలుఁడుం బ్రియనందనుండు చం
ద్రాంగదుఁ డంగనాజనన ♦ వాంగజమూర్తి నిజాంతరంగ శే
షాంగమహోగ్రవైరినిచ ♦ యాంగదుఁ డెన్నఁ దగున్ ధరాస్థలిన్.

ఆ.వె. రత్నజాతులెల్ల ♦ రత్నాకరమునందు, నిలిపినట్టి కర్త ♦ కలిమి నేమి
జగములందు గల్గు ♦ సుగుణంబులన్నియు, నతనియందె నిల్పె ♦ నబ్జసూతి.

ఉ. దానపరాయణుండు ప్రమ ♦ దానవపంచశరుండు శాంభవ
ధ్యానవిధూతకల్మషుఁడు ♦ దర్పితశాత్రవగర్వభంజనుం
డానతరక్షణక్షమద ♦ యాపరిపూర్ణకటాక్షవీక్షణుం
డానృపసూతి నీసుతకు ♦ నర్హవరుండు ధరావతాగ్రిణీ.

గీ. లలితగతి మీఱు నెలకువె ♦ న్నెలకుఁ బోలె, వికసితంబైన విరికిఁ దా ♦ విరికిని బోలె
ధీసుఁడగు నింద్రసేనకు ♦ మారమణికి, నీసుతకు నర్హయోగంబు ♦ నిశ్చయంబు.

చ. అనుటయుఁ జిత్రవర్మ మను ♦ జాగ్రణి యాహితలోకవాక్యముం
దనహృదయంబు నేకగతి ♦ దారసిలం గడునుబ్బు నబ్బరం
బును నగుమోము దమ్మిఁ జిగి ♦ పొల్పు నిజంబుగఁ జెల్ప వారికే
ల్లనియె ననూనవారిదన ♦ వాతపధీరవరేణ్యవైఖరిన్.

గీ. అతులమతిలీల మీఱు మీ ♦ రన్న పలుకు, నస్మదాశయగతియు నై ♦ క్యంబు జెందె
నరయసిడి పార్వతీయుమనో ♦ హరుననుగ్ర, హంబు తెరఁగిం తెకానియ ♦ న్యంబుగాదు.

వ. అదికావున నట్లు సేయందగుఁ దగినవారలం బాఁబాలు మహీభర్త సన్నిధికిఁ బనుప వలయునని సిద్ధాంతీకరించె నంతకమున్న సమున్నత తేజోవిరాజమానుండగు నింద్ర సేనకుమారు నాకారలీలావిశేషం బశేషంబు నభ్యాగతజనులవలనఁ గర్ణానందంబుగా విని సీమంతినీకన్యయు దైవానుకూలంబున నమ్మహారాజనందనునియందు యమందా నురాగంబు వహించె నట్టియెడ.

వనమయూరము. అంతటవసంతము ను ♦ రంతవిరహాంత
స్స్వాంతబహుచిత్తజవ ♦ సంతతిఁ గృతాంత
ప్రాంతవనికాంతరని ♦ రంతరలతాంతా
సంతశరకంతుజయ ♦ వంతము జెలంగెన్.

సీ. అతిజీర్ణపర్ణసం ♦ హతులకన్నను మున్న, రమణీనియుక్తధై ♦ ర్యములు జాఱె
బహుపల్లవాంకుర ♦ పటలికన్నను మున్నె, దరుణి చిత్తములహ ♦ ర్షములు వొడమె

స [illegible] కిలి రా ♦ నముల కన్నను [illegible], [illegible] ♦ [illegible]
[illegible] ♦ న్న తులకన్నననున్న, భాను నిపక్రియ [illegible] ♦ [illegible]
ప్రకటిత [illegible] సభాసుర ♦ ప్రసవజాల, [illegible] మగంధ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible], నళినగంధ [illegible] ♦ [illegible].

సీ. [illegible] ♦ [illegible] దిగిలా, [illegible] ♦ [illegible]
[illegible] ♦ మరపురీ [illegible], [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
నమిత మగంధపూ ♦ [illegible], [illegible] ♦ [illegible]
నంచిత [illegible] మలక్ష్మిని ♦ [illegible], [illegible] ♦ [illegible]
సకలభువన [illegible] నంద ♦ జనకుడైన, మా [illegible] ♦ [illegible]

సీ. సకలనియోగినీ ♦ జనబృందముల [illegible], [illegible] ♦ [illegible]
[illegible] జాలసముదయ ♦ త్సుపురందర [illegible], [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] కీర్తి, [illegible] ♦ [illegible]
మునిమానసజ్ఞాన ♦ [illegible], [illegible] ♦ [illegible]
నాతతము [illegible] నది ♦ [illegible], [illegible] ♦ [illegible]
నఖిలబుధజాలసామంతు ♦ [illegible], [illegible] ♦ [illegible]

సీ. చండప్రమాణకో ♦ దండప్రతాపపా, [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible], ప్రకటిత [illegible] ♦ [illegible]
మాధవస్వామిప ♦ మానీత వనరమా, ధృతనీలరత్నసం ♦ [illegible]
జాతితమా జాత ♦ సౌభాగ్యనిర్గళా(గంధ), కృష్ణమిత [illegible] ♦ [illegible]
నఖిలదంపతిమానసా ♦ న్యోన్యనిబిడ, బంధకరణాభిలాషనం ♦ [illegible]
ఘ వరచిత నీలపట్టర ♦ జ్ఞాపు లనంగ, భ్రమరపంక్తు లుదగ్రసం ♦ [illegible].

సీ. విస్ఫురసమరేణు ♦ విసరకైతవముచే, [illegible] ♦ [illegible]
రసలాలసాయత్త ♦ భసలకైతవముచేఁ, [illegible] ♦ [illegible]
కలకంఠకులకుహూ ♦ కారకైతవముచే, రమణీయ [illegible] ♦ [illegible]
[illegible] కిసలయ ♦ [illegible] కైతవముచే, లలితకాషాయముచే ♦ [illegible]
చైత్రనామకదేశిక ♦ చక్రవర్తి, వృద్ధతరులకు నతికృపా ♦ [illegible]
జిగిదగి [illegible] యొకవింత ♦ [illegible], [illegible] ♦ [illegible]

చ. సొగసవసంతగాయకుఁడు ♦ చాయగతిన్ గలకంఠగీతవి
స్ఫురణముఁజూప్రభో సుప్రల ♦ ఖోద్భటవసంబున నెల్ల పల్లవో
త్కరములయందు రాగములు ♦ గన్పడఁజేయుచు మాటిమాటికిన్
వనమును నోనికాయముల ♦ కుంగదయించె రసాతిరేకమున్.

చ. సలలితచాతురిం దగుచు ♦ సంతతకావ్యవిస్తరణము మత్తకో
కిలము ఖన్యత్వైఖరులు ♦ గని జనకర్ణసుఖప్రదంబుగా
పలుకఁగఁజేసి భాతులను ♦ విస్ఫురణంబు ఘటింపలేమిఁ దాఁ
జలితులనైకవంబునన ♦ వాపయుతంబు వహించెనంతయున్.

ఉ. అమ్మునిపుంగవ(సమ్మునిస్మ ♦ యంబు)1 నృపాలతనూజుఁ దాల్పఁ బ్రో
జ్జృమ్మితనిద్రమున్నిదుఁ ♦ దంచునిరంతరము వినూత్నమైన రా
గమ్మును వారిరాశివలెఁ ♦ గని బరిపూర్ణవిభూరుదమోపమా
సమ్మగ నెంతుదంతనవ ♦ సమ్మగుచింత నితాంతరాంతమున్.

ఉ. అన్నృపనాథశేఖరుఁడు ♦ దాతతరూపవిలాస మిప్పుడున్
గన్నులఁ గట్టినట్లు మదిఁ ♦ గన్పడ వ్రాసినయట్లు చాలనా
సన్నతిఁ గన్నయట్లు తను ♦ సంగతిఁ గాంచినయట్లు గాత్రసం
పన్నతనున్న చిత్రజుఁడ ♦ చేయనుఁ గాఁదనమాయఁ బన్నఁగన్.

చ. పిలిచినఁ బల్కనోర్కుఁడయు ♦ చిల్వరయున్నను బల్కుసుల్కుతోఁ
జెలుకలయుటం దుసందరుచ ♦ చిందును బద్యములంచయందు రా
చిలుకను నెన్నడల్ గయుప్రఁ ♦ జేరఁ రత్నపుబొమ్మఁ బిల్చి నె
చ్చెలియని నెచ్చెలిన్ గదియఁ ♦ జేరదు కృత్రిమపుత్రికామణిన్.

ఉ. వీణియ కేలఁ బూన ననఁ ♦ బెంబడిఁ బూనినఁ గాని తద్గుణ
క్వాణము సేయఁగైకొనదు ♦ గైకొనినన్ శ్రుతిరాగశీలవి
న్నాణము లేమియున్ గనదు ♦ నాటికి నాఁటికిఁ బంచబాణుఁ డ
క్షీణశరాలి నాటు తన ♦ చిత్తము మెత్తఁగఁ జేయుచుండఁగన్.

ఉ. సంగతదృష్టిఁ దక్కె గెలువఁ ♦ జాలిన చంద్రకిరీటి నందమున్
సంగవిలాసవైభవస ♦ మగ్రతచేఁ దను గెల్చినట్టి చం
ద్రాంగదునందు నేఁడునన ♦ యంబును జేరివహించె నంచు న
య్యంగజుఁడగ్గలో యనఁగ ♦ సంగనఁజాలఁ గలంగఁజేయఁగన్.

1 మార్గముదమ్మున్పబాల (మూలము)

సీ. బాష్పంబు వర్షరూ ♦ పము వహించుటెకాక, ఘటికలన్నియునట్లు ♦ కానసరయ్యె
శుభములన్నియు మహా ♦ శుభములౌటయెకాక, యఖిలాషసంతతు ♦ లట్లయయ్యెఁ
గ్రీడలన్నియు విషా ♦ కృతివహించుటెకాక, ధైర్యంబు నటువంటి ♦ దారవిూరెఁ
వనజారిరుచులు దా ♦ వంబులౌటయెకాక, ప్రాసాదములునట్టి ♦ పగిది నుండె
నో టిపగపూని దానివే ♦ ఆకటికూడి, కలికిచిత్తంబు మిపులంజీ ♦ కాకుపడగె
నతనుదేవతప్రాతికూ ♦ ల్యంబునొంద, నన్నియునుబ్రతికూలంబు ♦ లగుటయునుదే.

చ. తరుణి యుమామహేశ్వరుని ♦ దన్ నెలకొల్పెడువేళ వారిం
ద్దతిమకుటాంచలంబుల సు ♦ ధాకరరేఖలు రెండుగూడి త
త్పరమదయాసుధారసము ♦ పైకొన నిండునటంచు నాత్మలోఁ
దరలతఁ గాంచురాకలకుఁ ♦ దాలఁగలేమివసించునేటికిన్.

సీ. మలయమారుతపాత ♦ కలనచేఁ జలయింప, నతిమేను లతయౌట ♦ సత్యమయ్యె
నింద్యకాకలఁ జెంది ♦ కందుసుందరిమొగం, బరవిందమౌట య ♦ థార్థమయ్యె
అలవసంతునిచేత ♦ నలయుంగ నెలఁతయు, త్తమజాతి యనుమాట ♦ తథ్యమయ్యె
నలులకైయలుగంగ ♦ నబలచంపకగంధి, యన్న ప్రసిద్ధి సి ♦ ద్ధాంతమయ్యె
మదనుబలనుఃఖ పలుమాఱు ♦ నుచ్చరింపఁ, బణఁతిసౌందర్యలీల వి ♦ స్పష్టమయ్యెఁ
బరులు గావించునపకృతుల్ ♦ పరమపుణ్య, కరులకును భద్రకరములు ♦ గాకయున్నె.

సీ. తెల్పులెచ్చటఁగన్నఁ ♦ బొలుపుమీఱ వితంద్ర, చంద్రాశ్రపములంచు ♦ సంశయించుఁ
నలుపెందుఁజూచినఁ ♦ జలితాలికులసమా, కులకోకిలములందుఁ ♦ గలఁకఁ గాంచు
నెఱుపులెచ్చోటని ♦ రీక్షించినఁబ్రఫుల్ల, పల్లవోత్కరమందుఁ ♦ బరిహరించుఁ
బచ్చలెచ్చటనేత్ర ♦ పథము జెందినను సం, చారకీరములంచు ♦ సంచలించుఁ
బద్మభవుకల్పితంబౌప్ర ♦ పంచమెల్ల, మదనబలరూపమేయుందు ♦ మదిఁదలంచు
నెనయు నెడలేనివిరహాబ్ధి ♦ నీఁదువేళఁ, బద్మలోచన యతిశయ ♦ భ్రాంతిఁ జెందె.

ఉ. ఆకలకంఠి యాకరణి ♦ నంగజసాయకజాలబాధిత
వ్యాకులచిత్త యయ్యును ని ♦ రాకులతం శశికఁరపాదసే
వాకలనంబు శీతకర ♦ పాదమహావ్రతరాజచర్యయుం
గైకొనియుండె నాత్మ నధి ♦ కంబగు భక్తిభరంబుమీఱఁగన్.

వ. అంత.

మ. ఒకపద్మాకరతీరభూమి నొకలీ ♦ లోద్యానమధ్యంబునం
దొకచంద్రోపలసౌధసీమ నొకర ♦ త్నోన్నదగ్రపీఠంబుపై

నొక రాకానిశావేళయందు నొకకీ ♦ రోచ్చారసల్లాప నా
నొక సంగీతకళానిరూఢి నొకరా ♦ గోద్యుక్తి వాటింపఁగన్.

గీ. ఎందునంతంతకును బల్ల ♦ వించు మోహ, మించుక యనాపరాకుద్ద ♦ మించుఁ బ్రేమ
మించు తనమానసంబు ధ ♦ రించుగతి న, లంచుతతి నైందరి సేనిఁ ద ♦ లంచుచుండె.

మ. శశికాంతంబులరీతి సర్వవిరహి ♦ స్వాంతంబులుం నీరుగాఁ
గృశపద్మాకరలక్ష్మి వైఖరివిరో ♦ గిశ్రేణి భిల్లఁగా
దశదిగ్వ్యాపినియైన దర్పకయశో ♦ ధారార్ధలీల న్
శశిబింబంబు వితంద్ర చంద్రికమహో ♦ సాంద్రాకృతిన్ మీఱఁగన్.

ఉ. కుందములందు నందముగఁ ♦ గ్రుమ్మరి ముమ్మరమైన కమ్మతా
విందులకించు చెందొవల ♦ విందులకుం గడుమెచ్చి యచ్చటం
జెందులఁ ద్రొక్కి (తొక్కి) సర ♦ సీపరిశీలన మాచరించి యా
గంధపుఁగొండ దెమ్మరలు ♦ గ్రమ్మఁగ నమ్మలికం బొనర్చుచున్.

సీ. చెలకువిలుకాని బలుకాని ♦ కెలుకుటంబ, కములు తనయంగములు సురం ♦ గములు చేసి
మానధనమెల్ల హరియింప ♦ మగుడలేక, మనసు గడుఁ జెదరిక మంత ♦ మందయాన.

గీ. గుట్టు చెదరంగ ధైర్యంబు ♦ బట్టు వదల, వ్రీడతోఁ గూడి మానంబు ♦ నోడిపోవ
శాంతియును జెంద మనసువి ♦ భ్రాంతినొందఁ, గాంతయుట్లను దుర్దశా ♦ క్రాంతయగుచు

క. ఔలయించు కైదువదొర, యులయించుం జెలువింట ♦ నదరంటంగా
నలిగితముఁ గలిగించఁగ, నలిగితము దామ శుకపి ♦ కాళికరంబుల్.

ఉ. గ్రక్కునఁ గన్నచో విషముఁ ♦ గ్రక్కు నలిప్రకరంబు చంద్రులో
దక్కులు మీనికిన్ గడుఁజా ♦ దక్కులు నిక్కముగాఁగ నక్కటా
చెక్కు సమయ్యెఁ బంచశరు ♦ చక్కసమానత రెండు లేక యీ
చిక్కునకెల్ల నామనసు ♦ చిక్కి నహాయెఁక నేమిసేయుదున్.

ఉ. పువ్వులదవ్వులం నిలువ ♦ భూరిశరంబులు చేరఁ బోయినం
జవ్వపుఛాయలారయ న ♦ మందదళంబులు మేను సోఁకినన్
నవ్వులు గావు నాయెదని ♦ నమ్మఁగరాదిఁక నేమిసేయుదో
యవ్వలదాఁజాడ కాండములు ♦ నవ్వలరాజు దచిప్రకాండముల్.

గీ. అనుచుఁ బూర్ణేందువదన యా ♦ యదన మదన, శరములకుఁ జంద్రకరసము ♦ త్కరశి
[ములకును

---

1 టందగముఖ (మూలము) 2 యధా మూలము.

గరము పాటీరమారుతాం ◆ కురములకును, గాక పెనుగాఁకతోడఁజి ◆ కాకునొందె.

ఉ. వాడినమోముతీరు బల ◆ వంతపుఁగంతుని వింతదాడిచే
నోడినయట్టిభీరమును ◆ నోరిమితున్నదిలేక క్రీడతో
వాడినకెందమందమును ◆ సంగసకుం గనసైన సంతలోఁ
దోడిసఖీమణుల్ కలఁక ◆ తోఁజెఱఁగందిన మానసంబులన్.

గీ. అంపఱుగూడి యిటియేమి ◆ సుందరాంగి, చందమొక వింతయైనదా ◆ చందమామ
యల్లి సురభిళ్లములుకాఁకఁ ◆ జెల్లుఁదల్ల, డిల్లుట నిజంబటంచు భీ ◆ తిల్లిరంత.

సీ. జడిగొన్న పూఁదేనె ◆ చదిసినతేమావి, చివురులు సెజ్జగాఁ ◆ జేసెనొకతె
పెనుహిమసీటతోఁ ◆ గిరచల్వగలకల్వ, విరులప్పయిని నిండ ◆ నెఱపెనొకతె
పుష్పాడి పచ్చక ◆ ప్పురముతోడను గూర్చి, తెఱచుగా సామీఁదఁ ◆ బఱపెనొకతె
నెలఱాలనీటితోఁ ◆ గలిపిన పన్నీరు, పిల్లుదట్టఁగ నందుఁ ◆ జల్లెనొకతె
తళుకువెన్నెలలోఁగల ◆ జెళుకుగులుకు, కలిగిజిగిసన్న వలిపంపు ◆ వలువఁగట్టి
వలపువలవఁ గెంగేలు ◆ బలిమిఁబట్టి, చెలువఁజెలువైన పాన్పునఁ ◆ జేర్చెనొకతె.

సీ. పగడాలు కర్పూర ◆ సారంబుఁగలిపిన, మృదుచందనము మేన ◆ మెత్తిమెత్తి
కలువపూఁదేనెతోఁ ◆ గలసిన పన్నీరు, సారెసారెకు మీఁదఁ ◆ జల్లిచల్లి
సరసలామజ్జక ◆ సముదాయకృతతాళ, వృంతజాలములచే ◆ విసరివిసరి
సద్వస్సమానీత ◆ జలజనాళంబులు, వరహారలతలుగా ◆ వైచివైచి
మఱియుబహుయత్నములుపూని ◆ మానవతులు, చాలశైత్యోపచారముల్ ◆ సంఘటింప
నంతకంతకు మదనబా ◆ ణానలమునఁ, గాంతమృదులాంగలత యతి ◆ క్లాంతయయ్యె.

సీ. ఘనసాంద్రగతి నలం ◆ డిన చందనపుగంధ, మూష్మయుక్తంబుగా ◆ నుడుకజొచ్చె
సెజ్జగాఁగూర్చిన ◆ చిగురులన్నియుఁ జెడి, యతివిమర్దనతఁ జూ ◆ ర్ణితములయ్యె
నచిరోపనీతంబు ◆ లయిన పంకజనాళ, హారవల్లులు దప్పించి ◆ నట్లయుండె
హిమవారిగలిపి సాం ◆ ద్రములుగాఁ జిలికించి, నట్టిపన్నీరదృ ◆ శ్యత వహించెఁ
జలువపనులెల్ల నీరీతి ◆ సలుపుచున్న, సతుల కరపల్లవంబుల ◆ చాయగలఁగె
నసమశరపావకక్రాంత ◆ యైన యట్టి, సుందరీమణి తనువల్లి ◆ సోఁకినంత.

వ. ఇవ్విధంబున.

చ. వనితకునంతనంత బల ◆ వంతపువెట్టల మేననెత్తుకొ
న్నను జెలికత్తెలెల్ల రతి ◆ నాయకసాయకతాపమంతయున్

మున శిశిరోపచారముల ♦ మానుపఁబూనుటయెల్ల నెన్నఁగా
ననలము నాజ్యధారఁ దగ ♦ నార్పఁదలంచు ప్రకారమయ్యెడిన్.

క. యిందుఁడుఁ గర్త మరుండడ, యిందుసురభిమందపవను ♦ లీతనికిఁ జెలుల్
సుందరి నూరక యందఱుఁ, గుందించెదరనుచు మివులఁ ♦ గుపితాత్మకవై

సీ. ద్విజరాజమౌళిపైఁ ♦ దివిరి నిశాకరుం, బడిద మొత్తిన పాత ♦ కాత్ముఁ డొకఁడు
తనసహోదరి యింటి ♦ ఘనతరశ్రీయెల్లఁ, గొని ప్రకాశము నొందు ♦ క్రూరుఁ డొకఁడు
విదితవనప్రియు ♦ ద్విజరాజి వంచనా, క్రాంతగాఁ జేసిన ♦ ఖలుఁ డొకండు
మొదలనావాహ్య నెదిరి ♦ పాంథులకప, కారంబు సేయుచు ♦ క్రూరి యొకఁడు
మదనకుము దాప్త మధుమాస ♦ మందపవన, సంజ్ఞఁ గలవీరు పరమదు ♦ ష్కర్మరతులు
భూరివిరహానలంబు చేఁ ♦ బొదువఁబడిన, సఖులఁ గలఁచుట కొకయింత ♦ సంశయంబె.

క. తనుజాతుఁడవై మన్మథ, దనుజాతునిరీతి సలుపఁ ♦ దగునే సతులన్
దనుజాతమైన రోగము, తనుధారులకలఁచు నదియుఁ ♦ దథ్యంబు సుమీ.

సీ. చపల(తా)పాళప ♦ కుసుమ్మగు నీయశ్వ, (మ పు)రూపము నీశ ♦ తాంగకంబు
భువనాఘదరణవి ♦ స్ఫూర్తి నీదుపతాక, బహువిజన్మగతి నీ ♦ సహచరుండు
మధుపానసముదితో ♦ న్మాదంబు నీనారి, ఘనరజోయుతము నీ ♦ కార్ముకంబు
నియతవైషమ్య(మూ ♦ నిన) సాయకంబులు, పంచమాన్వితము నీ ♦ బంట్లు మాఁకఁ
భావసంభవ యిటువంటి ♦ పరికరంబు, గుణసమగ్రంబుగా నేర్చి ♦ కూర్చికొన్న
నీకు నీకుటిలాలకా ♦ నీకములకు, నార్తిఁ గావించు పనియేమి ♦ యబ్బురంబు.

గీ. మదనయెద సోకినంత నే ♦ మనుజతతుల, మతులు వేఁదుఱు ప్రుట్టించు ♦ మదన మనకు
నీకు నొకపేరు గల్పించె ♦ నిఖిలదిశల, నట్టిదవు నెప్పు వర్ణనీ ♦ యంబుగాదె.

క. కాంతారచాపుఁ డౌతఁడు, కాంతారాజిం గలంచెఁ ♦ గాక వసంతు
సంతానములకు నేటికి, సంతాపము జేసెదవుర ♦ సంతానీవున్.

ఉ. మత్తిలి రోవపంత పలు ♦ మాన్నులుమానుగఁ దావకీనదు
ర్వృత్తిరయిటుగా నెకరణి ♦ వేఁగుటు గాంచినఁ గాంచెఁ గాక యా
యుత్తమజాతి వృత్తముస ♦ మున్నటి బూయక కాయ కెంతయున్
రిత్తలయియుండె నీగుణగ ♦ రిష్టత యెల్లనుఁ జాటి చెప్పెదే.

౧౦. అత్యంతతాపస ♦ మన్వితంబై రిక్త, సరసులతోడ గ్రీ ♦ ష్మంబు నిలిచె
వనవృత్తి యే ప్రొద్దుఁ ♦ గనికమలోల్లాస, విరహితంబై వర్ష ♦ వేళ యుండె

జీవనాల్పతచేఁ గృ ♦ శించిన వాహినీ, సముదయంబుల శర ♦ త్సమయము మత్త
గళితమిత్రోన్నతిని ♦ కలుషమై ప్రతిభనా, కాంతికార్యంబు హే ♦ మంతమందె
మిన్నులజడమయ్యె శిశిరంబు ♦ మేలుమేలు, తేజమున నీవు వకేఁరు ♦ రాజువైన
యంత నీ వంతకాంతాజ ♦ నాంతరంగ, కృంతనము నేయుచుంటి నీ ♦ కెంత భరము.

ఉ. మాధవుఁడీ ధరన్ మును స ♦ మస్తఫలాశిదయంబుఁ గూల్పఁగా
బాధ యణంగి లోకములు ♦ బ్రిస్ఫుటసమ్మదవృత్తిఁ గాంచె నీ
మాధవుఁ డాదరంబున స ♦ మస్తఫలాశిదయంబుఁ బెంపఁగా
బాధ జనింపదే భువన ♦ పంక్తులకెల్లను వేయు నేటికిన్.

ఆ.వె. మధుమాధవుఁడును ♦ మాత్సర్యమొనరింప, జగములెల్ల నిలిచె ♦ శంకలేక
మనుజతతికి నేటి ♦ మధుమాధవైక్యంబు, నియతి వైపరీత్య ♦ నిరతిగాదె.

క. అమనికామనిగానీ, కామునికామన్న యుడుకు ♦ గానీ చలివై
నేమంబునం గినిసెదు నీ, వే మతిమఁజాయలయ్యె ♦ వీయెడఁ జంద్రా.

చ. జలజముగాదు నెమ్మొగము ♦ చక్రయుగంబిదిగాదు రోరుహం
బులయుగళంబు శాత్రవుల ♦ బొందొనరించె నటంచుఁ గాంచి చం
చలనయనం గలంచుటకు ♦ సారెఁ దలంచెద వింత యేటికిన్
దొలఁగుతొలంగు మిచ్చటఁ బ్ర ♦ దోషవిజృంభితమోనిశాకరా.

చ. గురుతరయుక్తిచేఁ బ్రియులఁ ♦ గూడిన వీడిన వారిచెంతలం
గురియుటకేసుధారసము ♦ ఘోరవిషంబును రెండుఁ గూర్చి యా
సరసిజసూతి నీతనువు ♦ సల్పినవాఁడు మృగాంక కానిచో
నిరవుగఁ జెల్పునల్పులవి ♦ యేటికి నీయెడఁ గానఁబుట్టెడిన్.

ఆ.వె. గరళమూర్తివౌటఁ ♦ గాంతాజనంబుఁ, గలఁచెదవు కల్ల ♦ గాదు చంద్ర
అమృతమూర్తివైన ♦ నమృతాంధసులు నిన్ను, నొసఁగి మఁగుడ నుద్భ ♦ వింతువేల.

గీ. పద్మినీజాతి లక్షణ ♦ ప్రౌఢఁ గాంచి, విధుమధులు కాంతఁ గలఁగించు ♦ విధము గద్దె
బాళినై యుండి మలయాద్రి ♦ పవన నీవు, కలికి నలయింప నేల ని ♦ ష్కారణంబు.

సీ. దివిజాతిం దయం గల్గి ♦ భువనభీకరుఁడైన, శిఖికి నిత్యముఁ బ్రాణ ♦ సఖుఁడ వౌట
దశదిశల్ గలుగ నం ♦ తకనిరంతరనివాసం, తదిశాంతవిహారకో ♦ త్సాహి వౌట
ప్రాణులెల్లెడఁ గల్గఁ ♦ బ్రత్యగ్రగిరులోగ్ర, జంతుసంతతికి భో ♦ జనమ వౌట
వివిధసూరులు గల్గ ♦ భువనోపకారవి, స్ఫురితమౌజలదంబుఁ ♦ బోనడఁచుట

యాదిగా మీఱుసిరితు ♦ లరసి చూడ, మందపవనకిశోరి యా ♦ మందగమన
యందుఁ గినుకం దుమురితెంపుఁ ♦ గందువొందు, చఁది మెఱుఁగుఁ యైశ్వర్య ♦ చర్య యౌనె.

గీ. చలువపెద చల్లు కల్లని ♦ చ్చలువహించి, యానినాఁడన్ను వేఁడిగ ♦ ర్భాంతరమున
భవనుదరసంభవుండైన ♦ పావకుండు, మాకు నెఱిఁగి చుచున్నాఁడు ♦ మందపవన.

ఉ. చందనకోటరాంతరని ♦ శాంతములందునె సంచరించి యా
యిందువతంసు హారముల ♦ హీనవిషంబుల మీఱు క్రూరపుం
జంద మమందబుద్ధిబల ♦ సంయుతులౌ హరియైనర్చితేని యున్
మందపవీరఁ నిన్నుఁ బలు ♦ మారు మెసంగిన దోసమెయ్యెడిన్.

మ. మలయవ్యాప్తిఁ జెలంగి యీవిరహులం ♦ మర్దించుటేకాక య
మ్మలయవ్యాప్తి నెనీ వశేషభువనో ♦ న్మాదంబుఁ గావింపఁగాఁ
గల వింకమ్మలయానిలంబ మిపులం ♦ గారుణ్యహైన్యంబుచేఁ
జెలియుంజాలిరె యేతదర్థము మహా ♦ ధీమంతులౌ వారలున్.

క. అనికాంతికంతకంటకుఁ, దనువల్లికయందు నతను ♦ తాపభరమునం
జనితముగఁ జకితమృగలో, చనలందఱుఁ గూడి యధిక ♦ చకితాత్మకలై.

ఉ. వేలుపులం గనుంగొని ప్ర ♦ వీణతచే నతియాదరింపు చు
ద్వేలదయావిలాసమున ♦ వేఁడిన యర్థము లెల్ల నియ్యఁగాఁ
జాలుదురింతె గాక మతి ♦ చాలక నిందయొనర్చి బాలకున్
జాలియ చాలఁ గూర్చితిమి ♦ చాలునికిన్ నుతిసేయఁ గాఁదగున్.

గీ. ఆనతాఖిలజనతాభి ♦ లార్థజాల, దాయకాయ రతిప్రాణ ♦ దాయకాయ
ముఖ్యయోగిసమూహవి ♦ మోహసంవి, ధాయకాయ నమఃపంచ ♦ సాయకాయ.

సీ. ఇంద్రియంబుల నేల ♦ యేలఁజాలు విపర్థ, మానచాంచల్యమా ♦ మానవంబు
మాధురీధుర నేలఁ ♦ మలయుఁబర్వంగ్రహ్యా, తారూఢిఁ గన్న కాం ♦ తాకరంబు
నిరతమిందిరకు మం ♦ దిర మేలయగుఁబంక, జాతస్వరూపత ♦ సరసిజంబు
ధర జగత్ప్రాణమై ♦ పరఁగు నేల ప్రభంజ, నారూఢిఁ గలమంద ♦ మారుతంబు

హృదయసంభవ నీపుట్టి ♦ నిల్లువిల్లు, కాండమురధపరికాండము ♦ గాక యున్న
నున్నతి లభించకున్నె నీ ♦ వున్నచోటఁ, గన్నె భాగ్యంబు చిన్నెలీ ♦ కరణిఁ గాక.

ఉ. గౌరిపయిం బురారికిన ♦ ఖండితరాగభరంబుఁ బూనె నీ
సేరుపు మాపఁగాఁగద జ ♦ నించినదానముఁ డాపరితాపవి

స్తారకుఁ డుగ్రతారకుఁ డి ◆ దారకుఁడై కనుపట్టె నంతకుం
గారణమీవ నీవలనఁ ◆ గా జగముల్మనియెన్మనోభవా.

సీ. కరికుంభముల యానఁ ◆ గదిసికాంతాజన, స్తనకుంభముల యానఁ ◆ దరము లేదు
జిగికెంపుగమికోర్కెఁ ◆ దెగడి నెచ్చెలుల, కెమ్మోవికెంపుల కోర్కెఁ ◆ ద్రావ లేదు
భూమిపైఁ గామంబు ◆ పోఁదోలి బాలికా, కటిభూమికామంబు ◆ గప్ప లేదు
వసనాభిలాషంబు ◆ వదలికాంతానంత, వసనాభిలాషంబు ◆ వంప లేదు
కలుములకు రోసియైనను ◆ కంజముఖులు, చెలువములకు రోయరీ పాత్రిణి ◆ కులములన్న
సరిదిహారి తీవ్రతురగ నీ ◆ యంబకముల, గములనగు భంగములప్రసం ◆ గములఁగావె.

క. వరబుధగణసామంతా, చిరబాంధవపరిచయాను ◆ స్మృతరతికాంతా
పరితోషితవిపినాంతా, సరసాకృతిగుణనిశాంత ◆ శరణము వసంతా.

ఆ. వె. సురభివీవు సర్వ ◆ సుజనార్థసందోహ
దోహనంబు నీకు ◆ దొడ్డతనమె
మాధవుండ వీవు ◆ మహి యెల్ల రక్షించు
నాదరంబు నీకు ◆ నబ్బుదంబె.

సీ. కిసలయోత్కరసము ◆ ల్లసనకారివి నీవు, కిసలయాధర యీస ◆ ఖీలలామ
సమదాళిసముదయ ◆ ప్రమదకారివి నీవు, సమదాళిచికుర యీ ◆ చంచలాక్షి
సుమజాలవికసన ◆ స్ఫురణకారివి నీవు, సుమకోమలాంగి యీ ◆ కమలగంధి
మేదురపికకుహూ ◆ నాదకారివి నీవు, పికవాణి యీ చంద్ర ◆ బింబవదన
యంగనకు నీకు నిన్నిటి ◆ యైన బాంధవమ్ము చెలువమ్ము వమ్ముగ ◆ మున్మరంపు
టలజడి రొనర్ప నేర్పుచే ◆ నాననేల, యారకీవింత నీవింత ◆ రోవసంత.

పంచచామర. రసాలముఖ్యసాలరాజి ◆ రాజిలంగఁ జేయు ను
ప్రసన్నమూర్తి యెల్లమౌని ◆ పద్మపాణి చెంతనీ
వసహ్యవృత్తిఁ దాల్ప నేల ◆ యా దయాలవాలమౌ
వసంత నీవు సంతసించి ◆ వారిజాక్షిఁ బ్రోవుమీ.

సీ. సముదితానంతసం ◆ తమసదంతావళ, హింసావిలాసమ్ము ◆ గొంటి చంద్ర
1 యమరాశనార్థము ◆ నాయాసపరిహారీ, సత్కళాసముదాయ ◆ సాంద్ర చంద్ర
తరణికరగ్లాన ◆ ధరణీసౌఖ్యావహా, చ్ఛత్సుధాకరణని ◆ స్సాంద్ర చంద్ర
నిజచంద్రికాసము ◆ న్మేషవిశేషప్ర, సారనిర్జితసస్య ◆ చంద్ర చంద్ర

1 యమరాశాసాయము ◆ నా (మూలము)

సకలజగదేకకల్యాణ ♦ జనకపదస్థ, మందిరాసోదరస్వసా ♦ మర్ధ్యాగచిత
బంధురస్యాలభావసం ♦ బంధవర్ధనరత, సంతోషితోపేంద్ర ♦ శరణాః చంద్ర.

చ. అమృతపయోధియందుదయ ♦ మందిన యుత్తమవృత్తి గాకయో
యమృతమయాఖ్య లోకనిక ♦ రావనపావనసత్క్రియామృతం
బమితముగా వహించిన ము ♦ రాసురవైరిమనంబునందు జ
న్మము గనినట్టినీకుఁ దగు ♦ నామృగనేత్రలనింత సేయఁగన్.

క. వందేశ్వామ్మలయాచల, కందరచరదమరయువతి ♦ కచనిచయాంతా
మందేతరపరిమళభర, మందారాంతరవిహార ♦ మలయసమీరా.

పంచచామర. అమంద 1 చందనాద్రికాన ♦ నాంతసాంగసౌరభా
ద్గమంబుఁ గందునన్న యట్టి ♦ గట్టి యాస మీఱిన
సమీర దోషమీరతీశ ♦ సాయకానుసారతం
గుమారి దైన్యవార్ధిముంచు ♦ కోపముంచు టారయన్.

గీ. ప్రాణమును నీవు ప్రాణిసం ♦ త్రాణకరణ, జీవనము నీవ జీవన ♦ శ్రీకినధిక
పావనము నీవ యీజగ ♦ త్పంక్తి కాని, కారణము నీవ వివరింప ♦ గంధవాహ.

గీ. యీవు సారంగయానుండ ♦ వెంచి చూడ, రాజముఖియును మత్తసా ♦ రంగయాన
గంధవహ యిట్లభేదంబు ♦ గలుగుచుండ, నీవు చలియింపఁ జలియించు ♦ నీరజాక్షి.

ఆ. వె. అనుచు వనితలెల్ల ♦ నబలామనోభవ
గ్లాని మానుకొలుపఁ ♦ బూనియిట్టుల
మదనసురభిదండ్రి ♦ మలయమారుతములఁ
జేరి ప్రార్థనంబు ♦ సేయుచుంత.

క. అనృపకన్యకమదిఁ గా, మానలమొకయింత శాంత ♦ మగునట్లు గనన్
మానవతులెల్ల నతిశయ, తానందము వొందుచుండి ♦ రాసమయమునన్.

శా. ఫాలాభీలవిలోచనాంతరశిఖ ♦ ప్రవ్యక్తకీలావళీ
హేలా నిర్జితపంచసాయక సుతా ♦ ధీశాదిసంసేవితా
ప్రాలేయాద్రిసుతాపయోధరతటీ ♦ పాటీరపంకాంకిత
శ్రీలాలిత్యమహాభుజాంతర ముని ♦ శ్రేణీమనోభావితా.

క. శరణాగతభరణ సుధా, శరణాంకిత దుర్జయోగ్ర ♦ సామజదైత్య
స్ఫురణహర శూలసాధన, భరణా భుజగాధినాథ ♦ పాదాభరణా.

---

1 చంద్రిసదృశా.

స్రగ్విణి. ఘనక కృపప్రజా ♦ ధీనిస్సంశయ
ధ్యానలీలావశం ♦ ధ్యానశస్త్రానిశం
తాండవస్వాంత ♦ స్థానదానక్రియా
మానకారుణ్యపు ♦ ణ్యోదయాభ్యున్నతా.

గద్యము—ఇది శ్రీశైల నివాస భ్రమరాంబా సమేత మల్లేశ్వరస్వామి కృపాపాత్ర
భారద్వాజ గోత్ర పవిత్ర పెనుమళ్ల సోమమంత్రి పౌత్ర పెద
నీల ప్రధానపుత్ర సకల సుకవి స్తుత్య సోమనామాత్య
ప్రణీతంబైన సీమంతినీకళ్యాణంబను మహా
ప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.
ఏతత్సర్వం శ్రీసదాశివబ్రహ్మార్పణమస్తు.



శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీసదాశివాయనమః.

సీమంతినీకళ్యాణము.

తృతీయాశ్వాసము.

శ్రీమానసప్రియాదిమ, హామానితవైభవోద ♦ య శ్రీశైల
శ్రీమద్భ్రమరాంబాని, స్సీమప్రియతానివేశ ♦ శ్రీమల్లేశా.

వ. అవధరింపుము.

సీ. రజనికడచని వాసరా ♦ రంభమైనఁ, జితవర్మావనీనాథ ♦ శేఖరుండు
కల్యకృత్యంబులెల్ల సా ♦ కల్యరీతిఁ, గడపి యేకాంతమున బంధు ♦ గణముఁదాను.

వ. సుఖాసీనుండై తనతనయ వృత్తాంతంబు తదీయసఖీజనంబులవలన నాకర్ణించి దైవా
నుకూల్యంబున సంతసించి యిట్లని యాలోచనంబుచేసె.

ఉ. మామక మానసంబు హిత ♦ మంత్రిజనంబు నుదాత్తచిత్తచ
ర్యామహిమంబు నేకవిధ ♦ మై కనుపట్టిన నంతకాలయా
తామరసాక్షి డెందమును ♦ దాదృశమాట గిరీంద్రకన్యకా
స్వామికటాక్షదృష్టికిని ♦ సాక్షిగదా వివరించిచూచినన్.

గీ. అటులఁగావున నింద్రసే ♦ నాత్మజునకుఁ, గుటిలకుంతలఁ బెండ్లిసే ♦ యుటశుభంబు
వారిచిత్తంబుఁ దెలియక ♦ వారిజాక్షి, నిత్తుమనరాదు కర్తవ్య ♦ మెద్దియింక.

ఉ. చారులచేత నమ్మనుజ ♦ చంద్రునిచిత్తము సంశయంబుగా
నారసికాని మానవతి ♦ నర్పణసేయుటఁ జెల్లరాదు పరి
క్షారతిచేఁ బరేంగితము ♦ చందమెఱుంగఁగఁజాలు వారి నేఁ
డారసికాగ్రయాయి పురి ♦ కంపుట లెస్స రహస్యవైఖరిన్.

వ. అని తాదృగ్విధయత్నంబునందు నత్యంతజాగరూకత్వంబు వహించె నంతకమున్న
యక్కడ.

గీ. నలతనూభవుఁ డింద్రసే ♦ నప్రభుండు, తనయుని వివాహకార్యయ ♦ త్నముఁ జేయఁ బూని
మిత్రయుతుఁడై విచారించి ♦ చిత్రవర్మ, నృపతనయ సర్వకన్యగా ♦ నిశ్చయించె.

ఉ. చతురపురోహితద్విజుల ♦ సమ్మతిసంయుతులైన మంత్రులన్
హితకరులైన బాంధవమ ♦ హీపతులం బిలిపించి వారితో
నతిశయకౌతుకామృతర ♦ సానుభవంబును జిత్రవృత్తియు
న్నతిని వహింప నిట్లనియె ♦ నవ్యవికాసముఖారవిందుఁడై.

సీ. అఖిలదేశములనా ♦ ర్యావర్తదేశం బ, శేషకల్యాణాల ♦ క్ష్మీపదంబు
రాజులందెల్లవి ♦ రాజగుణాఢ్యుఁడౌ, చిత్రవర్మనృపాల ♦ శేఖరుండు
దీపితదానప్ర ♦ తాపసాధుక్రియా, ర్జితమహోర్జితకీర్తి ♦ చేఁ జెలంగు
నామహీధవు పుత్రి ♦ సీమంతినీకన్య, ధన్యచారిత్ర సౌం ♦ దర్యధుర్య
ఆమృగీశాబనయన నం ♦ ద్రాంగదునకుఁ, బరిణయం బొనర్చుటకు మనః ♦ పద్మసీమఁ
దలఁపు జనియించె నిదియె యు ♦ క్తంబుగాఁగ, నెంచి మతిమంతు లంగీక ♦ రించి రంత

వ. అదిగావున.

క. ఆర్యావర్తమునకుఁ జని, కార్యవిదుం జిత్రవర్మఁ ♦ గనుఁగొని యేత
త్కార్యము ఘటియింపఁగఁదగు, నార్యులు మెచ్చఁగ ధీస ♦ మన్వితులగుచున్.

ఉ. అని పయనంబొనర్చె నృపుఁ ♦ డంపిన వారును గార్యసిద్ధిసూ
చనశకునాదికంబులు ప్ర ♦ సన్నమతిన్ గనుఁగొందు వేడ్కతోఁ
జనిచని కాంచిరగ్ర్యమణి ♦ సౌధమరీచివిచిత్రచిత్రభా
జనమగు చిత్రవర్మనృప ♦ చంద్రుని వాసపురాధిరాజమున్.

వ. ఇట్లుగాంచి తదీయసౌభాగ్యలక్ష్మీవిశేషంబులు వైచిత్రిఘటింపంబని రాజగృహ
ద్వారంబుచెంతనిలిచి దౌవారికులచేతం దమరాక నెఱింగించిన నతఁడు నిబ్బరంపు
టుబ్బరంబుతో నుబ్బు మనంబునం బెనఁగొన వారిరావించి సత్కారపూర్వకంబుగా
నుచితాసనంబుల నుండనియమించి యిట్లనియె.

గీ. ఇంద్రసేనుండు కుశలస ♦ మేతుఁడే త, దాత్మజుఁడు సౌఖ్యయుతుఁడె చం ♦ [ద్రాంగదుండు
వారివారికి శుభ మని ♦ వారితంబె, యతనిభూభాగమునకు ని ♦ రామయంబె.

వ. అనిన వారును వికాసముఖారవిందులై మృదులవచనరచనాచాతుర్యంబుచేత నతని
కిట్లనిరి.

క. శుభమచ్చోఁదతికిని, శుభయుతుఁడైనట్టి నిన్నుఁ ♦ జూచితి మిఁకనో
శుభగుణరత్నాలంకృత, శుభపారంపరలభించు ♦ సుస్థిరకీర్తిన్.

ఉ. నిన్నలునుం దుషారధర ♦ శీకరకన్యక చిత్తమంతయున్
మ్రుచ్చిలు జేల్పురాయని స ♦ మున్నతభక్తి భజించునీసము
ద్యచ్చరితంబు మాటికి గృ ♦ హాగతకోటిప్రశంస సేయఁగా
మెచ్చినవాఁడు మానృపతి ♦ మేదురతావకభాగ్యలీలకున్.

చ. అవిరళకీర్తి నైషధనృ ♦ పాగ్రణి నీగుణరత్నజాలముల్
చెవులకుఁ జారుభూషణ వి ♦ శేషములై ప్రమదంబొనర్పఁగా
భవదనవద్యమూర్తి యతఁ ♦ డంచశరప్రతిమానరూపమై,
భవరమచేతఁ గన్నులకుఁ ♦ బండువ సేయఁదలంచు నెప్పుడున్.

చ. అవనిపలోకశేఖర య ♦ నంతగుణత్వము నీకునద్ధరా
ధవునకునిక్కమై యచల ♦ ధర్మతయుం దగు మీరలిద్దఱున్
వివిధజగన్నికాయనుత ♦ విశ్రుతవైఖరి మీఱఁగూడినన్
శివకరలీల మిక్కిలివి ♦ శేషగతి న్వెలసిల్లుచుండెడిన్.

సీ. నీకు యోగ్యంబు పాంచాల ♦ నృపతి చెలిమి, యతనికర్హంబు నీదుస ♦ ఖ్యంబు కలిమి
శబ్దమర్థసమేతమై ♦ చాలవెలయు, నర్థయోగంబుచే శబ్ద ♦ మలరుచుండు.
సీ. అతఁడు తనపుత్రుఁడైన చం ♦ ద్రాంగదునకు, నర్హకన్యను బెండ్లి సే ♦ యంగఁదలఁచు
చేసి మీతో విచారంబు ♦ సేయుమనుచుఁ, బనిచె నీసన్నిధికి నన్నుఁ ♦ బార్థివేంద్ర.
సీ. అతఁడు నీయందు చెలికార ♦ మాచరించి, పంపె నీవును దన్మైత్రి ♦ వాటిలంగ
నార్యవర్ణితచరిత యా ♦ కార్యమునకు, విమలమతి నిర్ణయంబుఁగా ♦ వింపవలయు.
వ. అదియునుంగాక.

ఉ. అంగజవైరిపాదముల ♦ యందుఁ జలింపనియట్టి గట్టిప్రే
మం గలమీరలిద్దఱు స ♦ మానులుగావున నీకుమారిఁ జం
ద్రాంగదుతోడఁ గూర్చిన స ♦ మస్తగుణంబుల సానుకూల్యసూ
సంగతిఁ జంద్రచంద్రికల ♦ సంగతితోఁ దులదూఁగఁ జాలెడిన్.
క. రూపమున సద్గుణమున న, వోపగతవయోవిలాస ♦ యోగంబున మీ
పాపకును నింద్రసేనకు, భూపాలకుమారమణికి ♦ నీడగు ననఘా.
ఉ. చక్కని రూపమొక్కటి ప్ర ♦ సన్నగుణోన్నతిలీల యొన్నఁగా
నొక్కటి యౌవనోదయము ♦ నొక్కటి చంద్రికశాకటీటపై

మకుటోత్సవసేయుటొక్కటి స ♦ మస్తవిధంబులఁ జూడనీడఁగున్
నిక్కము నీకుమారికిని ♦ నీతివిహారికి నైంద్రసేనికిన్.

క. అన నెమ్మనమునఁ బెనఁగెడు, ననుమోదాశ్చర్యభరము ♦ లాస్యకములసం
జనితస్మితలీలావిక, సనమునఁ బ్రకటములు గాఁగ ♦ జనవరుఁడంతన్.

క. ఇదియత్యంతాశ్చర్యము, గద మహాకార్యంబయత్న ♦ ఘటితంబయ్యెన్
మదనారి యింత నాపై, సదయుఁడగునె యనుచుఁ బులక ♦ సంగతతనుఁడై.

గీ. ఇంద్రసేనవసుంధరా ♦ ధీశు కీర్తి, విందుమెప్పున వీనుల ♦ విందుగాఁగ
నతనిమంత్రుల మిముఁగన్న ♦ నంతకన్న, నతిశయానంద భరమయ్యె ♦ నాత్మయందు.

క. నలరాజవంశకరుఁడగు, నలరాజుం బోటిగాక ♦ యానృపమణితో
నలఘుతతసద్గుణంబుల, నిలరాజులు పోటియగుదు ♦ రే వివరింపన్.

గీ. అతని మాయెడవింతయెం ♦ తైనవలువ, దెట్టియిష్టంబు నిషధభూ ♦ మీశ్వరునకు
నదియ మాకును బ్రియతమం ♦ బగుచునుండ, మాటలిఁక వేయు నేటికి ♦ మంత్రులార.

వ. అదియునుంగాక.

క. సీమంతినికర్హ వరున్, మేము విచారించునపుడ ♦ మీవచ్చుటయు
న్నామశుభకారణంబని, నామది నిశ్చయముగల్గె ♦ నయవిదులారా.

గీ. ఇంద్రసేనున కనురాగ ♦ మెచటఁగల్గె, మాకునచ్చోట మిన్నుఁబ్రే ♦ మము జనించె
నీరజాతాక్షి సీమంతి ♦ నీవధూటి, నర్పణము సేయువాఁడఁ జం ♦ ద్రాంగదునకు.

చ. అని హితబంధురాజికిని ♦ నంతిపురంబుననున్న వారికిన్
దన తనయాలలామమును ♦ నైషధ సూనునకిచ్చు కార్యవ
ర్తనమెఱుఁగంగఁ జేయ నుచి ♦ తంబుచితంబిది యందుఁ బల్కి యా
యనుపమకార్యసంఘటన ♦ కందఱుఁ జెంది రతిప్రమోదమున్.

ఉ. లాలితభాగ్యయోగ్యశుభ ♦ లక్షణుఁ డానృపవర్యుఁ డంతఁ జాం
చాలునిమంత్రివర్యులఁ బ్రి ♦ సన్నమతిం దగసత్కరించి తాం
బూలనవీనచేలమణి ♦ భూషణముఖ్యసమస్తవస్తులన్
జాలరొసంగి యిట్లనియె ♦ సమ్మదయుక్తనిజాంతరంగుఁడై.

ఉ. సంతతసౌఖ్యదంబిది వ ♦ సంతము లెస్స వివాహదీక్షక,
త్యంతవిలంబ మేటికిఁక ♦ సర్వముహూర్తముఁ జూచి నిశ్చల
స్వాంతతఁ బెండ్లికింగదలి ♦ వచ్చుట యుక్తమటంచు మీధరా
కాంతునితో సవిస్తరము ♦ గా వివరింపుము కార్యమంతయున్.

క. అని వారిఁ బనిచి భూవిభుఁ, డనివారితహర్షమునఁ బు ♦ రాలంకారం
బొనరింప నాజ్ఞ లిడియెం, దనమంత్రుల కుచితకార్య ♦ తత్త్వజ్ఞులకున్.

వ. అప్పుడు.

సీ. నగరోత్తమంబు నా ♦ లుగడ వీథులందు గోమయ, జలసంప్రోక్షణంబు ♦ సలుపఁ జేసి
పన్నీరు చిలికించి ♦ ప్రత్యగ్రశుద్ధసా, [illegible] ♦ ముగ్గులుఁ దీర్చి
పరిచారములను రం ♦ భాస్తంభములు పేర్చి, మణిమయ స్తంభముల ♦ మీఁదను నిల్పి
కమనీయపట్టాంశు ♦ కవితానములక్రింద, నవ్యవిద్రుమతోర ♦ ణములఁ గట్టి
లలితసౌవర్ణకీర్ణ చే ♦ లములఁ గొప్ప, పడగ లెత్తించి విస్ఫురత్ప్రభా ♦ ధ్వాంతరముల
కలికి జిగి హెచ్చ పచ్చప ♦ చ్చలయిరుగుల, కెంపుటోరణములు సమర్చి ♦ సాంప్రమిత్తుల.

గీ. పురముఁ గైసేసిరప్పుడు గో ♦ పురములీలఁ, గరము [illegible] ♦ కరముగాఁగ
రాజమంత్రులయాజ్ఞవి ♦ రాజితప్ర, కాశకలితంబుగాఁ జేరి ♦ కార్యములను.

మ. నగరాలంకృతిఁ గాంచి సంతసిలి భూ ♦ నాథుండు దానంతని
జ్జగతిం గల్గు సమస్తబంధునృపులం ♦ సన్మానలీలాయుతం
బుగ రావించి ప్రదక్షిణంబు ప్రథమాం ♦ భోరాశిపూరంబు పా
టిగఁ బాంచాలునితోడఁ గోరుదు వసిం ♦ చెన్నిక్ష్మాలోకత్రాణంబుఁ దాన్.

ఉ. అంతట నింద్రసేనయును ♦ జాగ్రతి చెంతనుఁ జన్న మంత్రుల
త్యంతముదంబుతోడ వసు ♦ ధాధిపశేఖర చిత్రవర్మభూ
కాంతుఁడు నీకుమారునకుఁ ♦ గౌతుకమొప్పఁగ నాత్మపుత్రిసీ
మంతిని నిత్తునందు బహు ♦ మానయుతంబుగఁ బల్కుటాయెటన్.

గీ. పతిని[1]యంపు శుభక్రియా ♦ చరణమునకు, ననన్యశంకనీయ మైనయామున ♦ నాగమంబు
యర్హమటుఁ గానఁ దనయుఁ గళ్యాణమునకుఁ, గడలిగమ్మన్న వాఁడకు ♦ క్రమమ్ముగాఁగ

ఉ. ఆనిరవద్యదేశమహి ♦ మాతిశయంబు విచిత్రకారణం
బానగరోత్తమంబు సిరి ♦ యంతయు నెన్న మహాద్భుతప్రదం,
బానృపలోకచంద్రుని గు ♦ ణావలియుం గడునబ్బురంబు నీ
సూనునిభాగ్యలీలయిది ♦ సుమ్ము నిజమ్ము నృపాలశేఖరా.

గీ. వినయభరమెంత యుచితవి ♦ వేకమెంత, శౌర్యగాంభీర్యమెంత గాం ♦ భీర్యమెంత
మృదువచనమెంత మతిపటు ♦ త్వమ్మదెంతొ, చిత్రవర్మకు నధికమై ♦ చెల్లెగాద.

---

1 యధీ (మూలము)

క. దేవతలఁ గొలిచి ధాత్రీ, దేవతలకు నిష్టధనము ♦ ధీరతభక్తిన్
నీవిత్యం బూర్వంబున, నీవియ్యంబమరెఁ గాక ♦ యిదియల్పంబే.

క. వనితామణి రూపాకృతి తే, వనితాంతముఁ గన్నవిన్న ♦ వారలవలనన్
నవవింటి విజయరమయా, ననవింటిమి నిజముగాఁగ ♦ నవనీనాథా.

ఉ. అన్నివిధంబులన్ శుభస ♦ మగ్రిత సంశయమేల సద్గుణా
భ్యున్నతిమైన యొక్కసుము ♦ హూర్తముఁ జూచి సమస్త మేదినీ
సన్నుతుఁడైన యానృపతి ♦ చంద్రునియింట మదారకీర్తిసం
పన్నతమీతి నీప్రియకు ♦ మారుని పెండ్లి యొనర్పు భూవరా.

క. అన వినినృపుఁడానందముఁ, గనియెం దద్బంధుమిత్ర ♦ గణముఖ్యసభా
జనముం బ్రమదోదయభా, జనమై యిటయుక్తమని ప్ర ♦ శంసయొనర్చెన్.

వ. అప్పుడు.

క. పురమునకును గాంతాంతః, పురమునకును నింద్రసేన ♦ పుత్రసముద్య
త్పరిణయవార్త సుధారస, ఝరివైఖరి సమ్మదాతి ♦ శయకరియయ్యెన్.

ఉ. అంతట నింద్రసేనమను ♦ జాధిపుఁ డాప్తసమేతుఁడై సభా
భ్యంతరసీమనుండి పరితో ♦ షాతిశయంబునఁ గీర్తిఁ గన్న కా
ర్తాంతికరాజిఁ బిల్చి తన ♦ యాత్మజరత్నము జన్మతార సీ
మంతినిజన్మతారయుఁ గ్రి ♦ మంబున వారికెఱుంగఁ బల్కుచున్.

క. పరిణయమునకు ముహూర్తముఁ, బరికింపుమటన్న వారు ♦ ప్రజ్ఞానిధులై
గురుశుక్రాదిమయుతభా, స్వరలగ్నము నిశ్చయించి ♦ చాతుర్యమునన్.

క. వివరించి పలుక నపుడా, యవనీతలనేత వారి ♦ కతిహర్షముచే
ధవళాంబరమణికీలిత, వివిధాభరణములొసంగి వి ♦ కసితముఖుఁడై.

. తగిన వారలచేత ను ♦ ద్దామనీతి, శాలియగు చిత్రవర్మభూ ♦ పాలుకడకు
లగ్నపత్రికఁ బనిచి యి ♦ లాతలమునఁ, గలుగు నిఖిలాప్తబుధవర్గ ♦ ములకునెల్ల.

. శుభలేఖలు వ్రాయించిన, నభినవసంభ్రమముతోడ ♦ నందఱును మహా
విభవంబు మీఱవచ్చినఁ, బ్రభువరుఁడును గడలిపోవఁ ♦ బరమోత్సవుఁడై.

. పుణ్యాహవాచన ♦ పూర్వకంబుగ విప్రు, లాశీర్వదింపఁ జం ♦ ద్రాంగదునకు
సముచితమంగళ ♦ స్నానంబు సేయించి, కోటీరమాణిక్య ♦ కుండలాది
వరభూషణంబులు ♦ ధరియింపఁగాఁ జేసి, సకలమహావాద్య ♦ శబ్దములను
మాగధస్తుతివాక్య ♦ సహితశబ్దంబులు, జలజేక్షణాగీత ♦ శబ్దములను

నేకపతాకసంఘంబుగాఁ గ్రొత్తాయ ♦ నింద్రనగరి, నతని నవరత్నఖచిత [illegible] ♦ నన్ని పడిఁ
యరదమెక్కించి తానెక్కి ♦ యురవమెక్కి, యమితజలపూర్ణ [illegible] ♦ ఘనములుఁ

[illegible]సుదు.

ఉత్సాహ: కరులనెక్కి హయలనెక్కి ♦ ఘనరథంబులెక్కి భటు
లయులనేకకోటిసంఖ్య ♦ లరుగుచుండ నటిరా
పురవధూకదంబకంబు ♦ పూలజల్లుఁ జల్లఁగాఁ
బరతెనవ్వివాహయాత్ర ♦ ధరణి నీత యుత్సవిన్.

సీ. పట్టుఁడీ కొన్ని ♦ పాండురచ్ఛత్రముల్, కటికిఁటికటి నిండఁ ♦ [illegible]
వీవఁడీ కొన్ని ♦ వింజామరల [illegible], [illegible] ♦ [illegible]
మరలింపుఁడీ కొన్ని ♦ కరుల [illegible], [illegible] ♦ [illegible]
మాటు సేయుఁడీ కొన్ని ♦ మరకతాలంకృతముల్, [illegible] ♦ [illegible]
నందుఁ గంచుకినిచయంబు ♦ [illegible], [illegible] ♦ [illegible]
నిండ్రిసేనవసుంధరా ♦ ధీశతనయ, పరిణయోత్సవ [illegible] ♦ [illegible]గాంచె.

సీ. బిరుదు లెక్కిములు క్రిక్కిరిసి మక్కళాలు, రాలు నొయ్యుంచుచు ♦ గ్రమముఁ గాంచి
పుణ్యాంగనాగీత ♦ ములచేత నిలనాయ, మలమునొ ఘణిచుండు ♦ మరి [illegible]లంచి
బహుభారమిక [illegible] ♦ బరఁగభటాళులెల్ల, నోగగునో యని [illegible] ♦ [illegible]
నమితవాద్యముల నా ♦ [illegible], కలఁగునో యందుఁడ ♦ [illegible]
వందిబృందంబునుతివిరా ♦ వంబుచేత, నబ్జభవు చిత్త మదరునో ♦ యందు [illegible]
[illegible]కరచరితుఁడగు నింద్ర ♦ సేనపుత్రు, పరిణయోత్సవమున [illegible] ♦ బహుజనంబు.

సీ. ధరరజంబింతయే ♦ [illegible]గంధ, [illegible] ♦ [illegible]గాక
రవిదీప్తులిన్నియే ♦ [illegible], 1 హీరప్రభావముల్ ♦ [illegible]గాక
మలయానిలునకింత ♦ చలువయే చెలువల, వదనానిలంబుతోఁ ♦ గదిసెఁగాక
గగనమింత వినీల ♦ కాంతియే కరిగండ, దలదవిచ్ఛవులతోఁ ♦ గలసెఁగాక
యనుచు నన్యోన్యమును నాడు ♦ కొనుచు నగుచు, నబ్బురపుఁ దీవలాగ్రలో ♦ నబ్బుమాధ
రాజనందనుపరిణయా ♦ రంభమునకు, నడచె గణియింపరాని యా ♦ నగరజనంబు.

వ. ఇట్లు పురందరునందనంబున నమందంబైన వైభవంబున నింద్రసేనుం డను దానును
జనిచని యార్యావర్తదేశంబు ప్రవేశించి తదీయరాజధానిసమీపంబునకు వచ్చి న
వ్వార్తాంతంబువిని చిత్రవర్మ నిర్మర్యాదంబైన యామోదంబువహించి తానును దన

1 హీరప్రభా (మూలము)

బంధువర్గంబును వృద్ధపుణ్యాంగనాజనంబునుగూడి యెదురేఁగినియె నప్పుడు.

సీ. వారివారణబృంహిత ♦ తారావముల మీఱె, వీరిగంధర్వహే ♦ షారవంబు
వీరిగంధర్వహే ♦ షారవంబులు మీఱె, వారివాద్యధ్వాన ♦ వైభవంబు
వారివాద్యధ్వాన ♦ వైభవంబును మీఱె, వీరివందిస్తోత్ర ♦ విభ్రమంబు
వీరివందిస్తోత్ర ♦ విభ్రమంబులు మీఱె, వారిగాయనగీతి ♦ కౌతుకంబు
వారికన్నను వీరును ♦ వీరికన్న, వారు నొకవన్నె మీఱుచు ♦ న్నారు గాని
తారతమ్యమెఱుంగనై ♦ వ్వారుఁజాల, రనుచుఁ జూపఱు లాశ్చర్య ♦ మందిరప్పుడు,

సీ. దట్టగాఁజిలుకు చం ♦ దనపుగంధపురొంపి, కటికన్ను మించ్పోటఁ ♦ గదలరాదు
పైఁజల్లుగాఁ జల్లు ♦ పన్నీటికాలువల్, నుడిగొన్న వీచంత ♦ నడువరాదు
వేఁకముపూదండల ♦ వెడలుతేనియసోన, జీరువారఁగ నిండుఁ ♦ జేరరాదు
పెదవెట్టికపురంపు ♦ పదిదిక్కుల వెలుంగు, నదలించె నీఛాయ ♦ వెడలరాదు
కణఁదినెయ్యంపువియ్యముల్ ♦ గలయువేళ, నలుపునుపచారములుచాలుఁ ♦ జాలునింక
జెప్పరే సఖులార మా ♦ [1]చెలులకనుచుఁ, గదిసి నుభయచిరంటిని ♦ గాయమప్పుడు,

సీ. బిగిదండ గడేయూల ♦ మగజాలు పొత్తిన, కొత్రయొత్తులు పేనఁ ♦ గొన్నిగలుగ
నెవకినంకటముచే ♦ నెనహారమౌక్తిక, చ్ఛటలు చూర్ణీకృతిఁ ♦ జటిలపోవఁ
బలునెకంబులుఁ జల్లు ♦ పన్నీటికూటమిఁ, గాంచిమోవుల యావ ♦ కములచెదరఁ
గరిఘుటాశున్రిపుటో ♦ త్కటమారుతంబులు, గదిలింప వలుదప ♦ ట్యోదలు జాఱ
లలితసురతాంతభావంబు ♦ దలఁపుచేసి, తెలియవెలయాండ్రఁగనుఁగొన్న ♦ విటులవెంట
మరుఁడు వేటాడఁగాఁ జొచ్చె ♦ మచ్చరంబు, గదురనియవాగువారును ♦ గదియువేళ.

చ. ఒకకలకంఠి వెన్గడియు ♦ నొక్కతెలోదరి రొమ్ముఁదాఁకఁ ద
త్ప్రికటకుచద్వయద్వితయ ♦ పర్వతమధ్యమునందు నొక్కఁడూ
రక చలియింపనేరక ప ♦ తాకవహించెఁ దదీయవేదనా
వికలతయో మనోజశర ♦ వృత్తియొ యాబలితంపుసందడిన్.

చ. ఒకపికవాణి హారలత ♦ నొక్కనికంఠము లగ్నమైనఁ ద
త్ప్రకరవిమోక్షబంధనముఁ ♦ జూచియు వీడకయుండి రిద్దఱున్
సకరశరేణ్యకేతనుని ♦ మాయవడి న్మడి(వ్రే)యునెంతయు
న్వికలతఁజెందు డెందముల ♦ వీడమినప్పు ముహూర్తమాత్రమున్.

1 మాటి (మూలము)

సీ. అఖిలదిగంటీజ ♦ నాథరాధరకాంతి, [illegible] ♦ [illegible] గాఁగ
భూమీశులను పేర్చియు ♦ [illegible], [illegible] ♦ [illegible] గాఁగ
[illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible] గాఁగ
[illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible] గాఁగ
సమకటచండశుండాల ♦ సముదయంబు, [illegible] ♦ [illegible] గాఁగ
సందడులు తెంపుఁగదిసినా ♦ సాంద్రరీతిఁ, [illegible] ♦ [illegible].

సీ. తనపాద్యధరరాజిఁ ♦ దరలిపోవఁగ నిండు, [illegible] ♦ [illegible]
ఘనచిరంటిశ్రేణిఁ ♦ గదియునిండఁ దిరయో, [illegible] ♦ [illegible]
[illegible] ♦ ధూళులఁ జనియించు, [illegible] ♦ [illegible]
[illegible] ♦ గణము [illegible], [illegible] ♦ [illegible]
పట్టుబాలవు పురవీధు ♦ లెట్టివయునఁ, [illegible] ♦ [illegible]
మనవిగాఁ బలుకసత్యంత ♦ మందగతులఁ, [illegible] ♦ [illegible].

వ. అప్పుడు.

ఉ. ఎక్కడఁ జూచినన్ గజము ♦ లెక్కడఁ జూచిన ఘోటకవ్రజం
బెక్కడఁ జూచినన్ రథము ♦ లెక్కడఁ జూచినఁ [illegible]
బెక్కడఁ జూచినం గొడుగు ♦ లెక్కడఁ జూచినఁ [illegible]
క్రిక్కిరిసె న్బరంబు నువు ♦ గింజకు నొంటఁ జోటు లే కయుండఁగన్.

సీ. ఇరటవారణరాజి ♦ సెన్న శక్యంబుగా, దరటిమత్తగజంబు ♦ లంటెనన్న
నిరటిఘోటకముల ♦ సెన్న శక్యంబుగా, దరటితేజీలబా ♦ లంటెనన్న
నిరటశతాంగంబు ♦ లెన్న శక్యంబుగా, దరటిరథశ్రేణి ♦ యంటెనన్న
నిరటివేశ్యాశ్రేణి ♦ సెన్న శక్యంబుగా, దరటిపుణ్యాంగనా ♦ లంటెనన్న
నేలయీలీల నీనెనో ♦ నింగి గనెనో, దిక్కులను స్పృశించెనొ ♦ [illegible]
దనుదుఁ జూపఁబులద్భుతం ♦ బయ్యె మంటి, [illegible] ♦ [illegible].

ఉ. బంగరుమేడ లందతికి ♦ భవ్యపరిష్కృత [illegible]
సంగతిశయ్య లందతికిఁ ♦ జందనయుక్త [illegible]
రంగవితేపనోత్తమము ♦ లందతికిన్ గలిగించి [illegible]
ట్ట్యంగల చిత్రవర్ణనృప ♦ శేఖరు మంత్రులు [illegible].

క. పుత్రయుతుఁడైన పాంచాల ♦ భూమివిభుని, [illegible] ♦ [illegible]
[illegible] యుపకారికాముండి ♦ రోత్తమమున, నిలిపి [illegible] ♦ [illegible].

ఆ.వె. విడిదియిల్లు కరఁగ ♦ వేత్త్వేఱ నెయ్యంబు, దొరల ననిపి వారి ♦ దొరల నెల్ల
సత్కరించి యధిక ♦ సమ్మదమాత్మను, బొంగ నిజనివాస ♦ మునకు వచ్చె.

వ. అభ్యంతరాస్థానాసనాసీనుండై నిజపురోహితులం బిలిపించి యిట్లనియె.

ఉ. ఎంతవిలంబమున్నదిఁక ♦ నిప్పిత్తమైన ముహూర్తవేళ వి
రెంతయు జాగరూకత వ ♦ హించి శుభోచితకృత్యమెల్ల ని
శ్చింతముగా నొనర్చుటకు ♦ శీఘ్రము మె యానతీయుఁడు శేముషీ
మంతులు నిల్చినాఁడు గద ♦ మంత్రులు మీకడ నెంద జేనియున్.

గీ. అనవుఁడాలస్యమింక లే ♦ దవనినాథ, యబ్జముఖి మంగళస్నాన ♦ మాచరింప
వంతనేఁడాదు శుభముహూ ♦ ర్తావసరము, నెల్లపనులును మున్నె యా ♦ యింతె నములయ్యె

గీ. అనుడు నృపుఁడు దాన ♦ యంతఃపురమునకుఁ, జని పతివ్రతల ♦ సతులఁ గాంచి
చెలికి మంగళాభి ♦ షేకంబుఁ గావింప, నాజ్ఞయిడిన సంభ్ర ♦ మాత్మలగుచు.

మ. జననాథాగ్రణి యింతులందఱు మహో ♦ త్సాహంబు మీఱంగ స
ర్వనితారత్నముఁ గాంచి రత్నయుతసౌ ♦ వర్ణాగ్ర్యపీఠోత్తమం
బునకుం దెచ్చిన నానచేవినతయై ♦ ప్రాబోడి గూర్చుండెఁ గాం
చనశైలోపరిభాగకీలితలతా ♦ సామ్యంబు రమ్యంబుగన్.

ఉ. ఆమనియార్వ లుప్పతిల ♦ నల్పుపుఁ గొనుఁగడున్ వడంక నె
మ్మోమున చెమర్ప మోము పయి ♦ ముక్కెరము త్రెముచిందు దోరికక్ వమ
క్రామణిహారవల్లికన ♦ దన్ గుదిగొంచుఁ జెనగులాడఁగాఁ
గామినిమోర్తు నేరుపునఁ ♦ గన్నియకుం దలయంటె నత్తతిన్.

చ. విడివడి బాహుమూలరుచి ♦ విభ్రమముల్ నునుదళ్కులీనఁగా
నడుఁగక రత్నకంకణగ ♦ ణోజ్వలరావము తేవమీఱఁగాఁ
బడఁతుకరోముత్తు సౌరభవి ♦ భాసురనిర్మలనీరధారచేఁ
గడు నిపుణత్వమొప్ప జల ♦ కంబొనరించె నుజంచలాక్షికిన్.

సీ. సన్నవలిపంబుచే నొక్క ♦ సకియ చాన, మేనితడియొత్తుటకు నుప ♦ మాన మేమి
మిసిమివెన్నెలల క్రొక్కారు ♦ మెఱుపుఁ జేరి, లీలనొకనాఁడు జేయుఁ దా ♦ లింగనంబు,
తరుణియొకర్తు కొత్తజిగి ♦ ధాగధగద్ధగఁ బాలసంద్రపుం
దరఁగల నవ్వు నవ్వులువఁ ♦ దాల్పఁగ నిచ్చె మృగాయతాక్షికిన్
సితయమృతంపుజిడ్డు పయిఁ ♦ జెన్నలరం జనియించినప్పుడే
సితఖరియించె దానదియె ♦ చేకొనియెన్ గలకంఠియత్తఱిన్.

క. పడఁతి యొకర్తె తగ ♦ వగ బట్టుచీర, యిచ్చిన ధరించి యలరెఁ బూ♦ర్ణేందువదన
పాలపందిరిపై మీఁగడ పైఁ దరించి, జననమందిన సిరితోటి ♦ సాటియనఁగ.

క. కురులు తడి యార్చి కొప్పుగాఁ ♦ గొప్పముడిచి, కలికి జిగినిండుపుగల చంప♦కములదండఁ
జాఱ్పైన నొక యింతి మొగులపైఁ ♦ జుట్టికొన్న, చంచలావల్లి నదియుల్ల ♦ సంబులాడ.

ఉ. తీరమునంగ ముద్దియాడు ♦ దిద్దిన పాపట బ్రొత్తిపును త్తైపుం
జేరొక యింతి గూర్చెఁదనుఁ ♦ జెంతలఁ జేరఁగ నీనిరాజు నీ
చేరువ వారు మీరనుచుఁ ♦ జీఁకటి పైకొని మిగ్గింగు నట్టి యా
తారలచాలు నాలు పను ♦ దాగిలఁ జేగొనఁ బూర్చె నత్తఱిన్.

క. బాలికలొలయఁగను బాల ♦ స్థాలసీమఁ, జేసి మకరి కా ఘుటించెఁ జె ♦ స్వామి యొకతె
వదనశశి పరాభవ్యంబు ♦ వదలలేక, చేయు దుకటా యున యున్న ♦ చింతయేల.

ఉ. పంకజపత్రినేత్రయను ♦ పైదలి మోముపై నూత్నరత్న తా
టంకయుగంబుఁ గూర్చెను వా ♦ టానటిచేసిన ముజ్జగంబు ని
శ్శంకతఁ గెల్వఁబోవు శుక ♦ సాదిని నిట్టిరధాంగయుగ్మ మే
కొంకక కూర్చికొమ్మనుచుఁ ♦ గూరిమితో మతిఁ దెల్పునై ఖరిన్.

గీ. మంజువాణీవిలోచన ♦ ఖంజనముల, నంజనముదీర్చె నొకదళ ♦ తకాంజనయున
తరుణజనధైర్యనిధులెల్లఁ ♦ ద్రవ్వ మదను, డదియు నీరాజనంబుగా ♦ నవధరించె.

ఉ. బిత్తరి కావిమోవి నొక ♦ బింబఫలాధర యాదరంబుతో
లత్తుక హత్తుకొల్పి మిన్న ♦ లన్నది లోపలఁ జిన్నినోము న
త్యుత్తమపద్మరాగరుచి ♦ తోఁ గలపింపఁగఁ బోలు భూర్వపుం
బ్రత్తికి మాటుచేసి కను ♦ పంగిలి నిత్తి నటించు నెంచు నున్.

చ. ముదితయుఁ జక్కనొక్క చెలి ♦ ముక్కరమున్ దెమలుఁ గూర్చి చూచి కెం
పిడియని మాని పేర్మొకటి ♦ యింపుగ నుంపఁగఁ గూర్చి యట్లు కా
నడియాఁదలంచి చిక్కవడ ♦ నంతటి లోఁ దనియన్న బాలకుం
బెదవి చలించి సంశయవి ♦ భేదము నర్చినఁ గూర్చెఁ జక్కగన్.

గీ. కాంత యొక యింతి గూర్చిన ♦ కంఠసరము, సుభ్రమును తెంతయుం మనోజ్ఞ ♦ వృత్తిఁ గాంచె
కంఠకంబువు కమనీయ ♦ గర్భసీమ, నప్పు డుదయించి కనుపట్టి ♦ నట్టికిటి.

ఉ. ప్రియ సఖీ తారహారములు ♦ బింబఫలాధరకుం బయోధర
ద్వయమున సంఘటింప నవి ♦ తద్దయు మించె సుమేరుకూటసం

శ్రీయసురవాహినీసలిల ♦ సారఝరీపరివాసితభాసురా
తీయరుచిరామణీయకము ♦ నయ్యనఁ గాంచి యుదంచితాకృతిన్.

గీ. అబలనీప్రాణభర్తృ చం ♦ ద్రాంగదాఖ్యుఁ, డయ్యెఁ జంద్రాంగదవు నీవు ♦ నైతివేని
నర్హదాంపత్యమగునందు ♦ నతివయొకతె, రూప్యగాక్షికినిడెఁ జం ♦ ద్రాంగ
[దముల.

గీ. పంకజదళాక్షి మృదుపాణి ♦ పల్లవములఁ, గంకణంబులు గీలించి ♦ కాంతయొకతె
యకట తెలియంగఁ జాలదా ♦ ర్త్రికలచాయఁ, దనరవే కంకణంబులు ♦ దమును దాము.

గీ. చంచలాక్షికి నొకపూర్ణ ♦ చంద్రవదన, కాంచి యర్పించె రత్నరే ♦ ఖాంచితముగఁ
దరుణికవిభూమిలావణ్య ♦ సరసిచుట్టు, గట్టువైఖరి మిగులఁగ ♦ నుట్టు నదియు.

గీ. అబలపాదంబు లబ్జంబు ♦ లవునొ కావొ, యన్న సందేహమంతయు ♦ నపహరించె
హంసకరమాధురీణంబు ♦ [1]లైవికాసమందఁగాఁ జేసె నొక్క పూ ♦ ర్ణేందువదన.

వ. ఈకరణి మతియును దగిన యలంకారంబులు ధరియించి యాచంచరీకచికుర స్వ
మ్మోహనమంత్రాభిమంత్రితంబైన పంచశరువిరిదూపుతీల విలసిల్లుచుండె నట్టియెడ.

సీ. యుగమూలై చనిపెద్ద ♦ లగువారి (నెల్లరఁ), బ్రియవాక్యరచనచేఁ ♦ బిలుచువారు
హేమకీరియాసాథ ♦ నోచితద్రవ్యసం, పాదనవ్యగ్రతఁ ♦ బరఁగువారు
సమ్మానసుమపల్ల ♦ వాదితోరణములు, తీవిసెల్లెడలఁ గ ♦ ట్టించువారు
కన్యామణికి నలం ♦ కారంబునకు నెంత, యాలస్య మగునంచు ♦ నడుగువారు
నింక నెడ లేదు సుముహూర్త ♦ మింద్రసేన, తనయుఁ బిలిపింపుఁడని ధరా ♦ ధవునితోడఁ
జతురత వచించువారునై ♦ సందడిల్లిరి, కుశలరాజపురోహిత ♦ క్షోణిసురులు.

సీ. రత్నోపచితనీ ♦ రాజనపాత్రంబు, లాయితంబులుగాఁగఁ ♦ జేయువారు
కల్యాణవేదిపై ♦ ఘనవృత్తిఁ గొత్త్రము, త్రైపురఁగవల్లికల్ ♦ దీర్చువారు
సరసమంగళగీత ♦ చాతురిఁ బ్రకటింపఁ, దలఁచి యన్యోన్యంబుఁ ♦ బిలుచువారు
రత్నభూషితయైన ♦ రాజేంద్రకన్యకఁ, గాంచి దీవనలఁ గా ♦ వించువారు
మంగళద్రవ్యపాణులై ♦ మసలువారు, పూర్ణకుంభంబులు ధరించి ♦ పొలుచువారు
నగుచు వెల్లితవిద్యుల్ల ♦ తాంకురముల, చెలువుఁ బూని సువాసినుల్ ♦ మెలఁగిరపుడు.

సీ. మరకతస్తంభ [2]భా ♦ స్వరవిభానికరంబు, కపటదూర్వాంకూర ♦ ఘటనసేయ
గారుత్మతమణివే ♦ దీయదిప్రచయంబు, దంభహరిద్రాత్రు ♦ తంబులీనఁ
జెలిమేలుకట్లము ♦ త్రైముల యుత్తమకాంతి, కృతకలాజశ్రేణి ♦ గీలుకొలుపఁ.

---

1 యథామూలము. 2 త్వి ♦ భా (మూలము).

గురువిందవిద్రుమో ♦ త్కరతోరణచ్ఛాయ, కైతవకుంకుమా ♦ కాంతి నెఱప
నవ్యరుచిమీఱు మంగళ ♦ ద్రవ్యములను, సంతతఘటింపఁ జాలుక ♦ ల్యాణమంట
పాగ్రమున వైదికక్రియా ♦ ధాగ్రవతుల, మతులవిలసిల్లునృపపురో ♦ హితులునిలిచి.

క. అయితమయ్యె నశేషము, నీయెడ శుభలగ్నమునకు ♦ నెడలేదిదె భూ
నాయక కన్యావరునిను, భాయతి వెలయంగఁ దెల్వ ♦ నంపుమటన్నన్.

వ. చిత్రవర్మ నిర్మలానందంబునం బొదలుడెందంబున సంద్రసేనుని సూనునిఁ దెల్పుటకు నుచితమంత్రులం బనిచిన నంతయున్న కృతమంగళస్నానుండును ధృతశాసాలంకారుండును నైనచంద్రాంగదుం డప్పుడు.

క. జనకుఁడొకతేజి తానొక, కనకరథాంగంబు నెక్కి ♦ ఘనతరవాద్య
ధ్వనులున్ వందిజనస్తుతి, నినదంబులు సకలదిశలు ♦ నిండుచుఁబర్వన్.

క. పురవీథివచ్చి సౌధో, పరికాంతానికరహస్తోదయ ♦ పద్మములెల్లన్
మరుని యనివార్యకార్ముక, శరధారారూపవర్ష ♦ సంగతివెలయన్.

సీ. సురటిపూనినయట్టి ♦ సుదతిపైఁగన్నెత్తిఁ, గావించి పులకముల్ ♦ గప్పెనొకతె
యగరుధూపమమర్చు ♦ మగువపై నలిగిప్రి, స్వేద(దాహము)సహ్న ♦ వించెనొకతె
తాంబూలకటురసో ♦ దయవీనడించి యా, శ్చర్యమూర్చ్ఛాదింపఁ ♦ జాలెనొకతె
పవనాంకురంబుల ♦ నైనీర్ష్య నెరయించి, తనయంగభలనఁబు ♦ దాఁచెనొకతె
మరుఁడు నాయాయిచెయ్వులు ♦ మరుఁడు సేయు, వికృతులకు నెల్లమాటుగా ♦ వించెర [పుడు
నలునిపాత్రుగాత్రసౌం ♦ దర్యలీలఁ, గాంచిప్రాసాదములనున్న ♦ కంజముఖులు.

సీ. పలుతోరణంపుకెం ♦ పుల పరంపరగల్గు, సొంపుచేఁగెంపుమ్రావి ♦ కెంపుదెల్పి
బహుశాతకుంభకుం ♦ భములజృంభణముచేఁ, గుచకుంభయుగళంబు ♦ కొమరుదెల్పి
నీలంపుటరుగుల ♦ నిసుపచాయలచేతఁ, గచభారచాకచ ♦ క్యంబుదెల్పి
మేలిమిబంగారు ♦ మేడలవెలుకుచే, మెఱుఁగులీనెడు మేని ♦ మిసిమిదెలిపి
యపుడు ప్రియదూతిరీతిన ♦ య్యవనినాథ, తనయు సౌందర్యరేఖయం ♦ తయును దెలిపి
నగరి నగరిపువైభవా ♦ న్నత్యలీలఁ, గన్ననృపసూతి డెందంబు ♦ గరఁగఁజేసె.

